06-10Pg1FV:Layout 1 1/1/02 6:55 AM Page 1


సాహితీ ... గత వారం పుస్తకాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 247, పేజీలు : 10+6 వెల : 6.50


**మణిపూర్‌లో మళ్లీ హింస: ఇళ్లు దగ్ధం చేసిన దుండగులు**

**సిక్కింలో తగ్గని వరదలు: 100మందికి పైగా అదృశ్యం**

5లో

## సాహిత్య నోబెల్ విజేత

### నార్వే రచయిత జాన్ ఫోస్సే



**స్టాక్‌హోం, అక్టోబరు 5:** ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మంగా భావించే నోబెల్ పురస్కారాల ప్రకటన కొనసాగుతోంది. తాజాగా సాహిత్యం కేటగిరిలో 2023 సంవత్సరానికి నోబెల్ బహుమతిని గురువారం ప్రకటించారు. నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోస్సే ను ఈ యేడాది సాహిత్య నోబెల్ అవార్డు వరించింది. ఇప్పటికే రసాయన శాస్త్రం, భౌతిక, వైద్య రంగాల్లో నోబెల్ అవార్డులను ప్రకటించారు. తాజాగా సాహిత్యంలో నోబెల్ ప్రకటించారు. శాంతి కేటగిరిలో నోబెల్ ప్రకటించాల్సి ఉంది. రచయిత జాన్ ఫోస్సే రాసిన వినూత్ననాటకాలు, గద్యాలు మాటల్లో చెప్పలేని ఎన్నో అంశాలకు గళంగా మారాయని స్వీడిష్ అకాడమీ తెలిపింది. జాన్ ఒలావ్ ≫6

# పెండింగ్ నిధులివ్వండి

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం జగన్

### సంక్షేమ కార్యక్రమాలకు సహకరించాలని వినతి

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు. గురువారం ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం సీఎం జగన్ తాడేపల్లి నుంచి ఉదయం 10గంటలకు బయలు దేరి, 10.30గంటలకు విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి మధ్యాహ్నానికి ఢిల్లీ చేరుకున్న సీఎం జగన్‌కు పార్టీ ఎంపీలు, ఇతర నాయకుల నుంచి ఘనస్వాగతం లభించింది. అక్కడ నుంచి ఆయన జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు. నిర్దేశిత షేడ్యూల్‌ను అనుసరించి ఆయన సాయంత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకోవాల్సి ంది. రేపు వామపక్ష ఉగ్రవాదానికి వ్యతిరేకంగా హోంశాఖ నిర్వహించే ముఖ్యమంత్రుల సదస్సులో ఆయన పాల్గొంటారు. ముందుగా నిర్ణయించినట్లే తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం జగన్ ఈ రోజు సాయంత్రం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. ఆమెతో సుమారు గంటపాటు పలు అంశాలు చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు కేటాయించాలని కోరారు. కీలకంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి నిధులు సుమారు రూ. రెండువేల కోట్లు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని సీఎం జగన్ ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఇందుకు కేంద్రం నుంచి నిధులను ఇచ్చి సహకరించాలని కోరారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబం ధించి నిధులను సద్వినియోగం చేస్తుందన్నారు. రాష్ట్రం ఈ విద్యా సంవత్సరం నుంచి అయిదు వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభించామని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నుంచి అవసరమైన నిధుల విషయంలో సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరో మూడు వైద్యకళాశాలల నిర్మాణం పూర్తయినందున వాటిలో తరగతుల ప్రారంభానికి సహకరించాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఇవి అందు ≫6



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం జగన్

## చంద్రబాబు రిమాండ్ 19 దాకా పొడిగింపు

### బెయిలు పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితునిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను మరో రెండు వారాలపాటు విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం పొడిగించింది. ఈ కేసులో చంద్రబాబు ఇప్పటికే 20రోజులపైగా రిమాండ్‌లో ఉంటున్నారు. వాస్తవానికి విజయవాడ ఏసీబీ కోర్టు పూర్వపు ఉత్తర్వులను అనుసరించి ఆయన బెయిల్ గడువు నేడు ముగియవలసి ఉంది. ఈ క్రమంలో చంద్రబాబు రిమాండ్‌ను పొడిగించాలని ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది. దీనిని పరగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు జ్యూడిషియల్ కస్టడీని ఈ నెల 19కి వరకు పొడిగించింది. రిమాండ్ పొడిగింపుకు ముందు చంద్రబాబును రాజమండ్రి జైలు అధికారులు వర్చువల్‌గా ఏసీబీ కోర్టు న్యాయవాది ఎదుట ప్రవేశపెట్టారు. ఆయనకు రిమాండ్‌లో లభిస్తున్న ఇతరంశాలపై న్యాయవాది వివరంగా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. తనకు జైలులో సదుపాయాలు సక్రమంగానే ఉన్నాయని, ఈ కేసులో తాను నిర్దోషినని, రాజకీయ కక్షలతో ఇరికించారని బాబు న్యాయమూర్తికి మరో పర్యాయంతో తెలిపినట్లు సమాచారం. కేసులో అభియోగాల విచారణ క్రమంలోనే ఆయనను రిమాండ్‌లో ఉంచినట్లు, బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరుగుతున్నట్లు న్యాయమూర్తి ఆయనకు వివరించినట్లు సమాచారం. ఈ పరిణామాలకు ముందు చంద్రబాబు బెయిల్ పిటిషన్, సీఐడీ కస్టడీకి అనుమతి పిటిషన్లపై ఏసీబి కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయ వాది ప్రమోద్‌కుమార్ దూబే ≫6






ఫైబర్‌నెట్ కేసు: బాబు ముందస్తు

## బెయిల్‌పై తీర్పు రిజర్వు

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. గురువారం చంద్రబాబుకు బెయిల్ మంజూరు అంశంపై వాద, ప్రతివాదనలు జరిగాయి. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా, సిద్దార్ధ అగర్వాల్ హైకోర్టులో వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనల వినిపించారు.. ప్రభుత్వ విధాన నిర్ణయాలకు బాబును బాధ్యుడిని చేయడం సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. రాజకీయ కక్షతో మాత్రమే కేసు నమోదు చేసారని కోర్టుకు వివరించారు. రెండేళ్ళ కితం కేసు పెట్టి చంద్రబాబుకు నోటీసులు ఇవ్వలేదని, హఠాత్తుగా ఆయన పేరును చేర్చారని న్యాయస్థానం దృష్టికి తీసుకొ ≫6

## జగన్ పాపాలు 'సీమ'కు శాపాలు

### సర్కారు వైఫల్యం వల్లనే కృష్ణానదీ జలాల కేటాయింపులపై పునఃసమీక్ష: లోకేష్

**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి చేస్తున్న పాపాలు రాయలసీమకు శాపాలుగా మారుతున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేస్తున్న నేరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకి ఉరివేస్తున్నాయని వ్యాఖ్యానించారు. అక్రమాస్తుల కేసుల మాఫీ కోసం రాష్ట్రానికి 'ప్రత్యేకహోదా' వదులుకున్నారని అన్నారు. రుషికొండ గుండు కొట్టిన కేసు తప్పించుకునేందుకు విశాఖ రైల్వేజోన్‌కి నీళ్లొదిలారన్నారు. బాబాయ్‌ని చంపించేసిన కేసులో తమ్ముడిని రక్షించుకునేందుకు ఏకంగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేశారన్నారు.. రాయలసీమ బిడ్డనంటూ కేన్సర్ గడ్డలా పీడిస్తున్నారని అన్నారు. జగన్ సర్కారు దారుణ వైఫల్యం వల్లే కృష్ణాజలాల కేటాయింపులపై పున:సమీక్ష జరుగుతోందని అన్నారు. ప్రజలారా జగన్‌కు ఇచ్చిన ఒక్క చాన్స్‌తో ఏమేమి కోల్పోయారో గుర్తించాలని, రాయలసీమ సాగు, మంచినీటి అవసరాలు తీర్చేకృష్ణా జలాల్లో న్యాయబద్ధమైన వాటా కోల్పోతే రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు.

**జగన్ సైకోయిజం ఆయన కార్యకర్తలకూ అంటుకుంది: నారాయణపై దాడి అమానుషం :** జగన్‌రెడ్డి సైకోయిజం వైకాపా కార్యకర్తలకూ అంటుకుందని, రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసానికి పాల్పడుతూ ప్రశ్నించే ప్రతిపక్షనేతల్నే కాకుండా ప్రజల్ని కూడా హింసిస్తూ సైకో జగన్ తన శాడిజం చూపిస్తున్నారని టిడిపి ≫6





## ప్రభుత్వ చీఫ్‌విప్‌గా గ్రంధి శ్రీనివాస్

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై గత ఎన్నికలో ఘనవిజయం సాధించిన గ్రంధి శ్రీనివాస్‌కు ఎట్టకేలకు సీఎం జగన్ కీలక పదవిని ఇచ్చారు. ఆయనకు శాసనసభలో ప్రభుత్వచీఫ్ పదవి లభించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆ మేరకు గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసారు. 2019లో పవన్ కల్యాణ్‌పై గ్రంధి శ్రీనివాస్ అనుహ్య విజయం సాధించారు. త్రిముఖ పోటీని తట్టుకుని పవన్‌పై విజయం సాధించారు. ఇటీవల పవన్ భీమవరం వారాహియాత్రలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తిప్పికొట్టారు. చేతనైతే తనపై మళ్ళీ పోటీ చేసి, గెలిచితీరాలని చాలెంజ్ చేసారు. సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే శ్రీనివాస్‌కు రాష్ట్రమంత్రివర్గంలో స్ధానం లభిస్తుందని అందరు భావించారు. ఎన్నికల సమయంలో గ్రంధిని మంత్రివర్గంలో చేర్చుకుంటానని సీఎం జగన్ స్వయంగా తెలిపారు. అయితే కారణాంతరాల వలన అది సాధ్యం కాన్పటికి గ్రంధి పార్టీ పట్ల, సీఎం జగన్ పట్ల అతి విదేయతతో ముందుకు సాగుతున్నారు. ఆ క్రమంలో గ్రంధికి ప్రభుత వ్విప్ పదవి లభించింది. శాసన మండలిలో ప్రభుత్వ విప్‌లుగా లేళ్ళ అప్పిరెడ్డి, మెరిగ మురళీధర ,పాలవలస విక్రాంత్‌ను ప్రభుత్వవిప్‌గా నియమించారు.

## టిడిపి-జనసేన కూటమికి భయపడుతున్న అధికార పార్టీ

### ముదినేపల్లి బహిరంగసభలో పవన్

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ తెలుగుదేశం- జనసేన కూటమికి భయపడుతుందని జెఎస్పీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ అన్నారు. వారాహి యాత్రలో భాగంగా ఆయన ముదినేపల్లిలో జరిగిన బహిరంగ సభలో గురువారం మాట్లాడుతూ రాష్ట్రంలో 175కి 175 సీట్లు సాధిస్తామని జగన్‌రెడ్డి పార్టీ చెబుతుందన్నారు. మరి టీడీపీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుంటే ఎందుకు జంకుతుందన్నారు. మొత్తం సీట్లు మీకు వస్తే మా గురించిన ఆలోచన మీకేందుకు అన్నారు. ఎన్డీయే కూటమిలో తాముంటే మీకెందుకు, ఉండకపోతే మీకెందుకు అన్నారు. సీఎం జగన్ అద్భుతంగా పరిపాలిస్తే, వచ్చే ఎన్నికల్లో గెలవాలికదా అన్నారు. మీరు మా పొత్తును చూసి భయపడుతున్నారంటే, మాకు బలం ఉందని అంగీకరించినట్లు కదా అంటూ అధికార పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి అంటూ జరుగలేదన్నారు. రోడ్లు వేయలేని దుస్థితిలో ఏపీ ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని ముఖ్యమంత్రి జగన్‌కు ఓట్లు వేయాలా? అన్నారు. వైకాంగ్రెస్ పార్టీకి ఇంకా అయిదునెలల సమయమే ఉందన్నారు. ఎన్నికలు వచ్చే నాటికి ఆ పార్టీ జనంలో బలహీనపడుతుందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు, తమకు సలహాలు ఇస్తున్నారన్నారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డిని ఎదుర్కొని నిలబడిన వాడినన్నారు. ఓడిపోయినా హైదారాబాద్‌లోనే ఉన్నా ఎక్కడికి పారిపోలేదన్నారు. జగన్ పరిస్థితి ఓటమికి ముందు హిట్లర్ పరిస్థితిలా ఉం దన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 175 కాదు, 15 సీట్లు కుడా రావన్నారు. ఏపీలో పరిస్థితులు దారుణంగా ఉన్నా, తానేప్పుడు ప్రధానికి వైఎస్ జగన్ ఇబ్బంది పడుతున్నారని చెప్పలేదన్నారు. నా నేల కోసం నేను పోరాడుతాను, అంతే కాని దేహీ అని ఎవ్వర్ని అడగనన్నారు. ఓట్లు కొనడానికి నా దగ్గర డబ్బులు లేవని పునరుద్ఘాటించారు. తమ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం ధరలు తగ్గిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ రహిత ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. మద్యం మొత్తం నిషేదిస్తామని అబద్దపు మాటలు చెప్పనన్నారు. మహిళలు ముందుకొచ్చి అడిగినచోట మద్యం నిషేదిస్తామన్నారు. సర్పంచిలు మద్య నిషేదం కోరితే అదనపు నిధులిస్తామన్నారు. వారసత్వపు రాజకీయాలతో తనకేం ఇబ్బంది లేదన్నారు. అదే వారసత్వంతో పంచాయితీలు పెద ≫6



## హైకోర్టులో బుద్దా వెంకన్నకు ఊరట



**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో టీడీపీ మాజీ మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్నకు ఊరట లభించింది. ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కొడాలి నానిపై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ పేర్ని నాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణాజిల్లా ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ కేసులో తనను అక్రమంగా అరెస్ట్ చేసే ప్రయత్నం జరుగుతుం దని బుద్దా వెంకన్న హైకోర్టును ఆశ్రయిం చారు. తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బుద్దా వెంకన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వెంకన్నను అరెస్ట్ చేయకుండా 41ఏ నోటీసు ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. బుద్దా వెంకన్న మాజీ మంత్రి కొడాలినాని, ఎమ్మెల్యేలపై చేసిన ఆరోపణలుతీవ్రవివాదస్పదంగా మారాయి. ఈ క్రమంలో ఆయనపై కొందరు చేసిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసారు. తనపై అక్రమంగా రాజకీయకక్షతో కేసు నమోదు చేసారని బుద్దావెంకన్న మీడియాఎదుట వాదించారు.

## భార్య, పిల్లలను కాల్చి చంపి హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

### కడపలో కలకలం రేపిన ఘటన, వివాహేతర సంబంధమే కారణం!

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ, ఉప ముఖ్యమంత్రి, మేయర్

### అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం : జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్

**కడప క్రైం, అక్టోబరు 5, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం, ఆర్థికపరమైన ఇబ్బందులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలుకడప నగరంలోని ఓ హెడ్‌కానిస్టేబుల్ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. రెండో భార్యకు ఆస్తి చెందాలనే కారణంతో అగ్రిమెంట్లు, డాక్యుమెంట్లు రాయించిన హెడ్‌కానిస్టేబుల్ తన మొదటి భార్య, ఇరువురు పిల్లలను బుధవారం అర్ధరాత్రి తుపాకీతో కాల్చి చంపాడు. ఆపై తాను అదే తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం సంచలనం కలిగించింది.



మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

రెండో భార్య ఒత్తిళ్ల కారణంగానే కానిస్టేబుల్ ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కడప నగరంలో సంచలనం రేకెత్తించిన ఈ హృదయ విదారక హత్యలు, ఆత్మహత్యలపరంపరకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు 1993లో కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో విధుల్లో చేరాడు. కడప జిల్లాలోని సిద్దవటం, చిన్నచౌకు, టుటౌన్‌లో పని చేశారు. రెండు సంవత్సరాలుగా టుటౌన్‌లో హెడ్ కానిస్టేబుల్ (రైటర్‌గా) పని చేస్తున్నాడు. కడపలోని స్థానిక కోఆపరేటీవ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య మాధవి, కుమార్తెలు లిఖిన్య, అభిఘ్న ఉన్నారు. పెద్దకుమార్తె తిరుపతిలో మెడిసిన్ చదువుతుండగా 2వ కుమార్తె స్థానికంగా ఓ స్కూల్లో పదో తరగతి చదువుతోంది. అయితే వెంకటేశ్వర్లు భార్యకు తెలియకుండా స్థానిక రాజారెడ్డివీధిలో రమాదేవి అనే మహిళను 2వ వివాహం చేసుకున్నట్లు సమాచారం. బుధవారంరాత్రి 10.30 గంటల సమయంలో విధులు నిర్వహించుకొని ఇంటికి వచ్చాడు. తిరిగి 12గంటల ప్రాంతంలో పోలీసు స్టేషన్‌కువెళ్లి సర్వీసు రివాల్వర్ తీసుకొని ఇల్లు చేరాడు. పోలీసు స్టేషన్‌లో తుపాకులు, ఇతర ఆయుధాలకు కస్టోడియన్‌గా ఉండడంతో ఆయన దగ్గరే ఆ గదికి చెందిన తాళాలు పెట్టుకునేవాడు. ఆ కారణంచేతనే నేరుగా ఆయుధాల గదిలోకి వెళ్లి తుపాకీ తీసుకొని అర్ధరాత్రి ఇల్లు చేరుకున్న వెంకటేశ్వర్లు ఆ సమయంలో నిద్రమత్తులో ఉన్న భార్య మాధవి, ఇద్దరు కుమార్తెలను తుపాకీతో నుదుటిపై మూడు రౌండ్లు ≫6



భార్య మాధవితో వెంకటేశ్వర్లు(ఫైల్)

06-10Pg2fV:Layout 1 1/1/02 6:49 AM Page 1



**THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT. THIS DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA. THE EQUITY SHARES OF OUR COMPANY IS LISTED ON MAIN BOARD PLATFORM OF THE STOCK EXCHANGES IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("SEBI ICDR REGULATIONS").**

VAIBHAV® JEWELLERS

Please Scan this QR code to view the Prospectus

# MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED

Our Company was originally incorporated as a private limited company under the provisions of the Companies Act, 1956 on March 13, 1989 as *"Hotel Anant Private Limited"*. The name of Company was changed to Hotel Anant Limited vide Certificate of incorporation dated March 09, 1998 issued by the Registrar of Companies, Andhra Pradesh on account of the Company becoming a deemed public company. The name of Company was changed to "Hotel Anant Private Limited" vide Certificate of incorporation dated September 13, 2002 issued by the Registrar of Companies, Andhra Pradesh to our Company regaining its status as a private limited company. The name of our Company was subsequently changed to "Vaibhav Empire Private Limited" pursuant to fresh certificate of incorporation issued by the Registrar of Companies, Hyderabad, Andhra Pradesh dated June 11, 2003. Subsequently, the name of our Company was changed to *"Manoj Vaibhav Gems 'N' Jewellers Private Limited"* and a fresh certificate of incorporation was issued by the Registrar of Companies, Hyderabad, Telangana dated July 04, 2016. Pursuant to a special resolution passed by our shareholders dated April 30, 2022, our Company was converted to a public limited company and our name was changed to *"Manoj Vaibhav Gems 'N' Jewellers Limited"*. A fresh certificate of incorporation consequent to change of name was issued by the Registrar of Companies, Vijayawada, Andhra Pradesh ("**RoC**") dated May 13, 2022. For further details in relation to change in name and Registered Office of our Company, please see the chapter titled *"History and Certain Corporate Matters"* beginning on page 200 of the Prospectus of our Company dated September 27, 2023 filed with the RoC ("**Prospectus**").

**Corporate Identity Number:** U55101AP1989PLC009734

**Registered Office:** 47-15-8, V Square, Zone-A, Opp: TSR Complex, Station Road, Dwarakanagar, Visakhapatnam - 530016, Andhra Pradesh, India; **Tel:** + (91) 89 1663 7777; **Corporate Office:** D. No. 47-10-19, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh – 530 016; **Tel:** + (91) 089 1663 6666

**Contact Person:** Bandari Shiva Krishna, Company Secretary and Compliance Officer; **Tel:** + (91) 089 1663 6666; **E-mail:** cs@vaibhavjewellers.com; **Website:** www.vaibhavjewellers.com;

**OUR PROMOTERS: GRANDHI BHARATA MALLIKA RATNA KUMARI (HUF), BHARATA MALLIKA RATNA KUMARI GRANDHI AND GRANDHI SAI KEERTHANA**

**INITIAL PUBLIC OFFERING OF UP TO 12,567,441 EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH ("EQUITY SHARES") OF OUR COMPANY FOR CASH AT A PRICE OF ₹ 215 PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹ 205 PER EQUITY SHARE) ("OFFER PRICE") AGGREGATING UP TO ₹ 2702.00 MILLION (THE "OFFER") COMPRISING A FRESH ISSUE OF UP TO 9,767,441 EQUITY SHARES AGGREGATING UP TO ₹ 2100.00 MILLION BY OUR COMPANY (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO 2,800,000 EQUITY SHARES AGGREGATING UP TO ₹ 602.00 MILLION BY GRANDHI BHARATA MALLIKA RATNA KUMARI (HUF) (PROMOTER SELLING SHAREHOLDER), (THE "OFFER FOR SALE"). THE OFFER WOULD CONSTITUTE 25.73 % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**DETAILS OF THE OFFER FOR SALE**

| NAME OF PROMOTER SELLING SHAREHOLDER | TYPE | NUMBER OF EQUITY SHARES OFFERED/ AMOUNT (₹ IN MILLION) | WEIGHTED AVERAGE COST OF ACQUISITION (IN ₹ PER EQUITY SHARE)* |
|---|---|---|---|
| Grandhi Bharata Mallika Ratna Kumari (HUF) | Promoter Selling Shareholder | 2,800,000 Equity Shares aggregating to ₹ 602.00 million | 9.71 |

**As certified by our Statutory Auditor, M/s. Sagar & Associates, Chartered Accountants, pursuant to their certificate dated September 04, 2023.*

**Manoj Vaibhav Gems 'N' Jewellers Limited is a hyperlocal jewellery retail chain with presence in the states of Andhra Pradesh & Telangana. We have 13 showrooms (inclusive of two franchisee showrooms) across 8 towns and 2 cities, catering to all economic segments.**

**The Issue is made pursuant to Regulation 6(1) of the SEBI ICDR Regulations.**
**QIB Portion: Not more than 50% of the Net Offer | Non-Institutional Portion: Not less than 15% of the Net Offer | Retail Portion: Not less than 35% of the Net Offer**

**PRICE BAND: ₹ 204 TO ₹ 215 PER EQUITY SHARE OF FACE VALUE OF ₹ 10 EACH**
**THE FLOOR PRICE IS 20.4 TIMES AND THE CAP PRICE IS 21.5 TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES RESPECTIVELY**
**THE PRICE TO EARNINGS RATIO FOR FISCAL 2023 BASED ON DILUTED EPS AT THE FLOOR PRICE IS 11.14 AND AT THE CAP PRICE IS 11.74**
**BIDS CAN BE MADE FOR A MINIMUM OF 69 EQUITY SHARES AND IN MULTIPLES OF 69 EQUITY SHARES THEREAFTER**

***In accordance with the recommendation of the Independent Directors of the Company, the above provided price band is justified based on quantitative factors/ KPIs disclosed in the 'Basis for Offer Price' section of the Prospectus.***

***In making an investment decision, potential investors must only rely on the information included in the Prospectus and the terms of the Issue, including the risks involved and not rely on any other external sources of information about the Issue available in any manner.***

**RISKS TO INVESTORS:**

1. **Concentration Risk – We have a total of 13 showrooms (inclusive of 2 Franchisee showrooms) spread across states of Andhra Pradesh and Telangana, catering to the consumers of these two states mainly. The net proceeds of the Offer will also be utilised by our Company to expand its presence across the state of Andhra Pradesh and Telangana by setting up of proposed 8 new showrooms.**
2. **The Percentage of Revenue Contribution of our top 5 showrooms (excluding sales to franchisee showrooms) for FY 2022-23 situated at Visakhapatnam (V Square), Gajuwaka, Kakinada, Rajahmundry and Gopalapatnam was 62%, 5.6%, 5.2%, 4.5% and 4.3% respectively. Failure in successfully implementing the strategy and efficiently executing the plans towards the objects of expanding our geographical reach by opening the new showrooms and our inability to effectively plan, manage and execute our current retail operations.**
3. **The non-availability or high cost of quality gold bullion, silver, diamonds and other precious and semi-precious stones may have an adverse effect on our business, results of operations and financial condition.**
4. **Our business requires a substantial amount of working capital, primarily to finance our inventory, including the purchase of raw materials. We may need to raise additional capital from time to time, depending on business requirements. We may be unable to maintain sufficient cash flow, obtain or maintain credit facilities and other sources of funding, in a timely manner, or at all, to meet our working capital requirements or to meet out financial obligations.**
5. **Our Company had negative cash flow.**

**(In ₹ Million)**

| Particulars | Period ended June 30, 2023 | For the year ended March 31, 2023 | For the year ended March 31, 2022 | For the year ended March 31, 2021 |
|---|---|---|---|---|
| Net Cash from (used in) Operating activities | 107.03 | 692.00 | 89.57 | (115.07) |
| Net Cash from (used in) Investing activities | (1.54) | (35.28) | 13.03 | 109.08 |
| Net Cash from (used in) Financing activities | (105.04) | (588.05) | (255.90) | 42.65 |

6. **Our business and results of operations are influenced by the strength and popularity of our brands, including the level of consumer recognition and perception of our brands in the mind of targeted customers. The strength of our brands depends on factors such as our growth, our product designs, the materials used to make our products, the quality of our products, the designs, the distinct character and presentation of our products as well as the presentation and layout of our showrooms. Public communication activities such as advertising, public relations, promotions, offers and marketing as well as the general perception of our business also impact our brands.**
7. **Details of the public issues handled in the past Two years by two BRLMs associated with the Offer:-**

| Name of BRLMs | Total public issue | Issues closed below IPO price on listing date |
|---|---|---|
| Bajaj Capital Limited* | Nil | Nil |
| Elara Capital (India) Private Limited* | 1 | Nil |
| Common issues handled by the BRLMs | Nil | Nil |
| Total | 1 | Nil |

**Issues handled where there were no common BRLMs*

8. **The Offer Price of the Equity Shares, price to earnings ratio ("PE") ratio, market capitalization to revenue from operations ratio and enterprise value ("EV") to EBITDA ratio of our Company may not be indicative of the market price of the market price of the Equity Shares on listing for the years indicated.**

| Particulars (for Fiscal 2023) | Ratio vis-à-vis Floor Price of ₹ 204 | Ratio vis-à-vis Cap Price of ₹ 215 |
|---|---|---|
| Market capitalization to revenue from operations | 0.49 | 0.52 |
| Enterprise value to EBITDA | 10.06 | 10.44 |
| Price to earning ratio (Basic EPS) | 11.14 | 11.74 |
| Price to earning ratio (Diluted EPS) | 11.14 | 11.74 |

9. **Weighted average cost of acquisition at which all Equity shares were transacted in last 1 year, 18 months and 3 years preceding the date of the Prospectus is Nil.**

| Period prior to date of filing of the Prospectus | Weighted Average Cost of Acquisition (₹)* | Cap Price is 'X' times the Weighted Average Cost of Acquisition | Range of acquisition price: Lowest Price – Highest Price (₹) |
|---|---|---|---|
| Last one year | NA | NA | NA |
| Last 18 months | NA | NA | NA |
| Last three years | NA | NA | NA |

****Certified by our Statutory Auditor, M/s. Sagar & Associates, Chartered Accountants, pursuant to their certificate dated September 04, 2023, Average Cost of Acquisition of Equity shares for the Promoter Selling shareholder is ₹ 9.71.***

10. **Weighted average cost of acquisition compared to Floor Price and Cap Price:**

| Past transactions | WACA (in ₹) | Floor Price in ₹ 204 | Cap Price in ₹ 215 |
|---|---|---|---|
| Weighted average cost of acquisition of times primary / new issue | NA^ | NA^ | NA^ |
| Weighted average cost of acquisition for secondary sale / acquisition | NA^ | NA^ | NA^ |
| Weighted average cost of acquisition of primary issuances / secondary transactions | NA^ | NA^ | NA^ |

***^ There were no primary/ new issue of shares (equity / convertible securities) or secondary sales / acquisition of shares of shares (equity/ convertible securities) transactions in last 18 months from the date of Prospectus.***

**BID/OFFER PERIOD**

**ANCHOR INVESTOR BIDDING DATE OPENED AND CLOSED ON THURSDAY, SEPTEMBER 21, 2023**
**BID/OFFER OPENED ON FRIDAY, SEPTEMBER 22, 2023**
**BID/ OFFER CLOSED ON TUESDAY, SEPTEMBER 26, 2023**

**CONTENTS OF THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AS REGARDS ITS OBJECTS:** For information on the main objects of our Company, investors are requested to see "*History and Certain Corporate Matters*" beginning on page 200 of the Prospectus. The Memorandum of Association of our Company is a material document for inspection in relation to the Offer. For further details, see "*Material Contracts and Documents for Inspection*" beginning on page 397 of the Prospectus.

**LIABILITY OF THE MEMBERS OF OUR COMPANY:** Limited by shares.

**AMOUNT OF SHARE CAPITAL OF OUR COMPANY AND CAPITAL STRUCTURE:** As on the date of the Prospectus, the authorised share capital of our Company is ₹ 55,00,00,000 (Fifty Five Crores) divided into 55,000,000 Equity Shares of ₹10 each of the face value of ₹ 10 each. The issued, subscribed and paid-up Equity share capital of our Company is ₹ 390,800,000 (Thirty Nine Crores Eight Lakhs) divided into 39,080,000 Equity Shares of ₹ 10 each. For details of the capital structure of our Company, see "*Capital Structure*" beginning on page 82 of the Prospectus.

**NAMES OF THE INITIAL SIGNATORIES TO THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AND THE NUMBER OF EQUITY SHARES SUBSCRIBED BY THEM:** The initial signatories to the Memorandum of Association of our Company are Karri Suryanarayana and Karri Kanakaratnam who subscribed to one equity share each of ₹ 100 each, respectively. For details of the share capital history and capital structure of our Company see *"Capital Structure"* beginning on page 82 of the Prospectus.

**LISTING:** The Equity Shares, to be offered through the Prospectus are listed on the Stock Exchanges. Our Company has received 'in-principle' approvals from the BSE and the NSE for the listing of the Equity Shares pursuant to their letters dated October 17, 2022 respectively. For the purposes of this Offer, the Designated Stock Exchange shall be BSE Limited. A copy of the Red Herring Prospectus and the Prospectus is filed with the RoC in accordance with Sections 26(4) and 32 of the Companies Act, 2013. For details of the material contracts and documents available for inspection from the date of the Prospectus until the Bid/ Offer Closing Date, please see the chapter titled *"Material Contracts and Documents for Inspection"* beginning on page 397 of the Prospectus.

**DISCLAIMER CLAUSE OF SECURITIES EXCHANGE BOARD OF INDIA ("SEBI"):** SEBI only gives its observations on the offer documents and this does not constitute approval of either the Offer or the specified securities stated in the offer document. The investors are advised to refer to page 338 of the Prospectus for the full text of the disclaimer clause of SEBI.

**DISCLAIMER CLAUSE OF BSE (the Designated Stock Exchange):** It is to be distinctly understood that the permission given by BSE Limited should not in any way be deemed or construed that the Prospectus has been cleared or approved by BSE Limited nor does it certify the correctness or completeness of any of the contents of the Prospectus. The investors are advised to refer to the page 340 of the Prospectus for the full text of the disclaimer clause of the BSE Limited.

**DISCLAIMER CLAUSE OF NSE :** It is to be distinctly understood that the permission given by NSE should not in any way be deemed or construed that the offer document has been cleared or approved by NSE nor does it certify the correctness or completeness of any of the contents of the Offer Document. The investors are advised to refer to page 340 of the Prospectus for the full text of the disclaimer clause of NSE.

**GENERAL RISKS:** Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares in the Offer have not been recommended or approved by the Securities and Exchange Board of India ("**SEBI**"), nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Prospectus. Specific attention of the investors is invited to section titled *"Risk Factors"* beginning on page 30 of the Prospectus.

**ASBA* | Simple, Safe, Smart way of Application!!!**

*Applications Supported by Blocked Amount ("**ASBA**") is a better way of applying to issues by simply blocking the fund in the bank account. For further details, check section on ASBA. **Mandatory in public issues. No cheque will be accepted.**

UPI UNIFIED PAYMENTS INTERFACE

**UPI-Now available in ASBA for UPI Bidders applying through Registered Brokers, DPs and RTAs.**
**UPI Bidder also have the option to submit the application directly to the ASBA Bank (SCSBs) or to use the facility of linked online trading, demat and bank account. Investors are required to ensure that the bank account used for bidding is linked to their PAN. Bidders must ensure that their PAN is linked with Aadhar and are in compliance with CBDT notification dated February 13, 2020 and press release dated June 25, 2021, read with press release dated September 17, 2021. CBDT circular no.7 of 2022, dated March 30, 2022, read with press release dated March 28, 2023.**

*ASBA has to be availed by all the investors except Anchor Investors. UPI may be availed by the UPI Bidders. For details on the ASBA and UPI process, please refer to the details given in ASBA form and abridged prospectus and also please refer to the section "Offer Procedure" beginning on page 355 of the Prospectus. The process is also available on the website of Association of Investment Bankers of India ("**AIBI**") and Stock Exchanges and in the General Information Document. ASBA bid-cum-application forms and the Abridged Prospectus can be downloaded from the websites of BSE Limited ("**BSE**") and National Stock Exchange of India Limited ("**NSE**", and together with BSE, the "**Stock Exchanges**") and can be obtained from the list of banks that is displayed on the website of SEBI at www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=35 and https://www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=43, respectively as updated from time to time. For the list of UPI apps and banks live on IPO, please refer to the link: www.sebi.gov.in. UPI Bidders Bidding using the UPI Mechanism may apply through the SCSBs and mobile applications whose names appear on the website of SEBI, as updated from time to time. Axis Bank Limited and Kotak Mahindra Bank Limited have been appointed as the Sponsor Banks for the Offer, in accordance with the requirements of SEBI circular dated November 1, 2018 as amended. For Offer related queries, please contact the Book Running Lead Managers ("**BRLMs**") on their email IDs as mentioned below. For UPI related queries, investors can contact NPCI at the toll free number: 18001201740 and mail Id: ipo.upi@npci.org.in.*

**CORRIGENDUM – NOTICE TO INVESTORS**

This Corrigendum ("**Corrigendum**") is with reference to the Prospectus dated September 27, 2023, filed with ROC at Vijaywada in Andhra Pradesh on September 27, 2023 in relation to the Offer. On page 80 of the said prospectus, under the table depicting underwriting details, the name of the underwriter i.e. Elara Securities (India) Private Limited have been repeated twice by error. The second row of the said table included in the section *"General Information"* Underwriting Agreement on page 81 of the Prospectus, shall stand amended as follows:

"**Elara Capital (India) Private Limited**, One International Center, Tower 3, 21st Floor, Senapati Bapat Marg, Elphinstone Road, Mumbai 400013, India; **Tel:** +(91) 22 6164 8599; **E-mail:** vaibhav.ipo@elaracapital.com; **Website:** www.elaracapital.com; **Investor grievance e-mail:** mb.investorgrievances@elaracapital.com; **Contact person:** Astha Daga; **SEBI Registration No:** INM000011104"

*Continued on next page...*

...continued from previous page.

| BOOK RUNNING LEAD MANAGERS TO THE OFFER | | REGISTRAR TO THE OFFER | COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER |
|---|---|---|---|
| BajajCapital<br>**Bajaj Capital Limited**<br>Mezzanine Floor, Bajaj House, 97, Nehru Place, New Delhi -110019, India<br>**Tel:** +91 11 4169 3000; **E-mail:** info@bajajcapital.com;<br>**Website:** www.bajajcapital.com<br>**Investor grievance e-mail:** info@bajajcapital.com<br>**Contact person:** P. Balraj<br>**SEBI Registration No:** INM000010544 | ElaraCapital<br>**Elara Capital (India) Private Limited**<br>One International Centre, Tower 3, 21st Floor, Senapati Bapat Marg, Elphinstone Road (West) Mumbai 400 013<br>**Tel:** +91 (22) 6164 8599; **Email:** vaibhav.ipo@elaracapital.com<br>**Investor Grievance Email:** mb.investorgrievances@elaracapital.com<br>**Website:** www.elaracapital.com; **Contact Person:** Astha Daga<br>**SEBI Registration No.:** INM000011104 | Bigshare Services Pvt. Ltd.<br>**Bigshare Services Private Limited**<br>Office No S6-2, 6th Floor, Pinnacle Business Park, Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East) Mumbai – 400093, India<br>**Tel:** +91 22 6263 8200; **Facsimile:** +91 22 6263 8280<br>**Email:** ipo@bigshareonline.com; **Website:** www.bigshareonline.com<br>**Investor grievance email:** investor@bigshareonline.com<br>**Contact Person:** Jibu John; **SEBI Registration Number:** INR000001385 | **Bandari Shiva Krishna**<br>D.No.47-10-19, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh– 530 016, India;<br>**Tel**: + (91) 089 1663 7777; **E-mail:** cs@vaibhavjewellers.com<br>**Investor Grievance E-mail:** investor@vaibhavjewellers.com<br>**Website:** www.vaibhavjewellers.com<br>Investors may contact the Company Secretary and Compliance Officer or the Registrar to the Offer in case of any pre-Offer or post-Offer related grievances including non-receipt of letters of Allotment, non-credit of Allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders or non-receipt of funds by electronic mode, etc. For all Offer related queries and for redressal of complaints, investors may also write to the BRLMs. |

**AVAILABILITY OF PROSPECTUS:** Investors are advised to refer to the Prospectus and the "*Risk Factors*" beginning on page 30 of the Prospectus before applying in the Offer. A copy of the Prospectus will be made available on the website of the SEBI at www.sebi.gov.in, on the websites of the BRLMs, Bajaj Capital Limited at www.bajajcapital.com and Elara Capital (India) Private Limited at www.elaracapital.com and on the websites of the Stock Exchanges, for BSE at www.bseindia.com, for NSE at www.nseindia.com and on the website of the Company at www.vaibhavjewellers.com.
**AVAILABILITY OF BID CUM APPLICATION FORM:** Bid cum Application Form can be obtained from the Registered Office of Company, **MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED:** Telephone: + (91) 89 1663 7777; **BRLMs: Bajaj Capital Limited:** Telephone: +91 11 4169 3000 and **Elara Capital (India) Private Limited:** Telephone: +91 (22) 6164 8599;
**SYNDICATE MEMBER: Just Trade Securities Limited:** Telephone: + 11 41693000 and **Elara Securities (India) Private Limited:** Telephone: +91 22 6164 8574 and at selected locations of Sub-Syndicate Members (as given below), Registered Brokers, SCSBs, Designated RTA Locations and Designated CDP Locations participating in the Offer. ASBA Forms will also be available on the websites of the Stock Exchanges at www.bseindia.com and www.nseindia.com and the Designated Branches of SCSBs, the list of which is available on the websites of the Stock Exchanges and SEBI.
**SUB-SYNDICATE MEMBERS:** Axis Capital Ltd., Anand Rathi Share & Stock Brokers Ltd., Centrum Broking Ltd.,HDFC Securities Ltd., ICICI Securities Ltd., IIFL Securities Ltd., JM Financial Services Ltd., Kotak Securities Ltd., KJMC Capital Market Services Ltd., LKP Securities Ltd., Motilal Oswal Financial Services Ltd., Nuvama Wealth and Investment Ltd., Prabhudas Lilladher Pvt Ltd., Pravin Ratilal Share And Stock-Brokers Ltd., RR Equity Brokers Pvt. Ltd., Sharekhan Ltd., SMC Global Securities Ltd., YES Securities (India) Ltd.
**ESCROW COLLECTION BANK AND REFUND BANK :** Kotak Mahindra Bank Limited
**SPONSOR BANK:** Axis Bank Limited and Kotak Mahindra Bank Limited
**UPI:** UPI Bidders can Bid through UPI Mechanism.
**All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the Prospectus.**

For **MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Bandari Shiva Krishna
Company Secretary & Compliance Officer

**Place:** Visakhapatnam, Andhra Pradesh
**Date:** October 05, 2023

**MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED** has filed Prospectus dated September 27, 2023 with SEBI (the **"Prospectus"**) with the RoC. The Prospectus is made available on the website of the SEBI at www.sebi.gov.in as well as on the website of the BRLMs i.e., www.bajajcapital.com and www.elaracapital.com and the website of the National Stock Exchange of India Limited at www.nseindia.com and the website of the BSE Limited at www.bseindia.com and on the Company website at www.vaibhavjewellers.com. Any potential investor should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risks, see *"Risk Factors"* beginning on page 30 of the Prospectus. Potential investors should not rely on the Prospectus for any investment decision.
This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer of securities for sale in any jurisdiction, including the United States, and any securities described in this announcement may not be offered or sold in the United States absent registration under the U.S. Securities Act of 1933 or an exemption from registration. Any public offering of securities to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the securities described in this announcement are not being offered or sold in the United States

CONCEPT



పూతరేకులు, కూరగాయలతో..

## 'ఐయామ్ విత్ సిబిఎన్'అంటూ.. చంద్రబాబుకి రైతుల మద్దతు: మాజీ ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో 23వ రోజు రావులపాలెంలో రిలే నిరాహార దీక్ష చేపటా ్టరు. ఆత్రేయపురం మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్ట ీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి రైతులు కూరగాయలతో, చిరు వ్యాపారులు పూతరేకులతో 'ఐయామ్ విత్ సిబిఎన్' అని చంద్రబాబు నాయుడికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాటా ్లడుతూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ అన్ని వర్గా ్గల వారు అధినేతకు మద ్దతు తెలియజేస్తున్నారని అన్నారు. సాధారణంగా ఎవరినైనా అరెస్టు చేసి జైలుకు పంపితే అతని యొక్క అవినీతి మరింత బయట పడుతుందని, కానీ చంద్రబాబు విషయంలో ఆయన విజన్, అభివృద్ధి బయ టపడి రాష్ట్ర, దేశవిదేశాల నుండి మద్దతు పెరిగి నిరసనలు వెల్లువెత్తుతున్నా యని, అది చంద్రబాబు యొక్క గొప్పతనమని బండారు అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆత్రేయపురం మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్ట ీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పాటు రాష్ట్ర కార్యదర్శి, కొత్త ్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మెప్పుకోసమే పరిటాల సునీత డ్రామాలు

### 8న ధర్మసంకల్ప సభను జయప్రదం చేయండి: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, అక్టోబర్5, ప్రభాతవార్త బ్యూరో:** వివిధ కేసులపై అరెస్ట్ అయిన దివంగత టిడిపి నేత పరిటాల రవి జైలులో ఉన్నప్పుడు మాజీమంత్రి పరిటాల సునీత ఎప్పుడూ ధర్నాలు చేయలేదని, తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఎప్పుడూ ధర్నాలుచేయలేదని, అలాంటిది ప్రజా ధనాన్ని దోచుకున్న చంద్రబాబును అరెస్ట్ చేస్తే ధర్నాలుచేసి వెంటనే విడుదల చేయాలని పరిటాల సునీత అడగడం విడ్డూరంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల ఎందుకు ఆంధ్రకు జగనే కావాలని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, కేవలం చంద్రబాబు మెప్పు కోసమే పరిటాల సునీత డ్రామాలు ఆడుతోందని, ఇప్పటికైనా వాస్తవంలోకి వచ్చి చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు చెప్పుకోవాలని, లేదా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పేదో చెప్పాలన్నారు. 25 యేళ్ళపాటు ప్రజలను నమ్మించి గొంతుకోశారని, తప్పు చేశాడు కాబట్టే జైలుకెళ్ళాడన్నారు. గత ప్రభుత్వంలో ప్రకాష్ రెడ్డి అనే వాడిని 5 యేళ్ళపాటు రామగిరిలోకి అడుగు పెట్టనివ్వలేదని, కుంటిమద్ది నుండి అలాగే వెనక్కు పంపించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి వర్షాలు మొదలయ్యాయని, అయితే మహానుభావుడు లోకేష్ పాదయాత్ర చేపట్టినప్పటి నుండి వర్షం రాకుండా ఆగిపోయిందని, తిరిగి చంద్రబాబును జైలుకు పంపించినతరువాతే వర్షాలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. గత 25 యేళ్ళుగా లేని విధంగా శాంతిభద్రతలు చాలా ప్రశాంతంగా ఉన్నాయని, చాలా గ్రామాల్లో మహిళలు భయంభయంగా గడిపి రోజులు చాలా ఉన్నాయన్నారు. భర్తబయటకు వెళితే భార్య భయపడే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఈ నెల 8వ తేదిన నిర్వహించే ధర్మ సంకల్ప సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో జరిగిన దోపిడి, న్యాయవ్యవస్థలో ఆధ్వర్యంలో జరగుతున్న పరిణామాలు గమనించాలని, ప్రజలతీర్పు కోసం ఈ నెల 8న అనంతపురంలో ధర్మసంకల్ప సభ పేరుతో భారీ ర్యాలీ చేపడుతున్నామన్నారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

## నేడు డయల్ యువర్ ఇఒ

**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమ లలో భక్తులకు కలిగే ఇబ్బందులు, అసౌకర్యం వివ రాలను నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టికి తీసుకురా వడానికివీలుగా ప్రతి నెలా మొదటి శుక్రవారం 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం జరు గుతుంది. భక్తులు తమ సూచనలు, సలహాలు, ఫిర్యా దులను 0877-2263261 నంబర్‌కు కాల్‌చేసి తెలియజేయవచ్చు. నేడు శుక్రవారం ఉదయం 9గం టల నుండి 10గంటల వరకు ఇఒ ధర్మారెడ్డి ఫోన్ లో భక్తులకు అందుబాటులో ఉంటాడు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ సన్మానాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 5 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 గఘన విజయంతో షార్ శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ ఘనస్వాగతాలు లభిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష వారోత్స వాలు-2023లో భాగంగా రెండోరోజు గురువారం తమిళనాడు, ఒడిస్సాలలోని పలుచోట్ల షార్ శాస్త్రవేత్తలకు సన్మానించారు. తమిళనాడు విల్లుపురంలోని ఐఎఫ్ఇటి ఇంజనీరింగ్ కాలేజిలో ప్రపంచ అంతరిక్ష వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కళాశాల ముందు ఇస్రో రాకెట్లతో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కళాశాల లోపల భారీ వేదికతో పాటు పెద్దసంఖ్యలో అక్కడి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఇస్రో శాస్త్రవేత్తలు మాటా ్లడుతూ రాకెట్లు, ఉపగ్రహాల వల్ల దేశాభివృద్ధికి జరుగుతున్న ఉపయోగాల గురించి వివరించారు. ప్రత్యేకించి జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో పాటు స్థానిక ప్రముఖులు శాస్త్రవేత్తలను సన్మానించారు. ఒడిస్సాలోని పూరీ జగన్నాథ్ సంస్కృత విశ్వవిద్యాలయంలో ప్రపంచ అంతరిక్ష వారోత్స వాలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. అక్కడకు హాజరైన శాస్త్రవేత్తలకు ఎదురెళ్లి విద్యార్థులు, అధ్యాపకులు ఘనస్వాగతం పలికారు. సంస్కృత విశ్వవిద్యాల యంలో అందంగా అలంకరించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తమిళనాడులో ఉన్న కోయంబత్తూరు కొంగునాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో కూడా ప్రపంచ అంతరిక్ష వారోత్స వాలలో షార్ శాస్త్రవేత్తలను సన్మా నించారు. ఈ కార్యక్రమాలు మరో రెండురోజుల పాటు కొనసాగనున్నాయి. శ్రీహరి కోటలో గురు వారం విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు.



ఒడిస్సా అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న షార్ శాస్త్రవేత్త

## మొదటి దశ మాస్టర్‌ప్లాన్ పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

### 'ద్రోణ' ప్రతినిధితో ధర్మకర్తల మండలి సమీక్ష

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతిపాదనలు పరిశీలనలకే పరిమితమౌతున్న మాస్టర్ ప్లాన్ పనుల్లో మొదటి దశ పనులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సంబంధించి ప్రభుత్వం 'ద్రోణా కన్సల్టెన్సికి' బాధ్యతలు అప్పగించారు. వారు ఏ ఆలయంలో ఏమేమి ఎక్కడెక్కడ ఉండాలనే అంశాలను పరిశీలించి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి అందిస్తారు. ఈ నేపధ్యంలో గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'ద్రోణ కన్సల్టెన్సి' ఈ ప్రాంత ప్రతినిధి శ్రీకర్ ప్రతిపాదనలు తెచ్చారు. దీనిని దేవస్థానం పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మెతో సమీక్షించారు.

**మూడు దశల్లో మాస్టర్ ప్లాన్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2016లో



మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి సమీక్షిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వంలో హైదరాబాదుకు స ంబంధించిన ఓ కన్సల్టెన్సికి బాధ్యతలు అప్పగించారు. ఆ కన్సల్టెన్సి రూపొందించిన ప్రతిపాదనలను నిపుణుల కమిటి కూడా పరిశీలించి పలు మార్పులు చేర్పులకు సమీక్షించారు. 2019లో ప్రభుత్వం మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయం మాస్టర్‌ప్లాన్ అటకెక్కింది. తరువాత మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ముంబాయిలోని 'ద్రోణ కన్సల్టెన్సికి' రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో మాస్టర్ ప్లాన్‌లను రూపొందించే బాధ్యతను అప్పగించారు. నాలుగేళ్ళలో మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి పరిశీలనలకే పరిమతమౌతుంది. ఈనేపధ్యంలో గురువారం ద్రోణ కన్సల్టెన్సి ప్రతినిధి శ్రీకర్ ప్రతిపాదనలు తెచ్చారు. వాటిని కంప్యూటర్లలో ప్రదర్శించారు. మూడు దశల్లో ప్రణాళికలు రూపొందించారు. మొదటి దశలో తేరువీధికి సమీపంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్య గోపురం, మోక్ష గోపురం వరకు రూపొందించారు. ఇందులో గేట్‌లు, రాహుకేతుదోష నివారణ టిక్కెట్లుకు సంబంధించిన క్యూకాంప్లెక్సులు, కార్‌పార్కింగ్, జలవినాయక ఆలయం నుంచి దూర్జటి కళాప్రాంగణం వరకు రాహుకేతుదోష నివారణ పూజల మండపాలు డ్యూయల్ భవనాలు అంటే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహాణ సందర్భంగా నిర్వహించుటకు లేని సమయంలో ఒకే సారి 600 మందికి పూజలు నిర్వహించుటకు మండపాలు నిర్మించుటకు ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించిన అంశాలను ప్రదర్శించారు.

**రెండవ దశలో స్వర్ణముఖి 3వ దశలో లోబావి ఆధునీకరణ:** మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా రెండవ దశలో స్వర్ణముఖి పరిసరాల్లో అభివృద్ధి ఆధునీకరణను రూపొందించారు. 3వ దశలో లోబావి ఆధునీకరణ పనులను ప్రతిపాదించారు. ఇందులో భాగంగా త్రినేత్ర అతిధి గృహం నుంచి గంగా సదన్ వరకు కొత్తగా రోడ్డును ప్రతిపాదించారు. అలాగే లోబావిలో పరిపాలనా భవనాలు, అన్నదాన మండపాలను రూపకల్పన చేసారు. వాటిని పరిశీలించిన మీదట ఒకే చేస్తే దేవాదాయశాఖ కమిషనర్‌తో చర్చిస్తారు. తరువాత సంబంధిత మంత్రితో సమీక్షించి అంచనాల ప్రతిపాదనలు రూపొందిస్తారు. వీటిని పరిశీలించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రస్తుతం మొదటి దశ పనులకు అమోదించారు. యుద్ద ప్రాతిపదికపై పనులను ప్రారంభించుటకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమీక్షల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ కె.వి సాగర్‌బాబు, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇలు కిషోర్, రాజేశ్వరి, శోభారాణి, మురళి, ఎఇఒ ఏకే ధనపాల్, డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'జగనన్న ఆరోగ్య సురక్ష 'ను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత





**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేసు ్తన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం మురమండ -2 గ్రామ సచివాలయంలో ప్రజలకు వైద్య సేవలందిసు ్తన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత , వైద్యాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని స్వయంగా పరిశీలించారు. రక్తహీనతను నివారణకు ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని రుచి చూశారు. కలెక్టర్ స్వయంగా దగ్గరుండి వృద్ధులకు కళ్ల జోళ్లను అందించారు. అనంతరం వైద్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు వచ్చిన పలువురుతో కలెక్టర్ ముఖాముఃః మాట్లాడారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెల్సుకున్నారు. కళ్లద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల్లో రక్తహీనతను నివారణకు వైద్యులు చెప్పిన సూచనలు పాటించాలని, ఇందుకోసం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన చిన్నారి తల్లికి బాలుడు ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం ఎలా అందించాలనే అంశంపై పలు సూచనలు ఇచ్చి, ఐసిడిఎస్ పిడికి పలు ఆదేశాలు జారీ చేశారు. టోకెన్లు జారీకి చెందిన నూతన మాడ్యుల్ ఇవ్వడం ఆమేరకు టోకెన్లు జారీ చేయాలని స్పష్టం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య వివరాలను తెల్సుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వేని నిర్వహించడం జరిగిందన్నారు. అయితే నేరుగా శిబిరానికి వచ్చిన వారికి కూడా టోకెన్లు జారీ చేసి ఆరోగ్య డేటా ఎంట్రీ పూర్తి చెయ్యాలన్నారు. ఇంటి వద్దే ఏడు రకాల పరీక్షలను నిర్వహించి హెల్త్ ప్రొఫైల్‌లో వార వివరాలను నమోదు చేసి, అవసరమైన వారికి కేస్ షీట్లను రూపొందించినట్లు తెలిపారు. కంటి పరీక్షలను కూడా నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా అందజేస్తామన్నారు. ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, నిర్ణిత సమయం కేటాయించి, వారికి వైద్యం అందిస్తున్నట్లు ఏపి గ్రీనింగ్ సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తెలిపారు. ప్రతీ శిబిరంలో ఇద ్దరు పిహెచ్‌సి వైద్యులతో పాటు మరో ఇద్ద ్దరు స్పెషలిస్టు వైద్యులు కూడా వచ్చి ఈ శిబిరాల్లో వైద్యాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. వైద్య శిబిరాల్లో ఇసిజితో సహా మొత్తం 14 రకాల పరీక్షలను నిర్వహించి, 105 రకాల మందులను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్‌ఒ డాక్టర్ ఎన్ సనత్ కుమారి, ఐసీడీఎస్ పిడీ డాక్టర్ కె.విజయలక్ష్మి, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణా అధికారి డాక్టర్ ఎన్.వసుంధర, డాక్టర్ ఆనంద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం: సామినేని

**జగ్గయ్యపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని చేపట్టి పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, తిరుమల తిరు పతి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండంలోని తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ముంగిటకు మెరుగైన వైద్యం తీసుకురావటం ప్రధాన లక్ష్యంగా, తన తండ్రి డాక్టర్ వైఎస్ఆర్ అందించిన స్పూర్తితో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్యనిపుణుల పర్యవేక్షణలో వైద్యప రీక్షలు నిర్వహిస్తూ, ఉచితంగా ఔషధాలు పంపిణీచేస్తు న్నట్లు ఉదయభాను అన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ శ్రీదుర్గామాత ఆలయ డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్లు కొలగాని రాము, నూకల సాంబ, గింజుపల్లి వెంకట్రామ య్య, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు, వైద్యాధికారులు షేక్ సైల, వి మోతిబాబు, సి సీతారామ్, బి రాజ్‌కుమార్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ ప్రతినిధులు ప్రభుత్వవిప్ ఉదయభానును కలుసుకుని ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో కెభరద్వాజ్, షేక్ కాలేశా, బోనం ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్స్ పంపిణీచేస్తున్న ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

**1100ల మందికి రాజన్న అన్నదానం:** దివంగత సిఎం డాక్టర్ వైఎస్ఆర్ ఆశయస్ఫూర్తితో జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద 65 రోజుల క్రితం ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుండగా గురువారం వెజ్‌బిర్యాణీ, ఆలూకూర్మా, గోంగూర చట్నీలతో ఉచిత భోజనం పంపిణీచేశారు. ప్రభుత్వవిప్ ఉదయభాను స్వయంగా పాల్గొని పేదలు, కార్మికులకు వడ్డించారు. బుధవారం చేపల కూరలు వడ్డించి పేదల క్షుద్బాధను తీర్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పిచ్చిచెట్ల తొలగింపు:** జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, పొదలు, అడ్డదిడ్డంగావున్న రాళ్ళను ప్రభుత్వవిప్ ఉదయభాను సొంత ఖర్చుతో జెసిబి ఏర్పాటుచేసి తొలగింపజేశారు. 600ల మంది విద్యార్థినులు ఈపాఠశాలలో చదువుతుండగా వారి సంక్షేమం కోసం గురువారం అప్పటికప్పుడే జెసిబిని ఏర్పాటుచేసి పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రం చేయించారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(b) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(c) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(d) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL5071594, 5089419. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5079488, 5094092. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5107730. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5108740, 5108803, 5114510. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5083287, 5083344, 5089898, 5089841, 5090691. (14-10-23): గాజువాక; P5N7GOL5106493. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5094477. (16-10-23) కంచర పాలెం జీఎల్; PI54GOL5071167, 5090638, 5090709. కాసీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5079173. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5082899. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5083729, 5083849. మధురవాడ జీఎల్; PI93GOL5090090. (17-10-23): మార్కాపూర్; PW03GOL5089939. నెల్లూర్; P468GOL5089575, 5094365. నెల్లూరు జిఐ; P19IGOL5072732, 5079427, 5091890, 5107088. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5105760, 5113519. పాత గాజువాక జీఎల్; PB47GOL5073875, 5072078, 5072344, 5072594, 5072403, 5106368, 5106060. (18-10-23) పెద్దవాల్తేర్ జీఎల్; PI56GOL5083126, 5113622. పెందుర్తి జీఎల్; PI92GOL5106893. పీలేరు కడప రోడ్ జీఎల్; P6U9GOL5079334. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5105459, 5105587, 5105245. (19-10-23) శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5084357, 5084242, 5084447, 5084716, 5084633, 5094607, 5094665, 5093916. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; P25WGOL5104818, 5105043. తణుకు; P6I4GOL5096546, 5096375, 5107239, 5107419, 5107632. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL5070067, 5091708. విజయవాడ అజిత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL5073376, 5073617, 5073754, 5090651, 5090748. (20-10-23) విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5114037, 5113660. VIZAG; P408GOL5084918, 5098864, 5107536. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5105562, 5106823, 5106745. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5075142, 5075461, 5075593, 5075896, 5075670, 5075323, 5083173, 5083331, 5082709, 5082847, 5083903, 5083701, 5088489, 5097792.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే. నదులు లేనిచోట వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తారు.

–నికిటా క్రుశ్చేవ్

# వ్యయం మూరెడు, వ్యర్థం బారెడు

శక్తికిమించిన సహాయంకానీ, సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయస్కరం కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వస్తుందనే విషయాన్ని విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువు అయింది. ఏదో ఒకటి రెండు సందర్భాల్లో అంటే అర్థంచేసుకోవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా నమ్మిన కాడికి అప్పుతెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికికానీ ఏదో ఒక నాటికి చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం ఆస్తులు కుదువ బెట్టుకోవడం, అమ్ముకోవడం అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిగణిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లే. దివాలా తీసిన వ్యక్తిని కానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్రాల పాలకులు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. కార్యక్రమాలకు హద్దూపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఒకనాడు మిగులు నిధులతో ఉన్న రాష్ట్రాలు ఎన్నో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీకే యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇక పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది. ఫలితంగా అదుపు లేకుండా ధరలు పెరిగిపోతున్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో చేస్తున్న వ్యయం ఎటు దారితీస్తుందోననే ఆందోళనలు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు కూడా ఇందుకు భిన్నంగా లేవు. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న లక్షలాది మంది నిరుపేద బడుగు, బలహీన వర్గాలకు చేయూత నివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. ఇందులో మరో వాదనకు తావేలేదు. ప్రజాస్వామ్య వాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరుమీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి జరుగుతున్న వేలాది కోట్ల రూపాయలు దేశవ్యాప్తంగా దోపిడీకి అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు అప్పుతెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడం ఎంతవరకు న్యాయమో పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారు. వెచ్చిస్తున్నారు. అసలు ఏ పద్దుకింత ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కోట్లాది మంది కుటుంబాలను ఆదుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలనే తీసుకున్నా గ్రామీణాభివృద్ధి శాఖ లెక్కల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య ఇరవైశాతానికి మించదని స్పష్టం చేస్తున్నారు. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కానీ నిరుపేదలకు ఇచ్చే తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖ దిగువనున్నవారి సంఖ్య ఎనభైశాతానికిపైగా ఉంటుంది. ఇంకా కార్డుల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. రెండూప్రభుత్వ విభాగాలే. ఒకదానికొకటి పొంతన ఉండదు. ఇందులో ఏది సత్యం, ఏది అసత్యం అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఎన్నివేల కోట్ల రూపాయలు యేటా దళారుల కైవసం అయిపోతున్నదో అంతుబట్టదు. బినామీ కార్డులు ఏరివేతకు గతంలో శ్రీకారం చుట్టారు. లక్షలాది బోగస్ కార్డులు బయటపడ్డాయి. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు, బియ్యం ఒకటేమిటి సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న దోపిడీ అంతా, ఇంతా కాదు. దళారుల పాత్ర గురించి ఇక్కడ ప్రస్తావించక తప్పదు. ఇదంతా అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అనర్హులను ఏరివేయలేని నిస్సహాయ పరిస్థితి. దళారులను అరికట్టలేని దౌర్భాగ్యపరిస్థితి. ఈ కార్యక్రమంలోనే కాదు దళారులు అన్ని కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అవుతున్నారు. వ్యవసాయరంగంలో అయితే చెప్పలేని పరిస్థితి. రైతులకు ఏమాత్రం గిట్టుబాటుకాపోయినా దళారులకు మాత్రం కల్పతరువుగా మారిపోతున్నది. లాభాల కోసం వ్యాపారులు వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వారు వ్యవహరిస్తే పెద్దగా తప్పుపట్టలేని పరిస్థితి. నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? అన్నింటికంటే ముఖ్యంగా దీన్ని పెంచి పోషిస్తున్న రాజకీయ నేతలను నిలదీయాలి. గతంలో పాలకులు వీరిని ప్రోత్సహించడంతో ఎన్నో పవిత్ర ఆశయాలతో ప్రవేశపెట్టిన పథకాలు నీరుగారిపోయాయి. ఆ లోటుపాట్లను సరిదిద్దుకొని ప్రజాసొమ్ము పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లోనూ దళారుల పాత్రను నిర్మూలించేందుకు రాజకీయాలకు అతీతంగా నేతలు అందరూ నడుం కడితేతప్ప మాటల్లోని సంక్షేమం చేతల్లోకి రాదు. ఆశించిన ఫలితాలు దక్కవు.

ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

## ప్రజావాక్కు



### అపరిష్కృతంగా కావేరి వివాదం

కావేరి నదీ జలాల పంపిణీపై సుదీర్ఘకాలంగా ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకల మధ్య వివాదం కొనసాగుతుంది. కావేరి బోర్డు తాజా ఆదేశాల కారణంగా ఈ వివాదం మరింత వేడెక్కింది. కావేరిజలాలు కర్ణాటకకుఎంతో అవసరం. ముఖ్యంగా బెంగళూరు నగరంలోని 1.4కోట్ల మంది తాగునీటి అవసరాలను తీర్చేది కావేరి నదిజలాలే. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంవల్ల కర్ణాటకవాటాను పెంచడానికి బదులు కోత విధించడం అన్యాయమని కన్నడ ప్రజల వాదన. కర్ణాటక ప్రభుత్వం కావేరినీటిని విడుదల చేయకపోతే తమిళనాడులోని డెల్టా ప్రాంతంలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతాయని తమిళనాడు రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఇరు రాష్ట్రాల నీటి యాజమాన్య బోర్డు నిర్ణయాలను ఇరువురూ వ్యతిరేకిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం లేదా?

–చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జవాన్ల సేవలు మరువరాదు

రాత్రనక,పగలనక ఎండనక,వాననక,చలి అనక అనుక్షణం భారతదేశం రక్షణకై అలుపెరుగని పోరాటం సల్పుతూ తుపాకి గుండ్లకు ఎదురొడ్డి కోట్లాదిమంది దేశ ప్రజానీకానికి శత్రువుల నీడ కూడా తాకకుండా చేస్తున్న మన వీర జవాన్ల త్యాగనిరతిని మనమెప్పుడు మరచిపోకూడదు. పెడచెవిన పెట్టకూడదు. ఒక విధంగా చెప్పాలంటే మన తల్లిదండ్రులతో సమానంగా మనవీర జవాన్లను ఆదరించాలి. శత్రు దేశాలతో జరిగే యుద్ధ రంగంలో కాలుమోపి, సమరభేరి మ్రోగించి తమపరాక్రమాన్ని, ప్రతాపాన్ని ప్రదర్శించేందుకు ఎల్లవేళలా ఉద్రిక్తులయ్యే మన వీరజవాన్ల తెగువ,అంచెలంచెల దేశభక్తికి ప్రతిఒక్కప్రజానీకం శిరస్సు వంచి శతకోటి నమస్కారాలు తెలియచేయాలి.

–బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### కబ్జాలను అరికట్టండి

గతకొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు. కబ్జా కారణంగా చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో ఈ కబ్జాల కారణంగా పైప్‌లైన్‌లు పగిలిపోయి నీరంతా బయటకు వస్తుంది. దీంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక అధికారులు సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలి.

–తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ప్రభుత్వం చొరవ చూపాలి

తెలంగాణ రాష్ట్రంలో టీచర్ల బదలీలు, ప్రమోషన్లు ప్రహసనంగా మారాయి.ఒకే రాష్ట్రంలో ఒకమల్టీజోన్‌లో ప్రమోషన్లు నిలిచిపోగా మరొక మల్టీజోన్‌లో జరుగుతున్నాయి. హైస్కూల్ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు రెండో మల్టీ జోన్‌లో 750 వరకు ఖాళీగా ఉన్నాయి. విద్యాశాఖలో ఇన్నిపోస్టులు ఏళ్లతరబడి ఖాళీగాఉంటే అనుకున్న ఫలితాలు ఎలాసాధ్యం అవుతాయి? ఎలిమెంటరీ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన ఎంఈవో వ్యవస్థ సరైన సర్వీస్ నిబంధనల కొరవడి రెండు దశాబ్దాలుగా ఇంచార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోవడంతో కొన్ని జిల్లాల్లో అసలు ఎంఈవోలు లేని పరిస్థితి ఏర్పడింది. పాఠశాల విద్య గాడిన పడాలంటే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టు స్టేను తొలగించి రెండో మల్టీజోన్‌లో నిలిచిపోయిన ప్రమోషన్‌ల ప్రక్రియను వెంటనే చేపట్టాలి.

–శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 164 మండలాల్లో ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానంలో నియామకం అయినారు. ఈ రెగ్యులరీ టీచర్స్‌కు హెల్త్‌కార్డులు, 010పద్దు కింద జీతాలు అందించాలి. కారుణ్య నియామకాలు అమలు చేయాలని సర్వీస్‌లో చనిపోయిన రెగ్యులర్ సిబ్బంది కుటుంబాలు కోరుతున్నాయి.

–బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

### అడవులను సంరక్షించుకోవాలి

ఆదివాసులు అడవుల్లో నివసిస్తుండడం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకోటూరిజం అనిచెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవుల ధ్వంసం కారణంగా జంతువుల మనుషుల నివాస ప్రాంతాల్లోకి వస్తున్నాయి. వీటివల్ల కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి. అడవులు అంతరించిపోకుండా చూసే బాధ్యత అందరిది.

– ఎన్.సీతారామయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశాన్ని ప్లాస్టిక్ రహితం చేయడం అవసరం

**ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి.అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపోతున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమైనట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా.బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి.క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి.**

మోటె చిరంజీవి

ప్లాస్టిక్ మన నిత్యజీవితంలో భాగమైపోయింది. బకెట్లు, డబ్బాలు, సంచులు ఇంకా ఇంట్లో ఏ మూల చూసినా ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి ఎక్కడ పడితే అక్కడ పడేయడం, వీటిని రీసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమే ఎదురవుతుందని పర్యావరణ హితులు భయపడుతున్నారు. ప్లాస్టిక్ అనే పదం ప్లాస్టికో అనే గ్రీకుపదం నుంచి పుట్టింది. దీనిని మొదటిసారి అలెగ్జాండర్ పార్క్స్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తయారు చేశాడు. దీనిని క్రూడాయిల్‌తో తయారు చేస్తారు. అంటే ముడి చమురు అన్నమాట. ప్రపంచవ్యాప్తంగా సుమారు వంద మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. ప్లాస్టిక్‌ను 1898లో కనిపెట్టినా, అది భారీస్థాయిలో ఉత్పత్తి చేయడం 1939లోనే సాధ్యమైంది. అప్పటి నుంచి ప్లాస్టిక్ మన జీవితాలను పూర్తిగా ఆవహించింది. ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ సామాగ్రితోపాటు అనేక ఇతర పనులకు ప్లాస్టిక్ వాడకం విస్తరించింది. ప్లాస్టిక్ చౌక, తేలిక,ఎలా కావాలంటే అలా వంగుతుంది. ప్లాస్టిక్ స్థానంలో మరో పదార్థాన్ని వినియోగించడం సులభం కాదు. ప్లాస్టిక్ వాడకం ఒక రకంగా ఆర్థికాభివృద్ధికి చిహ్నం. ప్లాస్టిక్ వాడకాన్ని పారిశ్రామిక దేశాల నుంచి అలవాటు చేసుకున్నాం. వాడి పారేయడానికి అనువుగా ఉంటుందని ప్లాస్టిక్ వాడుతున్నాం. ప్లాస్టిక్ కార్బన్, అధిక పరిమాణు ద్రవ్యరాశి కలిగిన ఇతర మూలకాల సింథటిక్ పాలిమర్‌లు. పాలిమర్‌లు మోనోమర్‌ల పొడవైన గొలుసులు, సున్నితంగా ఉంటాయి.ఘన వస్తువులుగా కూడా మార్చబడతాయి. ఇదిపెట్టెలు, ప్యాకేజింగ్, క్యారీ బ్యాగ్‌లు, స్విచ్‌లు, పాత్రలు, విద్యుత్ వైర్లు, ఫైర్ రెసిస్టెంట్ ఫాబ్రిక్ మొదలైన వాటిలో ఉపయోగించబడుతుంది. అనేక రకాల పాలిమర్‌లు ఉన్నప్పటికీ సాధారణంగా ప్లాస్టిక్‌లు తేలికగా బలంగా ఉంటాయి.ప్లాస్టిక్‌లు అచ్చువేయబడి, వెలికి తీయబడి, తారాగణం చేయబడి, అనంతమైన ఆకారాలు, చలన చిత్రాలు, వస్త్ర ఫైబర్‌లలోకి లాగబడవచ్చు. పూతలు, సీలాంట్లు, జిగురులలో కూడా ప్లాస్టిక్‌లు ఎక్కువ భాగం ఉంటాయి. ప్లాస్టిక్ అనేది ఒక పాలీమెరిక్ పదార్థం. అనగా అణువులు చాలా పెద్దవిగా ఉండే పదార్థం. తరచుగా అంతంలేని ఇంటర్‌కనెక్ట్ లింక్‌ల శ్రేణితో రూపొందించబడిన పొడవైన గొలుసులను పోలిఉంటుంది. రబ్బరు, పట్టువంటి సహజ పాలిమర్‌లు సమృద్ధిగా ఉన్నాయి. అయితే ప్రకృతి ప్లాస్టిక్‌లు పర్యావరణ కాలుష్యంలో చిక్కుకోలేదు. ఎందుకంటే అవి పర్యావరణంలో కొనసాగవు. అయితే నేడు సగటు వినియోగదారుడు సహజ క్షయం ప్రక్రియలను ఓడించడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడిన అన్నిరకాల ప్లాస్టిక్ పదార్థాలతో రోజువారీ సంప్రదింపులు జరుపుతాడు. ప్రధానంగా పెట్రోలియం నుండి ఉత్పన్నమైన పదార్థాలు దానిని అచ్చు వేయవచ్చు. తిప్పవచ్చు లేదా పూతగా వర్తించవచ్చు.సింథటిక్ ప్లాస్టిక్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీవ అధోకరణం చెందని, అవి సహజ వాతావరణంలో కొనసాగుతాయి.అంతేకాకుండా ఉత్పత్తి చేయబడిన మొత్తం ప్లాస్టిక్‌లలో దాదాపు 50 శాతం వాటా కలిగిన అనేక



తేలికైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, ప్యాకేజింగ్ మెటీరియల్‌లను ల్యాండ్‌ఫిల్‌లు, రీసైక్లింగ్ సెంటర్‌లు లేదా ఇన్‌సినరేటర్‌లకు తదుపరి తొలగింపు కోసం కంటైనర్‌లలో జమ చేయలేదు. ప్లాస్టిక్ వస్తువులను వాడిన తర్వాత వాటిని చేతకుప్పల్లో కుప్పలు వేయబడి, లేదా అనుకోకుండా గాలి వీచినప్పుడు, అవి వెంటనే పర్యావరణాన్ని కలుషితం చేయడం ప్రారంభిస్తాయి. నిజానికి ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌తో నిండిన ప్రకృతి దృశ్యాలు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సర్వసాధారణంగా మారాయి. ప్లాస్టిక్‌ను అక్రమంగా డంపింగ్ చేయడం, కంటైన్‌మెంట్ నిర్మాణాల పొంగిపొర్లడం కూడా ఒక పాత్రను పోషిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అధ్యయనాలు ఏ నిర్దిష్ట దేశం లేదా జనాభా సమూహాన్ని అత్యంత బాధ్యతాయుతంగా చూపించలేదు. అయినప్పటికీ జనాభా కేంద్రాలు అత్యధిక చెత్తను ఉత్పత్తి చేస్తాయి. ప్లాస్టిక్ కాలుష్యం కారణాలు ప్రభావాలు నిజంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. దేశంలోని 60నగరాలలో సరాసరి రోజుకు మనం 18వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడేస్తున్నాం. అందులో కేవలం 10వేలకు పైగా టన్నుల వరకు మాత్రమే తిరిగి రీసైక్లింగ్ చేస్తున్నాం. కాని 8వేల టన్నులపైగా ప్లాస్టిక్‌ను పూర్తిగా చెత్తరూపంలో వదిలిపెడుతున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేదా డిస్పోజబుల్ ప్లాస్టిక్ అనేది సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లో ప్లాస్టిక్ సంచులు, స్ట్రాస్, కాఫీ, టీ కలపడానికి ఉపయోగించే చిన్నముక్కలు. నీటి సీసాలు, ఆహారం, శీతలపానీయాలు చుట్టడానికి ఉపయోగించే ప్లాస్టిక్‌ఉన్నాయి. ప్రపంచం ప్రతి సంవత్సరం దాదాపు 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుందని అంచనా.వీటిలో సగం ఒకే ఉపయోగం కోసం వాడతారు.తమిళనాడు, తెలంగాణ,మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్ సింగ్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించాయి. ప్లాస్టిక్‌ల ఉత్పత్తిలో స్టెబిలైజర్‌లు లేదా కలరెంట్‌లుగా జోడించబడే సంభావ్య హానికరమైన రసాయనాల ఉపయోగం కూడా ఉంటుంది. వీటిలో చాలావరకు పర్యావరణ ప్రమాద అంచనాకు గురికాలేదు. మానవ ఆరోగ్యం పర్యావరణంపై వాటి ప్రభావం ప్రస్తుతం అనిశ్చితంగా ఉంది. అటువంటిదే ఒక ఉదాహరణ పివిసి తయారీలో ఉపయోగించే థాలేట్స్. పివిసి గతంలో చిన్న పిల్లల కోసం బొమ్మలలో ఉపయోగించబడింది. ఈ బొమ్మలను వాడినప్పుడు థాలేట్లు విడుదలవుతాయని ఆందోళనలు ఉన్నాయి. పర్యావరణంపై థాలేట్‌ల ప్రభావాల ప్రమాద అంచనా ప్రస్తుతం నిర్వహించబడుతోంది. అవి నేలమట్టం అయిన తర్వాత అవి విచ్ఛిన్నం కావడానికి చాలా సమయం పట్టవచ్చు. ఎక్కువ ప్లాస్టిక్ ఉత్పత్తులు ముఖ్యంగా ప్లాస్టిక్ ప్యాకేజింగ్, వాటిని కొను గోలు చేసిన వెంటనే పారవేయడం వలన నేలను, నీటిని, గాలిని కలుషితం చేస్తూ అత్యంత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి.అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపో తున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమై నట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా.బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి.క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి.ఇది ఒకవిధంగా ప్రమాదకర హెచ్చరికలాంటిది. కాబట్టి ప్రతిఒక్కరూ బాధ్యతగా ఆలోచించి తగినచర్యలు తీసుకొనిదేశాన్ని ప్లాస్టిక్‌రహిత దేశంగా చేయడమే లక్ష్యంకావాలి.ఆదిశగా ప్రయత్నం చేయాలి.●

# పాఠశాలల్లో అల్పాహార పథకం!

లకావత్ చిరంజీవి నాయక్

విద్యార్థులకు శారీరక, మానసిక ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారుబడులలో విద్యనభ్యసించే బాలబాలికలను ఆకలిబాధ నుంచి దూరం చేసేందుకు అక్టోబరులో అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయానికి విద్యార్థులు, తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 27,147 పాఠశాలల్లో మొత్తం 23 లక్షల మంది విద్యార్థులు ఈపథకం ద్వారాబ్రేక్‌ఫాస్ట్ చేయబోతున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతోపాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రభుత్వం అల్పాహారం పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచడం పిల్లలను సామాజిక సమభావనను పెంపొందించడం పోషకాహారం లోపానికి రక్తహీనతకు చెక్‌పెట్టడం మధ్యాహ్నభోజన పథకాన్ని విద్యార్థులలో ప్రోటీన్ లోపాన్ని నివారించుటకు, వారి ఎదుగుదలకు పోషక పదార్థాలు అందించుటకు వారానికిమూడు రోజులు గుడ్లు, మూడు రోజులుగా రాగిజావ అందిస్తున్నది. ప్రభుత్వబడులలో విద్యనభ్యసించే పిల్లల కుటుంబాల నేపథ్యాన్ని ఒక్కసారి పరిశీలిస్తే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబాలది. వారి తల్లిదండ్రులు దినసరి కూలీలు, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటారు. ఉదయాన్నే వ్యవసాయ, కూలీ పనులకు వెళ్లిపోతారు. అల్పాహారం తమ పిల్లలకు అందించే ఆర్థికస్తోమత వారికి అసలుకేఉండదు. అల్పాహారం తినకుండానే విద్యార్థులు బడికి వచ్చేస్తున్నారు. అందువలన ఆకలితో టీచర్లు బోధించే పాఠాల పట్ల వారికి ఏకాగ్రత ఉండటం లేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వ తరహాలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటువంటి చారిత్రక నిర్ణయంతో దేశంలో రెండవ తెలంగాణ రాష్ట్రంగా చరిత్రలోనే నిలిచిపోతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో అల్పాహారం ప్రతి రోజు ఉదయం 9.30నిమిషాలకు విద్యార్థులకు అందించను



న్నారు. సోమవారం గోధుమ ర్వ ఉప్మా, చట్నీ, మంగళవారం బియ్యం రవ్వ,చట్నీ, బుధవారం బొంబాయి రవ్వఉప్మా సాంబార్, గురువారం రవ్వపొంగల్, శుక్రవారం రవ్వకిచిడి, సాంబార్, శనివారం గోధుమ రవ్వకిచిడి, సాంబార్ ఇవే కాకుండా ఆ రక్తహీనతను నిరోధించే చిక్కి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెంచే ఆకుకూరలతో కూడిన పదార్థాలు చేరిస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వం బడులలో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకానికి అయ్యేఖర్చును తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుంది. ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల 1వ నుండి 5వ తరగతి విద్యార్థులకు 5:45 రూపాయలు. ప్రాథమికోన్నత పాఠశాలలో 6వ నుండి 8వ తరగతి విద్యార్థులకు 8:45 రూపాయలు, ఉన్నత పాఠశాల 9,10 తరగతి విద్యార్థులకు 10:67రూపాయల చొప్పునఖర్చు చేస్తున్నది. అదనంగా ఒకటి నుండి 8వ తరగతుల విద్యార్థులకు కోడిగుడ్ల ఖర్చును ప్రభుత్వమే అదనంగా 5:00 రూపాయలు చెల్లిస్తున్నది. ప్రస్తుత నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశం అంటుతున్న తరుణంలో ప్రభుత్వం ఏమేరకు ధరలు ఖర్చుచేస్తుందో అర్థం అవుతుంది. నిర్ణయం గొప్పది అయినా ఆచరణలో ఏ మేరకు అల్పాహారం పథకం సత్ఫలితాలు ఇస్తుందో వేచి చూడాలి. మధ్యాహ్నభోజన పథకం బిల్లులుచెల్లింపులు కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవం.ఈ నేపథ్యంలో అల్పాహారం పేరుతో మరో కొత్తపథకాన్ని ప్రవేశపెట్టడంతో వారికి పనిగంటలు, వంట సమయం పెరుగుతుంది. మధ్యాహ్నభోజన నిర్వహణ అల్పాహారం రాగిజావా పంపిణీ తదితర కార్యక్రమాలను ఉపాధ్యాయుల తలకుమించిన భారంగా మారే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నారు. బియ్యం పంపిణీ వాటిలెక్కలు బిల్లులు తదితర పనులకే సమయం వెచ్చించడంతో బోధన సజావుగా సాగడం లేదు. తెలంగాణలో 'మన ఊరు, మనబడి, మన బస్తీ–మనబడి పథకంద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు.విద్యాబోధనలో మార్పులు తెస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటుపుస్తకాలు, యూనిఫాం అందించడంతోపాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నభోజనంతోపాటు అల్పాహారం సౌకర్యంతో మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ●

# అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ



రామ కిష్టయ్య సంగనభట్ల

మానవ ప్రగతిని మెరుగుపడటానికి కారణం అవుతున్న సైన్స్ అండ్ టెక్నాలజీకి గుర్తుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ప్రపంచ అంతరిక్ష వారం ప్రతి సంవత్సరం అక్టోబరు 4వ తేదీ నుండి అక్టోబరు 10వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించబడుతుంది. 1957 అక్టోబరు 4న స్పుట్నిక్ 1 అనే తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని ప్రారంభించి అంతరిక్ష అన్వేషణకు శ్రీకారం చుట్టగా, 1967 అక్టోబరు 10 చంద్రునితోసహా ఇతర ఖగోళ ప్రాంతాలలో అన్వేషణ వివిధ దేశాల కార్యకలాపాల నిబంధనలపై సంతకం చేయబడింది. అక్టోబరు 4,అక్టోబరు 10 తేదీలు ప్రపంచ అంతరిక్ష చరిత్రలోచారిత్రక సంఘటనలకు గుర్తుగా 1999, డిసెంబరు 6న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ఆ రెండురోజుల మధ్య ఉన్న వారాన్ని అంతరిక్ష వారంగా ప్రకటించబడింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వార్షిక అంతరిక్ష కార్యక్రమం.విక్రం సారాభాయ్‌ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుట్నిక్‌ను ప్రయోగించినప్పుడు శాటిలైట్ అవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962,భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీబాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు. కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయం చేయడం మొదలుపెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తిస్థాయి రాకెట్‌లను తయారుచేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమేకాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన అవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉపగ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన 'ఆర్యభట్ట' పేరు పెట్టారు. భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయవంతంగా ప్రయోగించారు.ఇన్‌శాట్ లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ అనేది సమాచారం,వాతావరణం, ప్రసారాలు మొదలైన బహుళ ప్రయోజనాలకోసం ఇస్రో తయారుచేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలైన ఇన్‌శాట్, ఆసియా,పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశంలోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్ణాటకలోని హస్సన్, భోపాల్‌ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంత



రిక్ష పరిశోధనల్లో మనదేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెడతారని ప్రశ్నించేవారికి దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళ్‌యాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే. ఖర్చుపెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్‌లో ప్రతిష్టాత్మక ప్రయోగ కేంద్రాలున్నాయి. కేరళలో తిరువనంతపురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగకేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రంగా ఉన్న తుంబానెమ్మదిగా రాకెట్లకుఅవసరమైన ప్రొపెల్లర్లు,ఇంజన్లు తయారు చేసి అమర్చగలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారైంది.భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువైన ప్రదేశమైన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్లూరుపేట దగ్గర ఉంది. ఈఅంత రిక్ష కేంద్రం పేరు 'సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం' దీనినే 'షార్' అనికూడాపిలుస్తారు. ఇది భారతదేశంలోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడ నుండి ఎన్నో పి.ఎస్.ఎల్.వి, జి.ఎస్.ఎల్.వి ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి.ఈ రెండింటివల్ల ప్రతి యేడాది ఆరుశాటిలైట్లను ప్రయోగించే వీలుఉంది. బలేశ్వర్ ఒడిశాలోఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా,దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచ్‌ప్యాడు ఆపరేషన్‌ను,2008లో చంద్రయాన్, 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలిపరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, అప్పటికి ఇది ఇస్రోరికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104ఉపగ్రహాల ప్రయోగం ఇది ప్రపంచ రికార్డు. 2017 జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయవంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధిచేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అతరిక్ష రంగసంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగ ళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన,అభివృద్ధి సౌకర్యాలు కలిగిఉంది. ఇస్రో భారతప్రభుత్వపు అంతరిక్షశాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధానమంత్రి,అంతరిక్ష కమిషన్ ఆధీనంలో ఉంటుంది. ఇస్రో కిందవిభా గాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాలలోకి ప్రైవేట్‌రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేలక్ష్యంతో ప్రధానమంత్రి అధ్యక్షతన సమావేశమైన కేంద్రకేబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంత రిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకునే సామర్థ్యం మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరితగతిన అభివృద్ధి చెందటమే కాకుండా అంత రిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలకపాత్ర పోషించేందుకు వీలవుతుంది. ●

05-10Pg5 exHMNWJQE:Layout 1 1/1/02 6:27 AM Page 1



# ఆయన చాలా తెలివైన వ్యక్తి ప్రధాని మోడీకి పుతిన్ ప్రశంసలు



**మాస్కో, అక్టోబరు 5:** ప్రధాని మోడీపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. మోడీ చాలా తెలివైన వ్యక్తి అని అభినందించారు. ఈస్టర్న్ ఎకనామిక్ ఫోర్‌లో పాల్గొన్న పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ సాధించిన విజయాల గురించి ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించారు. దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు 2014లో భారత ప్రధాని ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా'ను పుతిన్ మెచ్చుకొన్నారు. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడంలో భారత్ అనుసరిస్తున్న విధానం నుంచి రష్యా ఎంతో నేర్చుకోవాలన్నారు.' ప్రధాని నరేంద్ర మోడీతో నాకు చాలా మంచి రాజకీయ సంబంధాలున్నాయి. ఆయన తెలివైన వ్యక్తి. మోడీ నాయత్వంలో భారత్ గొప్ప ప్రగతిని సాధిస్తోంది. ఇదే అజెండాతో భారత్–రష్యా కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించేందుకు భారత్ వంటి మిత్ర దేశాలు అనుసరిస్తున్న విధానాలను రష్యా కూడా అనుసరించాలనుకుంటోంది' అని పుతిన్ తెలిపారు. జి20 సదస్సులో భాగంగా ఢిల్లీ డిక్లరేషన్‌ను రష్యా ఓ కీలక మైలురాయిగా అభివర్ణించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో రష్యా గురించి ప్రస్తావించకుండా శాంతి అంశాన్ని భారత్ నొక్కి చెప్పడం వంటి చర్యలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయి.

# భయంతో పనిచేస్తున్నాం



## సిజెఐకి మీడియా సంస్థల లేఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** దేశంలోని దర్యాప్తు సంస్థలు జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని కోరుతూ 15 మీడియా సంస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కే లేఖ రాశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా వారు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటుందని పాత్రికేయ సంస్థలు దీనిలో పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పనిచేసే 46 మంది ఉద్యోగుల ఇళ్లలో ఢిల్లీ పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ, తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా వివిధ మీడియా సంస్థలు ఆరోపించాయి. 'దేశంలో చాలా మంది పాత్రికేయులు ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం అంగీకరించడం లేదు. వారిని కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. పాత్రికేయులు చట్టానికి అతీతులు కారు. అలా ఉండాలని మేము కోరుకోవడం లేదు. కానీ పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం' అని సిజెఐకి రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.



# బైడెన్ శునకానికి.. వైట్‌హౌస్ బై బై!

**వాషింగ్టన్, అక్టోబరు 5:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పెంపుడు శునకం 'కమాండర్' వైట్‌హౌస్‌లో భద్రతా సిబ్బందిపై వరుస దాడులతో బెంబేలెత్తించిన విషయం విదితమే. జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన ఈ శునకం ఇటీవలే మరో అధికారిని కరిచి, వార్తల్లో నిలిచింది. ఇది 11వ సారి కావడం విశేషం. ఈ క్రమంలోనే దాన్ని తాజాగా శ్వేతసౌధం నుంచి వేరే చోటికి తరలించినట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్ ప్రతినిధతి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. ప్రస్తుతం దాన్ని గుర్తుతెలియని ప్రదేశానికి తరలించినట్లు చెప్పారు.' వైట్‌హౌస్‌లో విధులు నిర్వహించి సిబ్బంది భద్రత విషయంలో అమెరికా అధ్యక్షుడు, ప్రథమ మహిళ చాలా శ్రద్ధ వహిస్తారు' అని జోబైడెన్ సతీమణి జిల్ బైడెన్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ ఎలిజబెత్ అలెగ్జాండర్ తెలిపారు. కమాండర్ విషయంలో అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చూపించిన సహనం, అందించిన మద్దతు విషయంలో కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కమాండర్ ప్రస్తుతం వైట్‌హౌస్ క్యాంపస్‌లో లేదన్నారు. అయితే ఆ శునకాన్ని ఎక్కడికి పంపించేశారు? శాశ్వతంగా తరలించారా? తదితర వివరాలు తెలియరాలేదు. కమాండర్ చివరిసారిగా సెప్టెంబరు 30న వైట్‌హౌస్‌లో కనిపించింది. 2021లో జో బైడెన్ దాన్ని వైట్‌హౌస్‌కు తీసుకొచ్చారు. ఇది 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు మధ్య కనీసం 11 సార్లు సీక్రెట్ సర్వీస్ అధికారులను కరిచింది. వాస్తవానికి ఈ సంఖ్య ఎక్కువే ఉంటుందని పేర్కొన్నాయి. అంతకుముందు మేజర్ అనే శునకం బైడెన్ వద్ద ఉండేది. అది కొంత మంది సీక్రెట్ సర్వీస్ అధికారుల్ని, శ్వేతసౌధం సిబ్బందిని కరుస్తుండడంతో డెలావర్‌లోని తన మిత్రుల వద్దకు ఆయన పంపించేశారు.

# రూ.100 లంచం తీసుకుంటూ దొరికిన ప్రభుత్వ అధికారి

## 16 యేళ్ల తర్వాత తీర్పు ఇచ్చిన హైకోర్టు!

**ముంబయి, అక్టోబరు5:** లంచం తీసుకోవడం చట్టరీత్యా నేరం. లంచాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు అవినీతి నిరోధక సంస్థలను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ప్రభుత్వ అధికారులు డబ్బులు తీసుకోకుండా చర్యలు తీసుకుంటారు. అయితే ఓ వ్యక్తి వద్ద ఓ ప్రభుత్వ అధికారి రూ.100 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే కేసు నమోదు చేసిన యాంటీ కరెప్షన్ బ్యూరో ఎసిబి స్పెషల్ కోర్టులో ప్రవేశపెట్టింది. అయితే ఈ కేసులో విచారణ జరిపిన కోర్టు నిందితుడిని నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ప్రకటించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లగా 16 ఏళ్ల తర్వాత కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 2007లో చోటు చేసుకున్న అవినీతి సంఘటనకు సంబంధించి తాజాగా బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ వ్యక్తి నుంచి ఒక ప్రభుత్వ వైద్య అధికారి రూ.100 లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన ఘటనలో నిందితుడిని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 2007లో లంచంగా రూ.100 తీసుకోవడం చాలా చిన్న విషయమని, ప్రభుత్వ వైద్య అధికారిని నిర్దోషిగా విడుదల చేస్తూ కీలక తీర్పు చెప్పింది. గతంలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన జస్టిస్ జితేంద్ర జైన్‌తో కూడిన సింగిల్ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. ఈ తీర్పు సందర్భంగా 16 ఏళ్ల తర్వాత కింది కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేయడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర పుణె జిల్లాలోని పౌడ్ గ్రామంలో ఉన్న గ్రామీణ ఆసుపత్రిలో వైద్యాధికారిగా డాక్టర్ అనిల్ షిండే పనిచేసేవారు. అదే గ్రామానికి చెందిన ఎల్టీ పింగళే అనే వ్యక్తి తన మేనల్లుడు చేసిన గాయాలను ధృవీకరించడానికి డాక్టర్ సర్టిఫికెట్ కోసం డాక్టర్ అనిల్ షిండే దగ్గరికి వెళ్లాడు. అయితే ఆ సర్టిఫికెట్ఇచ్చేందుకు డాక్టర్ అనిల్ షిండే రూ.100 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఎల్టీ పింగళే ఆరోపించాడు. అయితే ఈ విషయంపై ఎసిబి అధికారులకు ఎల్టీ పింగళే ఫిర్యాదు చేయగా డాక్టర్ అనిల్ షిండే డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2012లో డాక్టర్ అనిల్ షిండేను నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ఇచ్చింది. అయితే ఈ కేసులో ఎలాంటి మెరిట్ లేదని తేల్చిన బాంబే హైకోర్టు నిందితుడిగా ఉన్న డాక్టర్ అనిల్ షిండే నిర్దోషి అని తేల్చింది. దీంతో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్ధిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ ఘటన 2007లో జరిగితే ట్రయల్ కోర్టు 2012లో తీర్పు వెలువరించింది. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత 2023లో తీర్పును సవాల్ చేయడాన్ని బాంబే హైకోర్టు తప్పు పట్టింది. ఈ సందర్భంగా అవినీతి నిరోధక చట్టంలోని కొన్ని నిబంధనలను కోర్టు గుర్తు చేసింది. సంతృప్తి కోసం ఇచ్చిన లంచం చిన్నదైతే సదరు ప్రభుత్వ అధికారిని అవినీతిపరుడిగా భావించడానికి కోర్టు నిరాకరించవచ్చని తెలిపింది.

# సిక్కింలో కొనసాగుతున్న వరదలు

## 14 మంది మృతి, 100 మందికిపైగా అదృశ్యం



**గ్యాంగ్‌టక్, అక్టోబరు 5:** సిక్కింలో క్లౌడ్ బరస్ట్ వల్ల భారీ విధ్వంసం సంభవించింది. సౌత్‌లొనాక్ సరస్సుకి వరదలు పోటెత్తడంతో తీస్తా నది నీటి మట్టం పెరిగింది. దీంతో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. అయితే భారీ వర్షాలు కురిస్తే లొనాక్ సరస్సు ప్రమాదకరంగా మారుతుందని గతంలోనే ఓ నివేదిక వెల్లడించింది. జియోమార్ఫాలజీ జర్నల్ 2021లో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం ఆ సరస్సుపై భారీ వర్షాలు కురిస్తే తీర ప్రాంత ప్రజలకు పెను ముప్పు పొంచి ఉంటుంది. అక్టోబర్ 3,4 దక్షిణ లొనాక్ సరస్సుపై భారీ వర్షం కురిసింది. దీంతో తీర ప్రాంతంలోవరదలు సంభవించాయి. వరదల ధాటికి 14 మంది మరణించారు. 22 మంది సైనిక సిబ్బందితో సహా 102 మంది గల్లంతయ్యారు. ఈ ఘటన సిక్కింలో అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు అయిన చుంగ్తాంగ్ డ్యామ్‌కు డ్యామేజ్ చేసింది.

వరదల ప్రభావం పొరుగునే ఉన్న వెస్ట్ బెంగాల్ రాష్ట్రాన్ని తాకింది. తీస్తా నదికి దిగువనున్న ప్రాంతాలకు భారీగా వరద వచ్చి చేరింది.

బెంగాల్‌లోని కాళింపాంగ్ జిల్లా తీస్తా బజార్‌లో ఇళ్లలోకి వరదల నీరు చేరింది. కొన్ని ఇళ్లు కొట్టుకుపోగా మరికొన్ని ఇళ్లల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి. సిక్కింలో మొత్తంగా 11 వంతెనలు కొట్టుకుపోయియి. వేలాదిగా నిరాశ్రయులయ్యారు. దీంతో ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసింది.

# గ్రేటర్ నోయిడాలోఘోరం.. ఉపాధ్యా యురాలిపై అత్యాచారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఉపాధ్యాయురాలిపై పాఠశాల యజమాని అత్యాచారానికి పాల్పడిన ఘటన గ్రేటర్ నోయిడా పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకరి వెళితే గ్రేటర్ నోయిడా పరిధిలోని సెక్టార్ సిగ్మా–2లో ఓ మహిళ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తుంది. ఈ క్రమంలో ఆమెపై పాఠశాల యజమాని కన్నేశాడు. దీంతో ఓ రోజు పని ఉందంటూ సదరు వ్యక్తి ఉపాధ్యాయురాలిని పాఠశాలకు పిలిపించాడు. ఒంటరిగా ఉన్న తనపై ఆ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే ఇటీవలే ఆ ఉపాధ్యాయురాలు తనకు జరిగిన అన్యాయాన్ని తన భర్తకు తెలిపింది. దీంతో భార్యభర్తలు ఇద్దరూ పోలీసులను ఆశ్రయించారు. విచారణలో భాగంగా స్కూల్ యజమానిని తనను అత్యాచారం చేశాడని, ఆ తతంగాన్ని వీడియో రూపంలో రికార్డ్ చేశాడని ఆరోపించింది. అలా చాలా సార్లు ఆ విడియోను చూపించి తనను బ్లాక్‌మెయిల్ చేసి తనపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులకు వెల్లడించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిపై ఐసిసి 376, 507 సెక్షన్ల కింద సెప్టెంబరు 29న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు సెక్టార్ బీటా–2 పోలీసులు నిందితుడిని మంగళవారం చుహద్‌పూర్ అండర్‌పాస్ సమీపంలో అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని స్థానిక కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# మణిపూర్‌లో మళ్లీ హింస.. ఇళ్లు తగులబెట్టిన దుండగులు



**ఇంఫాల్, అక్టోబరు 5:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చల్లారడంలేదు. నిత్యం ఏదో ఓ ప్రాంతంలో నిరసనకారులు ఆందోళనలు చేస్తున్నారు. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. తాజాగా రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో గుర్తుతెలియని దుండగులు ఇళ్లకు నిప్పు పెట్టారు. బుధవారం రాత్రి 10 గంటలకు ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇంఫాల్ పశ్చిమ జిల్లా పట్సోయి పోలీసు పరిధి న్యూ కెయిథెల్ మన్బిలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఆ తర్వాత రెండు ఇళ్లకు నిప్పు పెట్టి అక్కడి నుంచి పారిపోయారు. భద్రతా బలగాలు మంటలను అదుపులోకి తెచ్చారు. మణిపూర్‌లో కుకేయి, మైతేయి తెగల మధ్య రిజర్వేషన్ అంశంలో చెలరేగిన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. ఇరు వర్గాలు ఘర్షణలతో రాష్ట్రం అట్టుడుకింది. తర్వాత జరిగిన హింసాత్మక ఘర్షణల్లో 175 మంది మృత్యువాత పడ్డారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. అదే సమయంలో ఓ వర్గం మహిళలపై లైంగిక దాడులు జరిగిన విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విడియోలు దేశ ప్రజల్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. హింసను ఆపడంలో విఫలం అవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు మందలించింది.

# ఇరాన్ అక్రమ ఆయుధాలు ఉక్రెయిన్‌కు అమెరికా కీలక నిర్ణయం



అనకాపల్లిజిల్లా పాయకరావుపేట తెలుగుదేశం పార్టీలో చిత్రవిచిత్ర సంఘటనలు చోటుచేసు కుంటున్నాయి. ఇటీవల కొన్నినెలల క్రితం సస్పెండ్ అయిన నేతలు పసుపు కండువాలు తీసి ప్రక్కన పెట్టకుండా మాజీఎమ్మెల్యే అనిత ఇచ్చిన తప్పుడు సలహాతో పార్టీఅధ్యక్షులు అచ్చెంనాయుడు తమల్ని సస్పెండ్‌చేసారని సస్పెండ్ నేతలు భావించారు. ఈనేఫధ్యంలో సస్పెండ్‌నేతలైన గొర్రెలరాజబాబు, మజ్జూరినారాయణ రావులు పార్టీఅధ్యక్షులు ఆదేశాలు ఖాతరు చేస్తూ పాయకరావుపేటలో సస్పెండ్‌నేతలకు సఫోర్టుగా ఒక వర్గాన్ని తయారుచేసుకుంటున్నారు. సస్పెండ్ అయిన టిడిపి నేతలు పార్టీనుంచి బయటకు పోవచ్చు. పార్టీయే వారిని వదిలేసినప్పుడు పార్టీకి సేవచేయాల్సిన పని వారికి ఏముంటుంది. అయినా ఈసస్పెండ్‌నేతలు టిడిపి కండువాలు కప్పుకుంటూ అందరూ చెప్పుకుంటున్న విషయమే. ఇటీవల ఈసస్పెండ్ నేతలు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా తమస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. క్రమశిక్షణకలిగిన తెలుగుదేశం పార్టీలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం అందరూ విచిత్రంగా చూస్తున్నారు. మరి సస్పెండైన నేతలు కండువాలు కప్పుకుని ఇలా వ్యవహరిస్తే కండువాలు కప్పుకున్న నేతలపై మిమ్మల్ని సస్పెండ్ చేసిన తరువాత తెలుగుదేశం కండువాలు ఎందుకు కప్పుకుంటున్నారనివారిని ప్రశ్నించి తెలుగుదేశం పార్టీనాయకులు రకరకాల చర్యలు తీసుకోవచ్చు. అయినా వారిమీద ఎలాంటిచర్యలు తీసుకోవడంలేదు. అంటేవారికి జిల్లా స్థాయిలో ఒక పెద్దనాయకుడు అండ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా విశాఖపట్నంలోని మాజీమంత్రి గంటాశ్రీనివాసరావుకు ఈసస్పెండ్‌నేతల వర్గం ఎప్పటి కప్పుడు టచ్‌లో ఉంటున్నట్లు తెలిసింది. తెలుగుదేశంపార్టీలో చోటుచేసుకుంటున్న సంఘటనలపై ప్రభాతవార్తలో కథనాలు వస్తున్న విషయం తెలిసిందే. సస్పెండ్ అయ్యి కండువాలు కప్పుకుని తిరుగుతున్న నేతలపై క్రమశిక్షణ పరంగా జరుగుతున్న సంఘటనలపై వార్తాకథనాలు వ్రాస్తున్న ప్రభాతవార్తకు కొంతమంది టిడిపినాయకులు సలహాలు ఇచ్చేముందు మీరుసస్పెండ్‌చేసిన నేతలుమీముందే కండువాలు కప్పుకుని జై తెలుగుదేశం అంటే ఇలాంటి సస్పెండ్ నేతలపై క్రమశిక్షణ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించండి. పార్టీఅధ్యక్షులు సస్పెండ్ ఆదేశాలు లెక్కచేయకుండా పసుపుకండువాలు కప్పుకుని తిరుగుతున్న సస్పెండ్ నేతలపై మళ్ళీ తెలుగుదేశంపార్టీ తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చు. మరిచర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకడుగు వేస్తుందో వారికే తెలియాలి. ఏదిఏమైనా మాజీఎమ్మెల్యే అనితకు వ్యతిరేక వర్గంగా పేరుపొందిన సస్పెండ్ నేతలు చంద్రబాబునాయుడుకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం చర్చాంశనీయమైంది. ఇది ఇలా ఉండగా మాజీవైఎస్ఎంపిపీ గొర్రెలరాజబాబు, భవననిర్మాణతా పీమేస్త్రిలకార్మికసంఘం అధ్యక్షులు మజ్జూరినారాయణరావులు చంద్రబాబునాయుడుకు మద్దతుగా నిరాహారదీక్ష చేయగా దీక్షచేసినవారు పార్టీనుండి సస్పెండ్ అయిన నేతలు అని తెలిసినప్పటికీ మాజీఎమ్మెల్యేఅనితతో పాటు ఉంటున్న యాళ్ళవరహాలబాబు, బత్తినఅచ్చిరాజు, వీసంమహేష్, వివిరమణ వీరంతా దీక్షాశిబిరంనకు వచ్చి వారికి సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షవిరమింపచేయడం మాజీఎమ్మెల్యే అనితకు విధేయులుగా ఉంటున్న కొంతమంది టిడిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిసింది. కాగా గురువారం నక్కపల్లి వచ్చిన మాజీమంత్రి గంటాశ్రీనివాసరావును సస్పెండ్ నేతల వర్గం కలిసింది. రెండురోజుల్లో సస్పెండ్ నాయకులను విశాఖకు రమ్మని అక్కడ అన్నివిషయాలు మాట్లాడుకుందామని గంటా చెప్పినట్లు భోగట్టా.

## రైతుబరోసా కేంద్రాలు ఏర్పాటు రైతు ఎంతో మేలు

మాకవరపాలెం అక్టోబరు 5 ప్రభాతవార్త





వ్యవసాయానికి అవసరమైన సాంకేతిక పరమైన సలహాలతోపాటు రైతుకు పంటలకు అవసరమైన అన్ని పోత్సాహం రైతుబోరాసా కేంద్రం నుంచే పొందవచ్చు నని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. ఈమేరకు గురువారం కొండలఅగ్రహారంలో రైతుబరోసా నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ అధ్యక్షతన ఎంపిపి రుత్తల సత్యన్నారాయణతో కలిపి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహాయంచేసి రైతును అన్ని విధాలుగా అదుకోవాలన్నదే ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. దీనిలో భాగంగా రైతుకి అందుబాటు రైతుబరోసా కేంద్రాలు ఏర్పాటుద్వారా పంటలకు సరసమైన ధరలకు ఎరువులు పురుగుమందు అందజేయడం జరుగుతుం దన్నారు. కేంద్రం పరిదిలో పంటలో వచ్చే చీడపీడలను గుర్తించి రైతుకు పంటనష్టం కలుగకుంగా అందుబాటులో ఉండే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన రీతిలో సలహాలు సూచనలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు తు.చ తప్పకుండా బరోసా కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేసారు. కార్యక్రమంలో మండల సచివాయల యాల కన్వినర్ చిటికిల రమణ కొండలఅగ్రహారం సచివాలయ కన్వినర్ పోలిరెడ్డి రమణ వైసిపి మండల అధ్యక్షులు రుత్తలశ్రీనివాసు మండలయూత్ అధ్యక్షులు పిల్లాశ్రీను పెట్లబద్రాచలం వైసిపి నాయకులు కన్నూరినాయుడు(బంకునాయుడు) బొడ్డుగోవిందరావు కృష్ణంరాజు(జెకె) వ్యవసాయాధికారి చిరంజీవి

## ప్రతీ ఒక్కరికి సంపూర్ణ అరోగ్యద్యేయమే జగనన్నసురక్ష

మాకవరపాలెం అక్టోబరు 5 ప్రభాతవార్త



కుటుంబంలోని ప్రతీ ఒక్కరు సంపూర్ణ అరోగ్యవంతు లుగా ఉండాలన్నదే ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని కొండల అగ్రహారంలో జగనన్న అరోగ్యసురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే అరోగ్యసురక్షలో ప్రజలు అందుతున్న వైద్యసేవలుపై అరా తీసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాటా్లడుతూ రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఉచితంగా నేరుగా వైద్యం అందాలన్న ధృక్పధంతో ముఖ్యమ ంత్రి జగన్నఅరోగ్యసురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామసచివాలయ పరిదిలో జరిగే అరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని అయన పిలుపు నిచ్చారు. మండల సచివాలయం కన్వినర్ వైసిపి నాయకులు చిటికిల రమణ కొండలఅగ్రహారం సచివాలయ కన్వినర్ పోలిరెడ్డి రమణ స్థానిక సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ సారధ్యంలో జరిగిన అరోగ్యసురక్ష కార్యక్రమానికి విశేషమైన స్పంధన వచ్చింది. కార్యక్రమంలో స్థానిక వైధ్యులు శ్రీవిధ్య, సీతామహలక్ష్మి తన సిబ్బందితో వైద్యసేవలు అందజేయగా అర్ధోపెడిక్ జనరల మెడిసిన్ సంబందించి ప్రత్యేక వైద్యనిపుణలు పాల్గొని రోగ్యులకు పరీక్షలు నిర్వహించగా వారికి ప్రత్యేక కౌంటర్లు వద్ద ఉచితంగా మందులు అందజేసారు. మండల విధ్యాశాఖ అధికారి మూర్తి శిభిరానికి వచ్చిన వారికి వివిద అరోగ్యసమస్యలు రాకుండా ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన ఫౌష్టికాహారం తయారుచేసే విధానంపై శిభిరానికి వచ్చిన వారి అవగాహన కల్పించారు. అందుపాటు ఉండే చిరుధాన్యాలు పిండిపదార్థాలతో అరోగ్యకరమైన ఫౌష్టికాహారం తయారుచేసి స్టాల్స్ లో ప్రదర్శించి చూపించారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండలవైసిపి అధ్యక్షులు రుత్తలవాసు వైసిపిజిల్లా కార్యదర్శి బొడ్డుగోవిందరావు పెట్లబ్రదాచలం మండలయూత్ అధ్యక్షులు పిల్లాశ్రీను కన్నూరినాయుడు (బంకునాయుడు) గొంతినహరిబాబు జెప్పన కృష్ణంరాజు(జెకె) వెలగారమణ బోడ్డేటి వెంకటరమణ

## చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ మాదిగ పోరాట సమితి దీక్ష

### -ఎస్సీ ఎస్టీ వర్గాలను దగా చేసింది వైకాపా ప్రభుత్వమే

### -మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త

స్కిల్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాదిగ పోరాట సమితి ఆధ్వర్యంలో 12గం. దీక్ష చేపట్టారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గాజువాక కూడలిలో మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆద్వర్యంలో జరుగుతున్న దీక్షకు మాదిగ పోరాట సమితి ప్రతినిధులు సంఘీభావం తెలిపి 12గం. దీక్షలో పాల్గొన్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ లను దగా చేయడమే కాకుండా, అనేక మంది ప్రముఖులు చనిపోవడానికి కారణం జగన్ ప్రభుత్వమే అని విమర్శించారు. అన్ని వర్గాలు వైకాపా ప్రభుత్వ విధానాలను తప్పు పడుతున్నాయని,అవి వారు పట్టించుకోకపోతే వారు తీసుకున్న గోతులో వారే పడతారని అన్నారు. చంద్రబాబుపై ఎన్ని కుట్రలు చేసిన, అవి అబద్ధం అని తేటతెల్లం అవడం ఖాయం అని అన్నారు. ఈ దీక్షా శిభిరంలో మాజీ కార్పో రేటర్ కొట్రా కన్నారావు, జిల్లా పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జాన్, కాకరరమణ, టేకేటి అప్పారావు, గుమ్మడి కళ్యాణ్, మొలకపల్లి పెంటయ్య, చెరుకూరు నాగేశ్వరావు, కల్లేపల్లి శ్రీనివాస్, తమరి శివప్రసాద్, బాలునాయుడు, మహిళా నాయకులు స్వర్ణపూడి రాంబాయి. కె.భవాని, పోలవరం జ్యోతి, గంధం శ్రీనివాసావు, ప్రసాదుల శ్రీనివాస్, పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం అమానుషం

ములగాడ, అక్టోబర్ 5, ప్రభాతవార్త



స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తెదేపా అధ్యక్షు డు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అమానుషం అని విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు అన్నారు. గురువారం విశాఖ పశ్చిమ నియోజ కవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 60వ వార్డు రెండు గుళ్ళ కూడలిలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసనకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు పూర్తిగా రాజకీయ కుట్ర అని విమర్శించారు. చివరకు న్యాయమే గెలుస్తుందని, తప్పకుండా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటపడతారని అన్నారు. రానున్న ఎన్నికలలో జగన్ ప్రభుత్వానికి ఓటుతో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, రానున్నది తెదేపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాతా శ్రీను, కోలాట శంకర్, సీతారాం, త్రినాధ్‌కుమార్, మహిళా నాయకురాలు లాలం లావణ్య, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం

గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర వైసిపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి గురువారం విశాఖ విమానా శ్రయం నకు చేరుకున్నారు. ఆయనకు వైకాపా శ్రేణు లు ఘనంగా స్వాగతం పలికారు. మీడియాతో మాట్లాడిన అనంతరం రోడ్డు మార్గంలో నగరంలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. సుబ్బారెడ్డికి స్వాగతం పలికిన వారిలో గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావులతో పాటు గాజువాక నియోజకవర్గంనకు చెందిన పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు మనస్తాపానికి గురై అభిమాని మృతి

రాజవొమ్మంగి, అక్టోబరు 5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామానికి చెందిన గురుజు లక్ష్మి అనే టిడిపి అభిమాని చంద్రబాబు నాయుడు అరెస్టుకు మనస్తాపానికి గురై బ్రోయిన్ స్ట్రోక్‌తో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ గురువారం మరణిం చినట్లు బందువు గణజాల తాతారావు ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూగోజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాద్యక్షులు, మాజీ సొసైటీ అద్యక్షులు స్వర్గీయ గురుజు కాసులు భార్య లక్ష్మికి ఇరువురు కుమారులు ఉన్నారు. వారిలో రెండో అబ్బాయి ప్రతాప్ టిడిపి మండల కోఆప్షన్ సభ్యులుగా 2014సం.లో పనిచేసారు. చంద్రబాబు అరెస్టు వార్తను చూస్తూ లక్ష్మికి బిపి పెరగటంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యపరీక్షలను చేసిన వైద్యులు బ్రెయిన్ స్టోక్ అని చెప్పి ఆపురేషన్ చేసినా మరణం వెంటాడింది. పలువురు లక్ష్మి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులను అర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. అంత్యక్రియలు జడ్డంగిలో జరిగాయి.

## సామాన్యుల చెంతకే కార్పోరేట్ వైద్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

### సర్పంచ్ కె.వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, అక్టోబరు 5, ప్రభాతవార్త



సామాన్యులకు చెంతకే కార్పోరేట్ వైద్యసేవలను ఉచితంగా అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయతీ సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అన్నారు. గురువారం అమీనాబాద్ కాలనీ యంపి యుపి పాఠశాలలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ వెంకటలక్ష్మి ప్రారంబించారు. జడ్డంగి పిహెచ్‌సి డా.సేవ సుజి, లాగరాయి డా.రవీంద్ర, గైనకాలజిస్టు డా.అఫ్రిన్, జనరల్ వైద్యనిపుణులు డా.దర్మకిశోర్, కంటి వైద్యపరీక్షల నిపుణులు నానాజీలు 252 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. బిపి 107 మంది, సుగర్ 66 మంది, 89 మందికి కంటివైద్యపరీక్షలు, గర్భవతులు 12 మంది, బాలింతలు నలుగురుకి వైద్యసేవలను అందించారు. ఐసిడియస్ సూపర్‌వైజర్ అమ్మిరాజు ఆద్వర్యంలో ఐసిడియస్ అందిస్తున్న పోషకాహార సేవల స్టాల్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించారు. గర్భవతులు, బాలింతలకు ఇంటివద్దకే జగన్నన పోషకాహార కిట్లుపై సూపర్‌వైజర్ అమ్మిరాజు వైద్యసేవలకు వచ్చినవారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ చేదులూరి నాగు, వైసిపి నాయకులు జుర్రా జాన్‌బాబు, పోసిన అప్పారావు, చేదులూరి అర్జుబాబు, కొప్పు రామకృష్ణ, గిడ్డల ఆనందరావు, ముంగారి నాని, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, హెచ్‌వి వెంకటరమణ, యం.యల్.హెచ్‌పిలు కుమారి, మురళి, రమ్య, భవాని, లక్ష్మి, ఎల్‌టి నాగేశ్వరరెడ్డి, హెల్త్‌అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, సింగిరెడ్డి పద్దరాజు, 104 డిఇఓ శ్రీనివాస్, శివకనకరాజు, ఎఎన్ఎమ్ మల్లేశ్వరి, ఆశవర్కర్లు వెంకటలక్ష్మి, ఉపారాణి, జమున, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు వట్టిగడ్డలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

రాజవొమ్మంగి, అక్టోబరు 5, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి అద్యక్షతన జగన్నన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరుగుతుందని మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. ప్రత్యేక వైద్యనిపుణులు వస్తున్న ఈవైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా

### రాష్ట్రతెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమలకృష్ణుడు



పాయకరావుపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రతెలుగుదేశం పార్టీఆదేశాలమేరకు పాయకరావుపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అబ్జర్వేటర్ (పరిశీలకులుగా)గా రాష్ట్రతెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడును నియమించారు. ఈసందర్భంగా యనమలకృష్ణుడు మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈబాద్యతను నియోజకవర్గంలో పార్టీబలోపేతానికి అభివృద్ధికి కృషిచేస్తానని అలాగే అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ ఇచ్చిన అన్నికార్యక్రమాలు తూచాతప్పకుండా నియోజకవర్గ ఇంచార్జితో కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు. ప్రతికార్యక్రమం విజయవంతం అయ్యేలా 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.

## నేడు లోదొడ్డిలో ఉపాధిహామీ పనుల గుర్తింపు రెండో గ్రామసభ

### ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, అక్టోబరు 5, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీలో శుక్రవారం ఉపాధిహామీ పనుల గుర్తింపు రెండో గ్రామసభ సర్పంచ్ లోతా రామారావు అద్యక్షతన జరుగుతుందని ఏపిఓ సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం బడదనాంపల్లిలో సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, లాగరాయిలో సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, మారేడుబాకలో సర్పంచ్ తొంటా ఆదిరాజు అద్యక్షతన మొదటి విడత గ్రామసభలు జరిగినట్లు ఏపిఓ సురేష్‌కుమార్ వెల్లడించారు.

# నీళ్లు రోడ్డే కాదు.. ప్రజలకు ఉపయోగపడే ప్రతీది అభివృద్ధే

### -గుడివాడలో గ్రామ సచివాలయం,రైతుభరోసాకేంద్రం భవానాలను ప్రారంభించిన పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,అక్టోబర్5,ప్రభాతవార్త: నీళ్లు,రోడ్లు మాగ్రమే అభివృద్ధి కాదని ప్రజలకు ఉపయోగపడే ప్రతీది అభివృ ద్ధేనని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పపర్కొన్నారు. సంక్షేమ తప్పా అభివృద్ధి ఎక్కడుందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఎమ్మెల్యే గటట్టిగా బదులిచ్చారు.గ్రామ సచివాల యాలు,ఆర్‌బికెలు,వెల్ నెస్ సెంటర్లుప్రజల ఉమ్మడి ఆస్తి అని ఆమె అన్నారు.గురువారం అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న గుడివాడగ్రామ సచివాలయం-1 పరిధిలోని గ్రామ సచివాలయం,ఆర్‌బికె కేంద్రం,లగిసపల్లిలో వెల్‌నెస్ సెంటర్‌లను ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా ప్రారంభోత్సవ కార్యక్రమాల సభలో ఎమ్మెల్యే హాగ్యలక్ష్మి మాట్లాడారు.ప్రజల వద్దకే పాలన తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు.ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్వరాజ్యం దిశగా సాగిస్తుందన్నారు.ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడు రకాల వ్యాధులకు వైద్య శిబిరంలోని ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందన్నారు.మెరుగైన చికిత్సలు అవసరం అయిన వారికి ఆరోగ్య శ్రీలో ఉచితంగా సేవలు అందించే విధంగా వివిద ఆస్పత్రిల్లో పనిచేసే వైద్యులకు క్వార్టర్స్‌లేక ఇబ్బందులు పడుతునా న్నరని ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఈరోజు వెల్నెస్ సెంటర్లలో పనిచేసే వైద్యుల కోసం ప్రత్యేకంగా అదే వెల్నేస్ సెంటర్‌లో క్వార్టర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే హాగ్యలక్ష్మి తెలిపారు.ప్రజలు అనారోగ్యానికి గురి కాకముందే వాటిని గుర్తించి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు.వెల్నెస్ సెంటర్,సచివాలయం పరిధిలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఉచితంగా అన్ని రకాల సేవలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు.ఎంత మంచి పని చేస్తున్నా ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై మురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఇది ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కొన్ని లక్షల మందికి ఉచితంగా ఎప్పటి కప్పుడు సర్టిఫికేట్ ఇచ్చినటువంటి అద్భుతమైన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకువస్తే ఈ రోజు ఆరోగ్య ఆంధ్ర రూపొందించాలన్నలక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకువచ్చారన్నారు.ప్రత్యేక వైద్య నిపుణులను తీసుకువచ్చి ఆ సచివాలయం పరిధిలో ప్రజలకు వైద్య సేవలు అందించడం అనేది చరిత్రలో ఇదే తొలిసారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.ఇది చేస్తూనే అభివృద్ధినిఅదే స్థాయిలో చేస్తూ ఉండటం ప్రజలంతా గమనిస్తున్నారని ఆమె అన్నారు.ప్రభుత్వం ఎంత చేస్తున్నా ప్రతిపక్షాలు జగన్మో హాన్‌రెడ్డిపై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.గ్రామ సచివాల యాలు,ఆర్‌బికెలు,వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి అక్కడ ప్రహుత్వం సిబ్బందికి ప్రజలకు సేవలం దించే విధంగా నియమించడం అనేది అభివృద్ధి కాదా లంటూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. పాడేరు ఎంపిడిఓసాయి నవీన్,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఎంపిటిసి చల్లా చిట్టెమ్మ,మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,పిఎసిఎస్ చైర్మన్ తమర్భ వెంకటేశ్వర్లు,డిఎసి మినుముల సరస్వతి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు బసవన్న దొర,గబ్బాడ రాజారావు,జిల్లా కార్యదర్శి పసుపుల సత్యనారాయణ,జిల్లా నిర్వాహక కార్యదర్శి శిరగం దశమూర్తి,ఎంపిపి సొనారి రత్నకుమారి,వైస్ ఎంపిపి కుంతూరు కనకాలమ్మ, ఎంపిటిసిలు లకే రామకృష్ణ పాత్రుడు,గిడ్డి విజయలక్ష్మి,ముదిలి సత్యనారాయణ, సర్పంచులు సోమెలి లక్ష్మణరావు, వంతాల రాంబాబు,మువ్వలమీనా,లకే పార్వతమ్మ,మద్నాయిని రాజారావు, కుర్రమోయిన సన్నిబాబు, కిల్లు కృష్ణ,వంతాల సీతమ్మ,గల్లేలి లింగమూర్తి,సచివాలయ కన్వీనర్లు వేముల గోపి, లకేసత్యవతి, పలాసి రామారావు,వంతాల నరేష్,తమర్భబాబుల్ నాయుడు,సీనియర్ నాయకులు ఆనంద్, స్వామి, బోదరాజు, కొత్తూరు బొంజుబాబు,కొటారి ఈశ్వరరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# తెలుగు మీడియం ఐస్కూల్ 8న ప్రారంభం

ఆరిలోవ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు తెలుగు మీడియం ఐ స్కూల్ అనే విభిన్నమైన నాన్ ఫిక్షన్‌షో జీ తెలుగులో రాబోతోందని, అంతేకాదు పుట్టుకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లికోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్ని కూడా అందిస్తోందని మీడియా ప్రతినిధి తెలపారు. బాలీవుడ్ నటి సన్నీ లియోన్ ముఖ్యఅతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐస్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు అదేవిధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లె అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు జీ తెలుగులో ప్రారంభం కానున్నదని తెలిపారు. తెలుగు మీడియం ఐ స్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోందని, ఇందులో ఎనిమిది మంది తెలుగు మెంటర్స్, తెలుగు బాషపై ఏ మాత్రం అవగాహనలేని ఎనిమిది మంది విదేశీ పోటీదారులకు తెలుగు భాషను బోధించే కార్యక్రమం ఉంటుందన్నారు. ఆసక్తికర కధాంశంతో అద్భుతమైన నటీనటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందన్నారు.

# ఎఫ్ఇ పర్యావరణ వ్యవస్థను విస్తరించిన సాంసంగ్

జగదాంబ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఎల్కట్రానిక్స్‌కంపెనీ సాంసంగ్ గెలాక్షి పర్యారణవ్యవస్థకు తాజా ఎఫ్ఇ సిరీస్ చేరికలను ఈ రోజుప్రకటించింది. ఐతిహాసిక గెలాక్షి ఎస్23 ఎఫ్ఇ మాత్రమే కాకుండా, గెలాక్సి టాబ్ ఎస్9ఎఫ్ఇ, గాలక్సీ ట్యాబ్ ఎస్9 ఎఫి ప్లస్ , గెలాక్షి బడ్స్ తమ వినియోగదారులక్తురపీమియం అనుభవాన్ని అందించడానికి ఎఫ్ఇ పర్యారణ వ్యస్థలోచేరాయి. తమ దిగ్గజ, మన్నికైన డిజైన్‌లు, ఆధునిక పనితీరు, లీనమయ్యే వీక్షణ అనుభవం ఆడియో సామర్థ్యాకు స్రిద్ధిచెందిన ఇవిఇప్పటిఇ యవతరానికిఅత్యంత అధ్భుతమైన ఎఫ్ఇ డివైజ్‌లు.సృతజనాత్మకత, సామర్థ్యానికి ప్దె సీక్ష్ వీక్షణ, ఐపి 68 మన్నిక, ఎస్‌పెన్ బూస్ట్ వకశాలు, అవసంమైన వినోదం, వ్యక్తికరించబడే సృజనాత్మకత నిరంతరంగా మర్థ్యాన్నికల్గి ఉంటుంది.

# పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ అనకాపల్లి నియోజక వర్గం ఆణిము త్యం గా బయటికి రావాలని మళ్లీ చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రి అవ్వాలని బాబుతో నేనుపాద యాత్రగా వెళ్తు న్న గోకివాడలోవ కృష్ణ జిల్లా తెలుగు రైతు కార్యదర్శి గోకి వాడ వెంకట అప్పారావు గ్రామ పార్టీ అధ్యక్షులు బట్ట చిన్న గ్రామ టిడిపి నాయకులు, ముద్దాడ అర్జున్ గ్రామ యువత అధ్యక్షులు గోకివాడ రాజు గ్రామపార్టీ కార్యదర్శి గొలగానా అయ్యబాబు, గ్రామ అధికార ప్రతినిధి గోకి వాడ దేముడు, గ్రామసీనియర్ నాయకులు ఆవాల గంగరాజు, యూత్ ప్రెసిడెంట్ కొప్పిలి జగన్ గుడాల సత్యనారాయణ పూడి త్రినాధ్‌రావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనకాపల్లి దగ్గర సంఘీభావం తెలిపిన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు.

# జూనియర్ కాలేజ్స్ గేమ్స్ అసోసియేషన్ క్రీడలు

### - శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల ప్రతిభ

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర కాలేజ్స్ గేమ్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇండోర్ , అవుట్ డోర్ గేమ్ లలో ఛాంపియన్‌లుగా నిరూపించబడ్డారు ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్ టి ఆర ఎస్ వర్మ మాట్లాడుతూ ఈ విజయం మా విద్యార్థుల డేర డెవిల్ వైఖరిని బయటకు తెస్తుంది వారి సామర్థ్యాన్ని మించి పెద్దగా కలలు కనేలా ఇతరులను ప్రేరేపింస్తుందని అన్నారు. ఈరోజు మీరు రేసును గెలుస్తారు ఎందుకంటే మీరు గెలవగలరని మీరు. విశ్వసిస్తారు. మీ జీవితాలలో చాలా అడ్డంకులు ఉంటాయి. కాబట్టి దానికి సిద్ధంగా ఉండండి అని వివరించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థి పి వాసుదేవ పాత్రుడు బాక్సింగ్ పోటీల్లో జూనియర్ కాలేజ్స్ గేమ్స్ అసోసియేషన్ ద్వారా నిర్వహించబడిన జిల్లా జట్టుకు ఎంపికై అండర్ 19కెటగిరి రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్‌కు ఎంపికయ్యాడు. సిఈసీ విద్యార్థిని హర్షిణీ విశ్వనాథ్ జూనియర్ జైబిసి విద్యార్థిని మోక్ష ధనుంజయ్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్ 19 వైజాగ్ జిల్లా క్రికెట్ జట్టు కు సీనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థి జి దుర్గాప్రసాద్ సీనియర్ ఎంఈసి విద్యార్థి నవీన్ ఎంపికయ్యారు. ఫుట్ బాల్ అండర్ 19క్యాటగిరిలో జెఈఈ విద్యార్థి టి శ్రేయస్ వర్మ విశాఖ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు జూనియర్ కాలేజ్ గేమ్స్ అసోసియేషన్ క్రీడలలో ప్రతిభ చూపించిన తమ విద్యార్థులకు కాశ్యప్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర బి రవిపాత్రుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సమస్యలపై వై వి సుబ్బారెడ్డికి వినతి



ఆరిలోవ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ సమక్షంలో రామకృష్ణాపురం గ్రామ కమిటీ సభ్యులు కలిసి గురువారం ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్, మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డికి గ్రామం ఉన్న సమస్యలు తెలియజేశారు. అదే విధంగా చాలా ఏళ్ళ నుండి రేకుట షెడ్డులో నివాసముంటున్న ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదురుకుంటున్నామని, మాగ్రామం లో రేకుల షెడ్డు ఉన్నవారందరీ స్లాబ్‌కు అను మతులు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్క రిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, సచివాలయం కన్వీనర్ కాకర గోవిందు, మరువాడ చిన్నారావు, పార్టీ నాయకులు వెంకటరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

# సీఎం జగన్ తగిన మూల్యం చెల్లించుకుంటాడు

### -మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి



విశాఖపట్నం అక్టోబర్ 5,ప్రభాతవార్త

సీఎం జగన్ తగిన మూల్యం చెల్లించు కుంటాడు అని మాజీ శాసనసభ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ ఖండిస్తూ దక్షిణ నియోజకవర్గం లో కొనసాగుతున్న నిరసన దీక్షలో భాగంగా గురువారం 38వవార్డు ఆర్ సి ఎం పాఠశాల రీడింగ్ రూమ్ వద్ద బాబుకి తోడుగా మేము సైతం అని నాయకులు కార్యకర్తలు అర్ధనగ్నంగా మోకాళ్ళపై కూర్చొని సామూహిక రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టం జరిగింది ఈ కార్యక్రమానికి గండి బాబ్జి విచ్చేసి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు అరెస్ట్ చేయించిన జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. జగన్ ప్రతిపక్షంలో వున్నప్పుడు ఇదే దోరణి చంద్రబాబు అవలంబిస్తే జగన్‌రెడ్డి ఎక్కడ ఉండేవాడు ఒక్కసారి ఆలోచించుకోవాలని అన్నారు. చంరద్రబాబునాయుడు వచ్చేవరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తూనే ఉంటాదని రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉద్యంగా నిరసన దీక్ష జరుగుతున్నాయని అన్నారు. చంద్రబాబునాయుడు త్వరలోనే వస్తారు ఈ రాష్ట్ర ప్రజల దీవెనలు ఆయనకి మనస్ఫూర్తిగా అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జరగబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాదించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో 38వవార్డు అధ్యక్షులు గొడి నరసింమాచారి, క్లస్టర్ ఇంచార్జి టడీపీ మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, పార్లమెంటరీ కోశాధికారి మజ్జి త్రినాధ్, వార్డు ప్రధాన కార్యదర్శి వెంకటఅప్పారావు, ఉపాధ్యాక్షురాలు కస్తూరి వార్డు మహిళా కార్యదర్శి జ్ఞానలత జిల్లా కమిటీ సభ్యులు క్లస్టర ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు అనుబంధ సంఘ సభ్యులు ముస్లిం మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బండారు కి సంఘీభావం తరపున సిబిఎన్ సభ్యులు

అగనంపూడి , అక్టోబర్ 5, ప్రభాతవార్త



వెన్నెల పాలెం లో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ కి ఆయనను పరామర్శించి సంఘీభావం తెలియజేయడం జరిగింది. బండారి ని కలిసినవారు సిబిఎన్ మిత్రమండలి సభ్యులు మామిడి నరసింహారావు నెల్లి శ్రీనివాసరావు పసుపులేటి శ్రీనివాసులు దేవుపల్లి సీతారాం తిప్పల స్వాతి పేర్ల ధనరాజు, పైడా తిరుమల కుమార్,బంధం అప్పలరాజు, కులపాక ప్రభావతి సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తమ 10వ సీజన్ బనేగా స్వస్త్ ఇండియా ఆవిష్కరణ

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

భారత దేశపు అత్యంత విశ్వశనీయమైన న్యూస్ నెట్ వర్క్ ఎన్ డీటీవీ విజయవంతమైన 10వ సీజన్ బనేగా స్వస్త ఇండియా తో మళ్లీ వచ్చింది ఇది భారతదేశపు అతి పెద్ద ప్రజారోగ్యం గురించిన ప్రచారం భారతదేశపు అతి పెద్ద ప్రజా ఆరోగ్యం గురించి సంక్షేమం ఐక్యతలను ప్రోత్సహించడానికి ఈ మైలురాయి సమయం ఒక దశాబ్ధపు అచంచలమైన నిబద్ధత కు చిహ్నంగా నిలిచింది. బనేఆ స్వస్త్ ఇండియా డెట్టాల్ భాగస్వామ్యంతో ఎన్ డీ టీ వీ లో తొమ్మిదేళ్ల క్రితం ఆరంభమైంది. గత 9 ఏళ్లల్లో ఈ బహుళ పురష్కారాల విజయవంతమైన ప్రచారం ప్రతి ఒక్కరి జీవితాల్లో పరిశుభ్రత అనేది ఒక విడదీయలేని భాగంగా చేసే లక్ష్యంతో భారతదేశంలో ఎన్నొ కార్యక్ర మాలు ఆవిష్కరణలు

# సంతూర్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు ఆహ్వానం

అల్లిపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

విప్రో కేర్స్ సహకారంతో సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఏడవ ఎడిషన్ ను ప్రారంభించామని విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ ప్రకటించింది. ఇది 12వ తరగతి తత్సమాన విద్య అనంతరం ఉన్నత విద్యాభ్యాసం చేయాలని కోరుకునే వెనవెకబడిన వర్గాలకు చెందిన విద్యార్థినలకు ఆర్థిక సహాయాన్ని కోరుకునే వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థినులకు అర్థిక సహాయాన్ని అందిస్తుందని వి ప్రో లిమిటెడ్ గ్లోబల్ హెడ్ సస్టెనబిలిటీ అండ్ సోషల్ ఇనిషియేటివ్స్ పి ఎస్ నారాయణ్ తెలిపారు. కర్ణాటక, ఏపీ, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్‌లలోని విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్‌లకుక దరఖాస్తు చేసుకోవచ్చునని అక్టోబర్ 15ఆఖరిని చెప్పారు. ఉన్నత విద్య ను అభ్యసించే విద్యార్థినల స్థూల నమోదు నిష్పత్తి 27.3శాతంగా ఉందని స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ వంటి పథకాలను జారీ చేయవలసిన అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు. అల్ప సంఖ్యాత వర్గాలకు చెందిన విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించే నిష్పత్తి కేవలం 8శాతం ఉండడం ఆందోళన కలిగించే అంశం అని చెప్పారు.

# మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ ఆక్టోబర్ 7 ప్రారంభం

### -ఫ్యాషన్ సౌందర్యం, జీవనశైలిలో అందుబాటులో 23లక్షలకు పైగా స్టైల్స్

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మింత్రా అతిపెద్ద పండుగ ఫ్యాషన్ మహోత్సవం బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ ను ప్రకటించింది. మింత్రా బిగ్ ప్యాషన్ ఫెస్టివల్ నాల్గవ ఎడిషన్‌లో 6వేల కన్నా ఎక్కువ బ్రాండ్లఉ 23లోలకు పైగా స్టైల్స్ తో సౌందర్యం జీవనశైలిలో గతంతో ఎన్నడూ లేని విధంగా అతిపెద్ద ఎంపికల మిక్సింగ్‌ను అందిస్తుంది. పండగ కార్నివాల్ సమయంలో 8మిలియన్ల వినియోగదారులు షాపింగ చేస్తారని సంస్థ ఆశిస్తోంది. ప్లాట్‌ఫారమ్ లో 150కి పైగా కొత్త విడుదలలు క్రాస్ బ్రాండ్ సహకారాలు ఆసక్తికరమైన సెలబ ఎక్స్‌బ్రాండ్ క్రాస్‌ఓవర్‌లతో పాటు బీఎఫ్ఎఫ్ స్పెషల్స్ కోసం ప్రత్యేకమైన హీరో కలెక్షన్‌లు ఉన్నాయి ఫ్యాషన్స్ పండుగ సీజన్‌లో పెరుగుతున్న డిమాండ ను సాక్ష్యంగా నిలిచేందుకు కొన్ని వృద్ధి చెందుతున్న విభాగాలలో గృహ ఉత్పత్తులు సామగ్రి ట్రావెల్ ఉపకరణాలు, పాదరక్షలు హ్యాండ్ బ్యాగ్‌లు ఉన్నాయి. 50వేలు కొత్త హోమ్ ప్రొడక్ట్స్‌ను జోడించింది. ట్రెండ్ ఫస్ట్ స్టైల్‌లను జోడించింది. 67వేల కు పైగా స్టైల్‌లను అందించే ఉబెర్ ట్రెండీ బ్రాండ్‌ల శ్రేణి ఉంది బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ సందర్భంగా లులు స్కై హెచ్ ఎం ట్రెండియోల్ బెబే టోక్యా టాకీస్ హర్షిన్‌బాక్స్ బూహూ వంటి ప్రముఖ బ్రాండ్ల ట్రెండ్లు అవుతాయని అంచనా.

# అలరించిన నాటికలు

జగదాంబ, అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వకళా పరిషత్ రంగసబీల విభాగం విద్యార్థినీ విద్యార్థులచే ఎయు డా.బిఆర్ అంబేడ్కర్ అసెంబ్లీ హాల్లో ప్రదర్శించిన అనగనగా ఒకరాజు, ఐలెన్స్ ప్లీజ్ నాటికలుప్రేక్షకాదరణ పొందాయి. ఆత్మీయ అతిదులుగా ఆర్య ఎ.నరసివంరగావు,నాటక రచయిత దాడి వీరభద్రరావు, వివిరమణమూర్తి, డా.మరపట్ల భాస్కరరావు,డా.మీగడ శశిభూషణస్వామి తదితరులు పాల్గొన్నారు. ఔత్సాహిక కళాకారులను అందరూ ఆశీర్వదించారు. నటీనటులుగా జెయువి.రమణ, యన్.శ్రీనివాసరావు, మురళీధరరావు, మణికంఠ , సాయిప్రియ, కూర్మారావు,మణికంఠ, యం.వి.సు బ్రహ్మణ్యం, తులసీగణేష, సత్యనారా యణ, ఘురామ్, శ్రీసూర్యకళ, అనూరాధ, సూర్యకళ, అనురాధ, సుబ్రహ్మణ్యం, సాయికుమార్, అచ్యుతరావు నటించి మెప్పించారు. ఈ నాటికలకు దర్శకత్వం, పర్యవేక్షణ డా.మరపట్లభాష్కరరావు వ్యవహరించారు.





జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యనారాయణ తల్లి గురువారం స్వర్గస్తులైె సందర్భంగా ఈరోజు మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాళులు అర్పించారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

# అభివృద్ధి చేసే వారిని ఆదరించండి

### -అభివృద్ధి నిరోధకులను నిలదీయండి

### -టీడిఆర్ ల పంపిణీ సభలో మంత్రి అమర్నాథ్



అనకాపల్లి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని రాష్ట్ర పరిశ్రమ లశాఖ మంత్రి గుడివాడ అమ ర్నాథ్ చెప్పారు. ఇది చూసి ఓర్వలేని వారు అభివృద్ధి కి అడ్డుపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పెరుగు బజారు నుంచి గాంధీ సెంటర్ వరకు అలాగే రైల్వే స్టేషన్ వరకు మూడున్నర కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే ఈ రోడ్ల విస్తరణ సమయంలో ఇళ్ల స్థలాలను కోల్పోయినావారికి మంత్రి అమర్నాథ్ టీడీఆర్ లను గురువారం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఈరోడ్డు విస్తరణ పనులకు సహకరించిన స్థానికులకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. విస్తరణ సమయంలో ఇక్కడ నివసిస్తున్న వారికి కొంత ఇబ్బంది కలిగినా రోడ్డు నిర్మాణం పూర్తయితే శాశ్వత ప్రయోజనాన్ని పొందుతారని చెప్పారు. వాస్తవానికి 2015 నుంచి ఈరోడ్డు విస్తరణ పూర్తయితే శాశ్వత ప్రయోజనాన్ని గతంలో 1.2 పద్ధతిలో పరిహారం చెల్లిస్తున్నామని ఇందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అమర్నాథ్ వివరించారు. ప్రస్తుత 86మందికి టీడీఆర్లు అందజేశామని మరొక వారం రోజుల్లో మిగిలిన 53మందికి కూడా ఇవి అందజేస్తామని మంత్రి చెప్పారు. ఇదిలా వుండగా నూకాల అమ్మవారి ఆర్చి నుంచి పూల్బాగ్ మీదుగా పూడిపూడక వరకు 60అడుగుల రోడ్డు నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. కొత్తూరులో సుమారు రెండున్నర కోట్ల రూపాయలతో పార్కును అభివృద్ధి చేస్తున్నామని అలాగే అనకాపల్లి పట్టణంలో 20లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని ఏ ఎమ్ ఎల్ కాలేజీ నుంచి కూంగ్రం వెళ్లే రహదారిలో సుమారు మూడు కోట్ల రూపాయలతో టిడిపి కళ్యాణ మండపాన్ని నిర్మించనున్నా మని సుమారు పది కోట్ల రూపాయలతో నూకాలమ్మ అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. అలాగే 16కోట్ల రూపాయలు అనకాపల్లి లోని ప్రదాన రహదారులను విస్తరిస్తున్నామని దీంతోపాటు నగర సుందరీకరణ పనులు కూడా చేపడుతున్నామని అమర్నాథ్ వివరించారు. అబివృద్ది నిరోధకలుగా మారిన వారిని ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కూఆ ఖాతరు చేయకుండా అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని మంత్రి అమర్నాథ్ పిలుపునిచ్చారు. అలాగే అభివృద్ధి ని కాంక్షించి పనిచేసే వారని అనకాపల్లి నియోజకవర్గం ప్రజలు ఆదరించాలని అమర్నాథ్ కోరారు.

# గీతం జాతీయ స్థాయి మూటీకోర్టు పోటీలు ప్రారంభం

విశాఖపట్నం అక్టోబర్ 5, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు గురువారం ప్రారంబం అయ్యాయి గీతం మూట్, అడ్డకసీ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 8వ తేది వరకు గీతం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డా.ఎం వి వి ఎస్ మూర్తి పేరుతో ఈ పోటీలు వర్చ్యువల్ విధానంలో ప్రముఖ న్యాయ నిపుణుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు కాగా పోటీలను లాం చనంగా ప్రారంభించిన గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొ.వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ మూట్‌కోర్టు పోటీల నిర్వహణ ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయవచ్చునన్నారు.న్యాయ విద్యను అభ్యసించే యువతకు వృత్తిలో ప్రవేశించడానికి ముందు ప్రాక్టికల్ శిక్షణగా మూట్‌కోర్టు పోటీలు ఉపయోగపడాయన్నారు నవ సమాజ నిర్మాణానికి పటిష్టమైన న్యాయవ్యవస్థ అందుకు తగ్గ నిపుణులు అవసరమన్నారు. చట్టాలను లోతుగా అర్ధం చేసుకుని సందరాభ్నికి తగిన విధంగా అన్వయించుకోవడానికి తగ్గ నైపుణ్యం మూట కోర్టు పోటీల ద్వారా కలుగుతుందన్నారు.విద్యార్థుల మధ్య జరిగే చర్చల ద్వారా నూతన ఆలోచనలకు మార్గం ఏర్పడుతుందని తెలిపారు. విశాఖ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది వి రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ మూట్‌కోర్టు పోటీలను నిర్వహించడాన్ని ఆయన అభినందిస్తూ సామాన్యులకు సహితం న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు పరిశోధన దృష్టితో చట్టాలను వివిధ తీర్పులను అవగాహన చేసుకుని విశ్లేషణాత్మకంగా ఆలోచించాలని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.గీతం న్యాయ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు మాట్లాడుతూ కృత్రిమ మేధ ఐపిఆర్ చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెళకువులు పై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ మూట్ కోర్టు పోటీలను గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 8వ తేదీన జరిగే ఫైనల్స్ లోవిజేతలను ఎంపిక చేసి నగదు బహుమతి అందజేస్తామన్నారు. పోటీల వివరాలను ఈనెల 8వ తేదీన నిర్వహణ కమిటీ కన్వీనర్ వర్ధమాన్ పోవ వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 34కి పైగా ప్రముఖ న్యాయ విశ్వవిద్యాయాల నుంచి దాదాపు 400మంది న్యాయ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనున్నారని ఆయన తెలిపారు.

# గీతం దూర విద్యకోర్సుల ప్రవేశ గడువు పొడిగింపు

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో ఎమ్ ఎ ఇంగ్లీషు బిఎ బికామ్ డిగ్రీ కోర్సులలో 2023 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సిడిఎల్ డైరెక్టర్ డా. టి శ్రీనివాస్ తెలిపారు ఈ కోర్సులలో ప్రవేశాలకకు సంబంధించి దరఖాస్తు గడువును అక్టోబర్ 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. గృహిణులు ఉద్యోగస్తులు దూర విద్యా విధానంలో ఈ కోరు ్సలను అభ్యసించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. పూర్తి సమాచారం , ఆన్‌లైన్ ధరఖాస్తుల కోసం గీతం సిడిఎల్ వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు. విశాఖ నగరానికి చెందిన వారు స్థానిక దొండపర్తిలో గల గీతం సిడిఎల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు. అతి తక్కువ ఫీజుతో నిర్వహిస్తున్న ఈ కోర్సులలో ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు.

# వివేకానంద సంస్థ సభ్యులను అభినందించిన వైవి సుబ్బారెడ్డి

### -ఘనంగా సత్కరించిన సంస్థ సభ్యులు



జగదాంబ, అక్టోబర్ 5,ప్రభాతవార్త

విశాఖ రీజినల్ కో ఆర్డినేటర్ వైఎస్సార్‌సిపి నాయకులు వైవిసుబ్బారెడ్డిని వివేకానంద సంస్థ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపి యువనాయకులు శ్రీవాత్సవ,విశాఖజిల్లా అధ్యక్షులు కోలా గురువులు సంస్థ నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాల గురించి వివరించారు, వృద్ధుల అనాధాశ్రమం గురించి, పేదవిద్యార్థులకు సంస్థ వారు అందిస్తున్న ఉచిత విద్యగురించి, రక్తదాన శిబిరాల ఏర్పాటు చేసి, రోగకులకు రక్తాన్ని అందించడం, వృద్ధులకు ప్రతినెలా బిపి షుగర్ వైద్య శిబిరాలు కరోనా సమ యంలో సంస్థ వా రు అం దించిన సేవ లను గురించి, ప్రతిరోజు సంస్థ వారు చేస్తున్న నిత్య అన్నదానాలుగురించి సుబ్బారెడ్డికి తెలియచేసారు. సు బ్బారెడ్డి సంస్థ సేవలను గు ర్తించి వివే కానంద సంస్థ వారిని, సంస్థ సభ్య లను అభినందించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి కి వివేకానంద సంస్థ మహిళా సభ్యులు వివేకానంద చిత్రపటాన్ని అందించి, ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు,సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SARALA BEERAM W/O VIJAYA SARADHI BEERAM, R/O 9-9-4/2, Sivajipalem, Pedawaltair, Vizag, changing my name from Sarala Beeram to Sarala Kovilapalli W/O Vijaya Saradhi Beeram henceforth being called as SARALA KOVILAPALLI for all purposes.

(Ro.No.29627)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నక్కపల్లిలో ఘనంగా గణపతి నిమజ్జన వేడుక...



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమం బుధవారం రాత్రి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోలాటాలతో పురవీధులలో సందడి వాతావరణం నెలకుంది. ఆలయ కమిటీ నిర్వహించిన 30 కేజీలు లడ్డు వేలం పాటలో నక్కపల్లికి చెందిన దేశెట్టి శ్రీను కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. అనంతరం ఊరేగింపు నిర్వహించి డ్రాలో విజేతలకు బహుమతులు అందజేశారు.

## నెల్లిపూడి పాఠశాల ప్రాంగణంలో జాతి నేతల విగ్రహాలు..



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని నెల్లిపూడి ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో జాతినేతల విగ్రహాలను గురువారం ఏర్పాటు చేశారు. సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ చేతుల మీదుగా మహాత్మా గాంధీ, టంగుటూరి ప్రకాశం పంతులు, అల్లూరి సీతారామరాజు, డా.బి.ఆర్.అంబేద్కర్, సంఘ సేవకురాలు మదర్ థెరీసా విగ్రహాలను బుధవారం ప్రారంభించారు. ఇటువంటి మహాత్ములు విగ్రహాలు పాఠశాల ప్రాంగణంలో ఉంటే ప్రతిరోజు చూసేటప్పుడు మన హృదయంలో వారు చేసిన త్యాగాలు గుర్తుకొచ్చే అవకాశాలు ఉంటాయని వారి ఆశయ సాధనకు పని చేసిన వాళ్లమవుతామని సురేష్ వర్మ అన్నారు. ఎంపీటీసీ తంగెళ్ల కృష్ణ, మాజీ సర్పంచ్ ఇందుకూరి నాగమణి రాజు, కట్టమూరు మోహన్ రావు, కురందాసు నానాజీ, తిరుమల రాజు వెంకటేశ్వర్లు, సురకాసుల గోవిందు, సిరి శెట్టి సన్యాసిరావు, తిరుమల రాజు అప్పలరాజుతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలువురు నాయకులు ఉన్నారు.

## రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### తెలుగుదేశం మండల అధ్యక్షులు పూర్ణ చంద్రరావు



చింతపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విధివిధానాలను ప్రతి గ్రామంలో వివరించాలని మండల అధ్యక్షులు కిల్లో పూర్ణచంద్రరావు తెలిపారు. గురువారం ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం కార్యకర్త లందరూ నియోజకవర్గం లో ఆయా గ్రామాల్లో పర్యటించి పార్టీ ప్రకటించిన విధివిధానాలను ప్రజలకు వివరించాలన్నారు. అదే విధంగా వైఎస్సార్ పార్టీ చేస్తున్నటువంటి అసత్య ఆరోపణలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, క్లస్టర్లు యూనిట్, సేవా మిత్రులు, బూత్ కన్వీనర్లు, పార్టీకి సంబంధించిన అభిప్రాయాలను సూచనలను తెలుసుకొని రానున్న ఎన్నికలలో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ నియోజకవర్గం కార్యవర్గ సభ్యుడు లక్కోజు నాగభూషణం రీమల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మనము పౌండేషన్ ద్వారా సేవాకార్యక్రమాలు : గౌతమ్



చింతపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

పలువురు విద్యార్థులు కలిసి సమాజానికి సేవ చేయాలనే సంకల్పం చేశారు. అనుకున్నదే తడవుగా మనం ఫౌండేషన్‌ని స్థాపించారు. ప్రస్తుతం ఆ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నేటికీ ఫౌండేషన్ స్థాపించి ఏడాదైన సందర్భంగా మండల కేంద్రంలోని ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంచారు. అదే క్రమంలో కందుల గాదే గ్రామంలోనూ పిల్లలకు రొట్టెలు అందజేశారు. కొమ్మంగి పంచాయితీ కొలపరి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఫౌండేషన్ స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా పిల్లలు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ స్థాపకులు మాట్లాడుతూ మనం ఫౌండేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి సేవా కార్యక్రమాలు అందజేయాలనే లక్ష్యంతో ఈ ఫౌండేషన్ను స్థాపించడం జరిగిందని, తాము చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా రుణపడి ఉంటామన్నారు. ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో ఎల్లప్పుడూ అందరి సహకారం ఉండాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమములో పెదిరెడ్ల గౌతమ్, హరికృష్ణ, పుష్ప, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం కోసం బోరు నిర్మాణం : లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి



చింతపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నీటి సమస్య పరిష్కారం కోసం బోరు నిర్మాణం చేపడుతున్నట్లు లమ్మసింగి పంచాయితీ సర్పంచ్ శాంతి కుమారి అన్నారు. అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి ప్రత్యేక నిధులు కేటాయించడంతో గిరి గ్రామాలలో బోర్ల నిర్మాణం చేపడుతున్న క్రమంలో లంబసింగి పంచాయితీ లోని చీకటిమామిడి గ్రామంలో గురువారం బోరు నిర్మాణానికి స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, మాజీ సర్పంచ్ రఘునాథ్‌లతో ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి, అరకు ఎంపీ మాధవిలు ప్రత్యేక చొరవ కనబరుస్తున్నారు. వారిద్దరి నాయకత్వంలో మన్య ప్రాంతంలో అనేక మారుమూల గిరి గ్రామాలకు రహదారులు, నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగానే చీకటి మామిడి గ్రామంలో బోరు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రావుల నూకరాజు, నాగరాజు, గోపాల్, వార్డు మెంబర్లు విజయం, జానకి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి ప్రజల మద్దతు ఉంది ...

### చంద్రబాబు అరెస్టుతో టిడిపికి ప్రజాదరణ పెరిగింది : టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామీ



ముంచంగిపుట్టు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయితీ కేంద్రంలో జగన్నాథ స్వామీ దేవాలయంలో చంద్రబాబుని వెంటనే విడుదల చెయ్యాలి అంటూ, అక్రమ అరెస్టులు ఖండించాలి అంటూ బాబుతో నేను పోస్టర్‌లు పట్టుకొని నినాదలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగస్వామీ మాట్లాడుతూ చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం డిజైన్ టెక్ సిమెన్స్ గ్లోబల్ కంపనీ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో పద్ధతి ప్రకారమే ఒప్పందాలు జరిగాయని చంద్రబాబు అక్రమ అరెస్టు వల్ల చంద్ర బాబుకి దేశ వ్యాప్తంగా మద్దతు పెరిగిందని ప్రజల ఆవేదన ఏంటో ప్రభుత్వాలకి అర్థం కావాలని కేంద్ర ప్రభుత్వం స్పందించి చంద్రబాబుపై ఏ కేసు విడుదల చెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని పాండు రంగ స్వామీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంఛార్జి చెండ గోపాల్, నాయకులు సిధు, నాగేష్, కేశవ్, వార్డు మెంబర్స్ గణపతి పడాల్, లోలిత్, రామన్న, తదితరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సభలో ఏంజిఎనర్జీఎస్ వర్కులపై తీర్మానాలు సర్పంచ్ పాండు రంగ స్వామీ



ముంచంగిపుట్టు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్ మండలం, దారెల గ్రామ పంచాయతీ సర్పంచ్ పాండులో జరిగిన గ్రామ సభలో స్థానిక సమస్యలు సీసీ రోడ్లు మంచినీరు ఎలక్ట్రికల్, ప్రజారోగ్యం తదితర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండు రంగ స్వామీ మాట్లాడుతూ ప్రజలకు ఏంజిఎనర్జీఎస్ ద్వారా జరుగుతున్న పనులను అడిగి తెలుసుకుంటు ఏంజిఎనర్జీఎస్ ద్వారా నూతనంగా పనులు ప్రారంభిస్తున్నామని కుమ్మరిపుట్, వరదపుట్, పెతమలిపుట్, మురలిపుట్, దారెలాలో మట్టి రోడ్లు వెయ్యడానికి తీర్మానాలు చేస్తున్నామని ఏంజిఎనర్జీఎస్ ద్వారా ప్రజలకు అనేక అవకాశాలు వున్నాయని అది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దారెల సెగ్మెంట్ ఎంపిటిసి పాంగి మల్లికార్జున రావు పంచాయితీ కార్యదర్శి అర్జయ్యా, ఇంజినీరింగ్ అసిస్టంట్ గిరీష్ దొర, వీఆర్వో శ్రీను, గణపతి, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, ఏంజిఎనర్జీఎస్ స్టాఫ్, మెడికల్ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్‌లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## ఏనుగురాయి గ్రామపంచాయితీలో గ్రామసభ



ముంచంగిపుట్టు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామపంచాయితీలో పంచాయితీ స్థానిక సర్పంచ్ సిరగం నరసింగరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో కొన్ని గ్రామాల సమస్యలను తీర్మానించడం జరిగింది. మంచి నీటి సమస్య, సిసి రోడ్డు సమస్య, శానికేషన్, వీధి దీపాలు గురించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సింహాచలం, పంచాయితీ సెక్రెటరీ సింహాద్రి, విఆర్ఓ కనకరత్న సుజన్న కోట సెగ్మెంట్ ఎంపీటీసీ సుబ్బలక్ష్మి వార్డు సభ్యులు వాలంటీర్లు ఎంజిఎనఆర్జిఎస్ సిబ్బంది సచివాలయం సిబ్బంది ఆశ అంగన్వాడి కార్యకర్తలు గ్రామపంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఆరోగ్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

### దేశంలో ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన జగనన్న ఆరోగ్య సురక్ష ....నభూతో నభవిష్యత్ : గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఆరోగ్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని, ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రికిరాని ఆలోచన జగనన్న ఆరోగ్య సురక్ష నభూతో నభవిష్యత్ అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. గాజువాక జోన్-6 జీవీఎంసీ 65వ వార్డ్ యాతపాలెం, వెంకన్నపాలెం, గంగవరం-1,2, సచివాలయాల పరిధిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తనపాద యాత్రలో తాను ఇచ్చిన వాగ్దానాలన్నీ కూడా ఈరోజు పేద ప్రజలకు అభివృద్ధిని ఒకవైపు సంక్షేమాన్ని అందించడమే కాకుండా ఇంకో అడుగు ముందుకేసి ఈరోజు ఎవరు ఊహించని విధంగా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష అనే ఒక పథకాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చి ప్రతి పేద ప్రజల ఇంటికి మంచి వైద్యాన్ని అందించాలని ఆలోచనతో కృషి చేస్తున్నారని తెలిపారు. దీనిని గాజువాక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిబిరంలో పాల్గొన్నవారికి వైద్య సేవలు ఉచితంగా అందించడంతో పాటు కళ్లద్దాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, జోన్-6 జెడ్‌సి పొందూరు సింహాచలం, ఎఎంహెచ్ఓ, వైద్యులు, సచివాలయం సిబ్బంది, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ



ముంచంగిపుట్టు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

లక్ష్మీపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పం చ్ కొర్ర త్రినాధ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు అమలు తీరుపై సమీక్ష జరిగింది. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సంబంధిత సిబ్బందితో సమాధానాలు ఇచ్చి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో సర్పంచ్ కొర్ర త్రినాధ్ మాట్లాడుతూ కొత్త బియ్యం కార్డులు పించన్లు అర్హులందరికీ మంజూరు చేయాలని, కొత్త వారికి హెడింగ్ చేయాలని, ఆగిపోయిన అమ్మఒడి ఇవ్వాలని ఆదేశించారు. కొత్త ఇల్లులు మంజూరు చేయాలని, పాత ఇల్లులకు బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ వి.సద్దురం మాట్లాడుతూ డ్రాప్ ఔట్ విద్యార్థులను బడిలో చేర్పించాలని కోరారు. సెక్రటరీ బి.ప్రశాంత్ మాట్లాడుతూ 12న జరిగే ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో అనుసంధాన మటి రోడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, నాడు నేడు ద్వారా స్కూల్, అంగన్వాడి భవనాలు మంజూరు చేయాలని గ్రామ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. తీర్మానం అధికారులకు అంది స్తామని సెక్రటరీ చెప్పారు, ఇందులో ఉప సర్పంచ్ ఎ.సత్యం, డిఎ ఎస్.దేవేంద్రుడు, సచివాలయం సిబ్బంది శిరీష, గిరిజ రాణి, మాధవి, త్రినాధ్, వార్డు సభ్యులు హరి, త్రినాధ్, అంతతరం, సొద, వాలంటీర్లు సుబ్బారావు, సీతారాం, రాధ, అంగన్వాడి, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## దామనపల్లిలో జగనన్న సురక్ష



దేవీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం దామనపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కుంజం మురళి అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు కందుల బాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీపీ కుంజం మురళి జిల్లా ఉపాధ్యక్షులు కందులు బాబ్జి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరికీ వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. పెద్ద ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రిలో పూర్తి ఉచితంగా న్యాయం చేసే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం వైస్ ఎంపీపీ గారపాటి మురళి దేవీపట్నం తహశీల్దార్ దేవీపట్నం పిఎస్సి వైద్యులు ఆరోగ్య కార్యకర్తలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2ఎ బాలికల బెటాలియన్ ఎన్.సి.సి విజయనగరం ఆధ్వర్యంలో ఎన్.సి.సి బాలికల ఎంపిక



మాధవధార, అక్టోబర్ 5, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 2(ఎ) బాలికల బెటాలియన్ ఎన్.సి.సి విజయనగరం, సుబేదార్ మేజర్ రామదాత్, జి.సి.ఐ సరిత ఆధ్వర్యంలో బాలికల ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలో భాగంగా సీతం, సత్య విద్యా సంస్థల బాలికలు 150 మంది పాల్గొనగా పరుగు పందెం, ఎత్తు, బరువు, మౌఖిక పరీక్ష, చేతులు, కాళ్ల కదలికల పరిశీలన ఆధారంగా 50 మందిని ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపిక కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేంద్ర, సుబేదార్ మేజర్ రామదాత్, జి.సి.ఐ సరిత పర్యవేక్షణలో జరిగింది. సుబేదార్ మేజర్ రామ్ దత్ మాట్లాడుతూ ఎన్.సి.సి కోర్సును జేఎన్టీయూ జీవీ ఆర్23 రెగ్యులేషన్లో పెట్టడం జరిగింది. మీరందరూ ఈ ఎన్.సి.సిలో ఎంపికైనందుకు క్రెడిట్ పాయింట్స్ పొందుతారని విద్యార్థులకు చెప్పారు. ఎంపికైన బాలికలను సత్యా విద్యా సంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి దేవమణి, ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ ఎన్.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, సి.ఎస్.ఓ.సత్య నారాయణ, పి.డి జె.మహేశ్వరరావు పాల్గొన్నారు.

## కుల గణనకు బీహార్ దిక్సూచి కావాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ విభాగం చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, అక్టోబర్ 5, ప్రభాతవార్త

గాంధీ మహాత్ముని జయంతి రోజైన సోమవారం బీహార్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. ప్రజలందరికీ సంక్షేమం, సామాజిక న్యాయం అందించడం, అభివృద్ధి సాధించడం ప్రభుత్వాల బాధ్యత. ఆ బాధ్యతను నిర్వహించాలంటే వాస్తవ పరిస్థితులపై సంపూర్ణ అధీకృత సమాచారం కావాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ పార్టీ విభాగం చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. దేశ జనాభాలో ఓబీసీల శాతం అత్యధికమన్నది అందరూ ఎప్పటినుంచో అంగీకరిస్తున్న సత్యం. బీహార్ గణాంకాలు ఈ సంగతినే ధృవీకరించాయి. దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన పర్యవసానంగా దేశవ్యాప్తంగా కులవృత్తులు తీవ్ర సంక్షోభంలో పడి నిరసనలు వెల్లువెత్తాక అట్టడుగు వర్గాల సంక్షేమానికి ప్రభుత్వాలు కొత్త విధానాలు రూపొందించాయి. ఓబీసీ హక్కుల కోసం మాట్లాడే పార్టీలు ఎటూ కొత్త ఆలోచనలు చేయక తప్పదు. ఓబీసీలలో సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా ఎన్నో వ్యత్యాసాలు ఉన్నాయని గ్రహించాక వాటికి తమ దగ్గర ఉన్న పరిష్కార మార్గాలేంటో తెలియజేయాలని మూల వెంకటరావు అన్నారు. వీటి అన్నిటికన్నా ప్రధానమైనది ఓబీసీ కులాల్లో కొన్ని మాత్రమే అభివృద్ధి ఫలాలు అందుకుంటున్నాయి. ఇప్పటికీ అందుకు దూరంగా చాలా కులాలు ఉన్నాయి. వాటి జనాభాయే ఎక్కువని నివేదిక వెల్లడించిన వాస్తవం పాలకవర్గాలు కళ్ళు తెరిపించింది. 50 శాతం రిజర్వేషన్ల నుంచి ఇవ్వరాదన్న న్యాయస్థానం కూడా వీటి విషయంలో పునః సమీక్షించాలి. శతాబ్దాలుగా మన దేశంలో వేళ్లూనుకున్న నిచ్చెన మెట్లు కుల వ్యవస్థ వల్ల సామాజిక అభివృద్ధికి మెజార్టీ వర్గాలు దూరంగా ఉండిపోయాయని బ్రిటీష్ వలస పాలనలో గుర్తించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచాక కూడా అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయంటే అది మన పాలన వ్యవస్థలో లోపాన్ని పట్టి చూపిస్తుంది. మా నాయకులు రాహుల్గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే మరియు గిడుగు రుద్రరాజులు జనగణనతో పాటు కులగణన జరగాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలు సైతం కులగణనకు అనుకూలంగా ఉన్నాయి. కావున కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని జనగణనతో పాటు కులగణనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అట్టడుగు వర్గాల వారిని ఉద్ధరించడానికి ఈ చర్య దోహదపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ తరపున ఓబీసీ విభాగం చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నారు.

## సీతంలో శారీరక, సాంకేతిక సమతౌల్యముపై అవగాహన కార్యక్రమం



మాధవధార, అక్టోబర్ 5, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శారీరక, సాంకేతిక సమతౌల్యముపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, విజయనగరం బి.వెంకటరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శారీరిక, మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని, అలాగే విద్యార్థి దశ నుంచి అందరూ వ్యాయామం చేయాలని, సాంకేతికతను సక్రమంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలలో వీడియోలు చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని, పుస్తకాలు చదివే అలవాటును మర్చిపోతున్నారని, కాబట్టి మీరంతా మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, పుస్తకాలు మంచి స్నేహితులుగా ఉంటాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లల కోసమే బ్రతుకుతారని, చెడు సహవాసాల వలన కొంతమంది ఆత్మహత్య చేసుకొని తల్లిదండ్రులకు బాధను మిగిల్చుతున్నారని, విద్యార్థులు జీవితము విలువను తెలుసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు చెప్పిన గురువులు మన జీవితంలో మనకు అవసరం అని, అందరితోనూ స్నేహం చేయడం మంచిది కాదని నిజమైన స్నేహితులు ఒకరు ఉన్నాచాలని అన్నారు. స్నేహంలో మూడు రకాలని విఫల స్నేహం, సఫల స్నేహం, సుఫల స్నేహం అని వాటిని వివరించారు. విఫల స్నేహానికి ఉదాహరణ ద్రోణాచార్యులు ద్రుపదుడు, సఫల స్నేహానికి కర్ణుడు దుర్యోధనుడు, సుఫల స్నేహానికి కృష్ణుడు, కుచేలుడు ఉదాహరణలు అని విద్యార్థులకు వివరించారు. కొంతమంది చెడు స్నేహం వలన మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని, ఆ మత్తులో విచక్షణ లేకుండా తప్పుడు పనులు చేస్తున్నారని, ఇది సమాజానికి ప్రమాదకరమని, మీరంతా మంచి విద్యార్థులుగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డి.వి.రామమూర్తి, మొదటి సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎల్ పురంలో భక్తిశ్రద్ధలతో మరిడిమాంబ పండగ



గొలుగొండ, అక్టోబర్ 5,ప్రభాతవార్త

మండలంలో మేజర్ పంచాయితీ ఏఎల్ పురంలో శ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ జాతర మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు అమ్మవారి గుడికి తరలివచ్చి తమ మొక్కులను సమర్పించేందుకు క్యూలైన్‌లో బారులు తీరారు. కృష్ణాదేవి పేట ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ పద్ధతి పాటించే విధంగా ఏర్పాట్లు చేశారు. గ్రామ పెద్దలు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ ఆధ్వర్యంలో పండగ ఏర్పాట్లు ఘనంగా చేశారు. గ్రామదేవత కావడం మండలంలోని పెద్ద గ్రామం కావడంతో భక్తుల సంఖ్య వేలల్లో ఉంది. దీంతో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రతి భక్తుడికి అమ్మవారి దర్శనం కలిగేలా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అలాగే గ్రామ దేవత పండగ కావడంతో బంధువులు, ఆడపడుచులు, వివిధ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న ఉద్యోగులు ఎల్లకు తరలివచ్చి అమ్మవారి పండుగను ఆస్వాదించారు. గురువారం సాయంత్రం భారీ ఊరేగింపుతో డప్పుల మోతతో అమ్మవారి సంబరం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు పండగ వాతావరణం ఆహ్లాదకరంగా ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, ముఖ్య నాయకులు యువత, మహిళలు భారీగా తరలివచ్చి అమ్మిదో అమ్మవారిని దర్శించుకున్నారు.

## పేదలకు వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష : ఎంపీపీ గజ్జలకు మణికుమారి



గొలుగొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆరోగ్య పరిరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నారని ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. కొంగ సింగి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమంతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా పాటుపడుతుందని ప్రతి పేదవాడికి ఇటువంటి వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మని అన్నారు. వైద్య బృందం ప్రతి సచివాలయంలో ఒకరోజు మెడికల్ క్యాంపు నిర్వహించి సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలన్నిటికీ వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్లు హరి ప్రవీణ్, గాయత్రి ఆధ్వర్యంలో వైద్య బృందం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలతో పాటు మందులు కూడా అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎలమంచిలి వరహాలు బాబు, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈఓపిఆర్డి రఘురాం, కార్యదర్శి నాగేంద్ర కుమార్, ప్రత్యేక వైద్య బృందం సభ్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## జగనే ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలో ప్రజలకు వివరించాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని అమలు చేయడంలో భాగంగా గొలుగొండ మండలానికి సంభందించి మండల స్థాయి సమావేశం గురువారం నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు లెక్క సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, గృహ సారథులు, వాలంటీర్లు ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలంటే అనే ప్రచారం, జగనన్న ప్రభుత్వం చేసిన నిజమైన అభివృద్ధిని ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 2024 ఎన్నికలకు మళ్లీ బూటకపు హామీలతో వస్తున్న చంద్రబాబు గురించి తెలియజేయాలన్నారు. ప్రతి ఇంటికి ఏదోవక రకమైన మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేశారన్నారు. రాష్ట్రాన్ని సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థతో దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత జగన్‌కో దక్కుతుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి వందల కోట్లు విడుదల చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనమోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, ఎంపిపి మణికుమారి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లోచల సుజాత, యూత్ ప్రెసిడెంట్ రామకృష్ణంనాయుడు, రైతు సంఘం నాయకులు పోలిరెడ్డి రాజుబాబు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి బోరు ప్రారంభం...



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నక్కపల్లి సచివాలయం పరిధిలో ఉన్న రెల్లి కాలనీ వద్ద మండల పరిషత్ నిధుల నుంచి ఏర్పాటుచేసిన మంచినీటి బోర్డును పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు గురువారం గడపగడప కార్యక్రమంలో భాగంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగభూషణం, అల్లాడ రమణబాబు, అమరపల్లి శ్రీహరి, ముద్దా సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు విడుదలయ్యే వరకు పోరాటం ఆగదు



ఎస్.రాయవరం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

అక్రమ కేసులో జైలుకెళ్ళిన తమ అధినేత చంద్రబాబు విడుదల య్యే వరకు పోరాటం ఆగదని పాయక రావుపేట నియోజకవర్గ తెదేపా పార్టీ పరిశీలకుడు యనమల కృష్ణుడు అన్నారు. గురు వారం సాయంత్రం గుడివాడ గ్రామంలో బాబుతో మేం సైతం కార్యక్రమం లో భాగంగా కాగడా ప్రదర్శనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏ విధమైన ఆధారాలు లేని కేసులో కుట్రపూరితంగా ఇరికించి జైలులో పెట్టడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమన్నారు. తాను ఏ తప్పు చేయలేదని అందుకే తనకు బెయిల్ పై కాకుండా కేసు లేకుండా బైటకు వచ్చేవరకు చంద్రబాబు భీష్మించుకు కూర్చున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యురాలు అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పరిపాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. త్వరలోనే రాష్ట్రానికి సైకో పాలన నుండి విముక్తి కలిగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన సైకో జగన్ ప్రజల నెత్తిన అప్పుల భారం మోపా డన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలశాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, పెదిరెడ్డి శ్రీను, గుర్రం రామకృష్ణ, నల్లపరాజు వెంకటరాజు ఆకేటి శాంతి, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు ఉండకూడదు ఉంటే పరిష్కారమే : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత సమస్యలు అంటూ ఉండకూడదని ఉంటే తక్షణమే పరిష్కరించడమే ఈ గడప గడప కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన గడప గడపకు కార్యక్రమంలో భాగంగా గురువారం నక్కపల్లి పట్టణంలోని పలు వీధుల్లో ప్రజలను కలసి ప్రభుత్వం చేపట్టిన పథకాలు అందుతున్న పథకాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావడం ఖాయమని పలువురు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఏ సమస్యలైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కోల్నాటి నానాజీ, అల్లాడ కొండబాబు, సురేష్, కోలనాటి దుర్గాప్రసాద్, దేవవరపు వెంకట సత్తయ్య, ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, ఏవో దెందుకూరు సీతారామరాజు, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఏఈలు కృష్ణ, నాగభూషణంలతోపాటు పలువురు మండల స్థాయి అధికారులు, గ్రామానికి చెందిన అల్లాడ రమణ బాబు, అమరపల్లి శ్రీహరి, హనుమంతు పాల్గొన్నారు.

## 7న డా.కంభా రవిబాబు



అరకులోయ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

శాసనమండలి సభ్యులుగా మొదటిసారి 7న అరకువేలి విచ్చేయుచున్న జన హృదయనేత డా.కంభా రవిబాబుకి హృదయ పూర్వక జన స్వాగతం పలకడానికి స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొంటారని వైసీపీ సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు, ముఖ్య నాయకులు తెలిపారు.



**నక్కపల్లి పట్నంలో గురువారం రెండో రోజు కొనసాగిన గడపగడప కార్యక్రమంలో ఒక వ్యక్తిని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు ఎత్తుకొని తనకు పెన్షన్ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దయవల్ల బ్రతుకుతున్నానని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేసిన దృశ్యం. ఆయనతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఉన్నారు...**

**(నక్కపల్లి- ప్రభాతవార్త)**

## తారు రోడ్ల నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

నగర ప్రజలకు మౌలిక వసతిలో కల్పించేందుకు జగనన్న ప్రభుత్వం అను నిత్యం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 3వ జోన్ 15వ వార్డు పరిధిలోని హెచ్ బి కాలనీ సింహాద్రిపురం నందు సుమారు రూ. 97లక్షలతో తారు రోడ్లు నిర్మాణానికి పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనా రాయణ కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్దే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని 15వ వార్డులో సింహాద్రిపురంప్రాంతంతో రెండు తారు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసామని తెలిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన సాగిస్తారని తద్వారా విశాఖనగరంతో పాటు ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇప్పటికే విశాఖ నగరంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్ల ఆధునికరణ జంక్షన్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి అనునిత్యం కృషి చేస్తున్నారని తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని పేద ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జోనల్ కమిషనర్ విజయలక్ష్మి జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

58వ వార్డులో వార్డ కార్పొరేటర్ గులిగిందల లావణ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం ములగాడ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పశ్చిమ నియోజవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనందకుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్రంలో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి పౌరులందరికీ వారి ఇంటి వద్ద ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటి తలుపు తట్టి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయమని అనాన్నరు. వైద్య రంగంలో విప్లమాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి దక్కుతుందని ఆయన తెలిపారు. ఐదు దశల్లో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అ సందర్భంగా ఆయన కోరారు. ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. పరీక్షలు చేయించుకుని వెళ్లిపోవడమే కాకుండా నిరంతరం వైద్యులు సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు మిమ్మల్ని పర్యవేక్షించి మీకు సలహాలు సూచనలు ఇచ్చి ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించి ఇంటికి వచ్చేవరకు బాధ్యత తీసుకోవడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించే ప్రాంతాల్లో ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా తన వంతుగా కల్పిస్తానని ఆయన సిబ్బందికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న అన్ని గదులను పర్యవేక్షించారు. వైద్యులతో మాట్లాడి అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పరీక్షలు నిర్వహించుకున్న ప్రజలతో మాట్లాడి వారిఇక జగనన్న ఆరోగ్య సురక్ష కిట్టులను అందజేశారు. ముందుగా వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి ఆనైన్లో ఎంటర్ చేయడం జరిగింది. ఈకారయ క్రమంలో జోన్ 5 జోనల్ కమిషనర్ కృష్ణ, 58వ వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ ప్రత్యేక అధికారి ఉమావతి ఈ ప్రసన్న జేసీఎస్ కన్వీనర్ కన్నబాబు క్లస్టర్ మండల అధ్యక్షులు అంగ రాంప్రసాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చుక్క వరలక్ష్మీ, తోనంగి వెంకటరమణి ఏఎన్ఎంలు వైద్యులు వైద్య ఆరోగ్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 25వ వార్డులో టీడీపీ ఆధ్వర్యంలో నిరసన, రిలే దీక్షలు

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా గురువారం మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఉత్తర నియోజ కవర్గం 25వ వార్డు సీతంపేట వినాయకగుడి వద్ద వినూత్నంగా జైలు సంకెళ్లతో అరెస్టుకు ప్రతిబింబించే విధంగా నిరసన ప్రదర్శన , రిలే నిరాహార దీక్ష కార్యక్రమం 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడమైనది ఈసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త పసుపులేటి ఉషా కిరణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు లొడగల కృష్ణ సనపల వరప్రసాద్, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విజయబాబు వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవికుమార్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని మాయమాటలు చెప్పి మోసం చేసి 151సీట్లతో అధికారంలోకి వచ్చి మాట ఇచ్చి మడం తిప్పే విధంగా జగన్మోహన్‌రెడ్డి ఎవరైనా అధికారంలోకి వస్తే మంచి పనితో మొదలుపెడతారు కానీ ఆయన సైకోబుద్ధితో ఏ సీఎం అయినా మొట్టమొదటి రివ్యూలో అభివృద్ధికి భిన్నంగా ప్రజా వేదిక కూల్చివేయడం తీసుకొని దాన్ని కూల్చి అన్యాయంగా ప్రజా వేదికను కూల్చివేసి ఆయన ప్రచారంలో ఎన్నో హామీలు ఇచ్చి దాదాపు హామీలన్నీ లెక్కవేస్తే దాదాపు 1000హామీలు ఇచ్చి వాటన్నింటిని కలిపి నవరత్నాలు అని పేరు పెట్టి ఇటు నేను ఇచ్చిన 9రకాల హామీలు మాత్రమే అని చెప్పి వంద శాతం అమలు చేస్తామని చెప్పి నర్గకంగా నిస్సిగ్గుగా తాను చెప్పిన నవరత్నాలలో 98.5శాతం అమలు చేశామని చెప్పుకుంటున్నారు ఆయన నవరత్నాల్లో భాగంగా మద్యపాన నిషేధం అమ్మఒడి, అందరికి ఇల్లు , అందరికీ ఉపాధి లాంటివి అన్నీ కూడా నేడు ఎక్కడ అమలు పరిచారో నిరూపించాల్సిందిగా కోరుచున్నాము సంపూర్ణ మద్యపాన నిషేధం అని కోట్లు గడిస్తున్న నీవు నిజాయితీపరుడవా అని నిలదీయాలి. అమ్మఒడి అని చెప్పి మెలిక పెట్టి అమ్మ ఒడి అంటే అమ్మ ఒక్కటే పిల్లలిద్దరూ ఉన్న ఒకరికి ఇచ్చేది అని చెప్పి అక్కడ మెలిక పెట్టి ఆ పథకాన్ని అమలులో ఉన్నాయని చేయడం, ఏ ఒక్క హామీలు వంద శాతం పూర్తి చేయొస్తే బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. మీరు దీక్షలు చేశారు, పోరాటాలు చేశారు. ప్రత్యేక హోదా ఏ విధంగానైనా వస్తుందని ఎలాగైనా సాధిస్తానని రైల్వే జోన్ తీసుకొస్తాము అని ఎన్నో మాయమాటలు చెప్పి అనేక రకాల అవకాశవాదాలు చెప్పుకున్నారన్నారు. ఆనాడు పోలవరం చంద్రబాబు హయాంలో 75శాతం పూర్తయితే ఈ నాలుగున్నరేళ్లలో ఈజగన్ ప్రభుత్వం కేవలం 4శాతం మాత్రమే పూర్తి చేయగలిగింది అదేవిధంగా మెట్రో రైలు సంగతి మీకు తెలుసు కొత్త పరిశ్రమ సంగతి మీకు తెలుసు మొన్న లూలూ కంపెనీలు కంపెనీ 2వేల కోట్ల రూపాయలతో షాపింగ్ మాల్ మల్టీప్లెక్స్‌లు ఎన్నో నిర్మాణం చేసి ప్రత్యక్షంగా 5వేల మందికి పరోక్షంగా ఉపాధి కలిగే అవకాశం వస్తే ఒప్పందం చేసుకుంటే అప్పట్లో చంద్రబాబు ఒప్పందం చేసుకుని తెస్తే ఈ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత లూలూ వారు మేము చెప్పే ఒక్క జన్యులో ఈ రాష్ట్రానికి రామని చెప్పి పారిపోతే పక్క రాష్ట్రం వాళ్లు తెలంగాణ ఆ కంపెనీకి పూర్తి మద్దతు సహాయ సహకారాలు అందించి నేడు కాంప్లెక్స్‌లు మల్టీప్లెక్స్‌లు ఎన్నో మాల్స్‌ను నిర్మించుకుని ప్రారంభించుకున్నారు. అదేవిధంగా అమర్‌రాజా బ్యాటరీస్ కంపెనీ కూడా హైదరాబాద్ వెళ్లిపోయింది. మరి ఈరోజు జగన్మోహన్‌రెడ్డి కి వచ్చే ఎన్నికల్లో ఓడిపోతాం ఎక్కడికి వెళ్లినా నెగిటివ్ రిపోర్ట్స్ వస్తున్నాయి ఎవరిని అడిగినా మీ ప్రభుత్వం తిరిగి రాదని చెప్పే నేపథ్యంలో రాజకీయ కక్షతో 40 సంవత్సరాల రాజకీయ జీవితం గల ఒక లెజెండరీ పర్సనాలిటీ కేంద్రంలో ప్రధానమంత్రి గవర్నర్ల నియామక నిర్ణయాలలో ప్రధాన పాత్ర పోషించిన సీనియర్ విజనరీ లీడర్ చంద్రబాబును అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులో అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరిగింది. అసలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనేది 2014లో నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్లో నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏ విధంగా అభివృద్ధి చెందాయి తెలుసుకుని ఏపిఎస్ఎస్‌డి సి తో కూడిన ఒక కమిటీని గుజరాత్ పంపించడం జరిగింది. వాళ్లు గుజరాత్ వెళ్లి అక్కడ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఫలితాలు చూసి ఉపాధి అవకాశాలు చూసి మూడు రోజులు చూసి వచ్చిన తర్వాత స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ 90శాతం సిమెన్స్ కంపెనీ నుంచి 10శాతం రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెట్టుబడి పెడితే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ప్రపోజల్ ప్రతిపాదించారు వెంటనే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కి కావలసిన గైడ్లెన్స క్యాబినెట్ ఆమోదం అసెంబ్లీలో బడ్జెట్ ఆమోదం పొందిన తర్వాత సిమెన్స్ డిజైన్ టెక సంస్థల ద్వారా పెట్టుబడులు పెట్టి దాదాపు 2లక్షల 18వేల మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అందులో 70వేల మందికి ఉపాది కలిగింది. మొన్న ఈ మధ్య ఆంధ్ర యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా 6వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్లర్ చెప్పడం జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎలా పనిచేసింది ఏవిధంగా ట్రైనింగ కార్యక్రమాలు చేసింది ఉపాధి అవకాశాలు ఏ విధంగా కలిగాయిని ఒక వీడియో తీయించి సిమెన్స్, డిజైన్ టెక్ కంపెనీ వారు ఆ వీడియో రికార్డు చేసి పంపడం జరిగింది. కేంద్ర మంత్రి గౌతమ్ రెడ్డి స్వయంగా ఏయూ విజిట్ చేసి వైస్ ఛాన్సలర్ వరప్రసాద్, చైర్మన్ మధుసూధన్‌రెడ్డి అందరూ కలిసి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను పరిశీలించి బాగా పనిచేస్తుందని సర్టిపై చేవారు. అంతేకాకుండా జగన్మోహన్‌రెడ్డి పేపర్లో ఒక యాడ్ ఇచ్చారు. సంవత్సర కాలంలో ఏపి రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేశామని ఆడ ప్రకటించారు. ఎటువంటి ప్రయత్నాలు చేసినా ఎటువంటి ట్రిట్లు ప్రదర్శించినప్రజలకి అంతా తెలుసనని చంద్రబాబునాయుడు అరెస్టు అయితే సంబంధం లేని వాళ్లు కూడా వృద్ధులు, మహిళలు రిటైర్డ్ ఎంప్లాయిస్ యువత అందరూ కూడా ఎన్నో రకాలుగా నిరసనలు తెలియజేస్తున్నారు. బెయిల్ అడిగిన వెంటనే బెయిల్ వచ్చేది కానీ బెయిల్ అడగకుండా ఆయన కేసును కొట్టేయమని అడగడంలో చంద్రబాబు నాయుడుకి ఈ కేసుపై ఉన్న నమ్మకం గురించి తెలుస్తుంది చంద్రబాబు నాయుడు త్వరలో బయటకు రావడం ఖాయం భారీ మెజారిటీతో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయి తీరుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఎంపీగా రంగంలోకి జూనియర్ చింతకాయల

7వ పేజీ తరువాయి..

అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్. రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడుగా పేరు సంపాందించారు. రాజకీయాల్లో ఏమాత్రం తగ్గకుండా తనదైనశైలిలో జనంలోకి దూసుకుపోవడం విజయ్ కు ఉన్న ప్రత్యేకత . అయితే, గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి విజయ్ ఆశక్తిగా కనబరిచిన అవకాశం లభించలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా విజయ్‌ను ఎంపికచేశారని వార్త విశాఖ ఉమ్మడి జిల్లాలో అయ్యన్న అభిమానులు, బీసీ సంఘాలలో నూతనోత్సాహాన్ని నింపిందని పార్టీ వర్గాలు అంటున్నాయి.అయ్యన్న కుటుంబం ఆరుదశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంది. ఆరుదశాబ్ధాల చింతకాయల రాజకీయ చరిత్రలో మరొక ప్రజా నాయకుడు ఎన్నికల సమరానికి సిద్ధం అయ్యారని , రాజకీయ పరిశీలకులుపార్టీ శ్రేణులు వా ఖ్యానిస్తున్నాయి.

## తేదేపా ఇండియా కూటమిలో భాగమే

7వ పేజీ తరువాయి..

టచ్‌లో ఉన్నారన్నారు. సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, 3008 కోట్లతో ఏర్పాటు కానున్న 13 వేర్వేరు ప్రాజెక్టులకు సీఎం పర్చుల్‌గా శంకుస్థాపన , భూమిపూజ నిర్వహించారని ఆయన చెప్పారు. ఆరు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావటంతో 7 వేల మందికి పైగా స్థానికులకు నేరుగా ఉపాధి లభిస్తుందని, ఆహారశుద్ధి యూనిట్లతో 91వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.జీపిఎస్‌పై జాతీయస్థాయిలో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి మేలు చేసేలా జీపీఎస్ ప్రశంసలు అందుకుంటుందన్నారు. ఈ విషయంపై ప్రముఖ ఆంగ్ల పత్రిక మింట్ బ్యానర్ కథనం ప్రచురించిందన్నారు. 2004 పెన్షన్ సంస్కరణలు కాపాడుతూనే ప్రభుత్వం జీపీఎస్ తెచ్చిందన్నారు. ఉద్యోగులకు 50శాతం పెన్షన్ గా ్యరెంటీ, డిఆర్, ఉద్యోగులకు హెల్త్ స్కీం జీపీఎస్‌లో అదనం అని అన్నారు. పాత పెన్షన్ స్కీంకు వెళ్తే భవిష్యత్ లో రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తుందన్నారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుపై తీసుకున్న నిర్ణయంపై 2030 నాటికి ఏపీ నుంచి పసుపు ఎగుమతులు 1 బిలియన్ డాలర్లకు పెరగనున్నాయని ఆయన చెప్పారు. తాను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కి చైర్మన్ ఉన్న సమయంలో చేసిన సూచనలు పరిగణలోకి తీసుకొని ఆమోదించినందుకు సంతోషిసు_న్నానని అన్నారు.

## జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే మన లక్ష్యం

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం నక్కవాని పాలెంలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయాన్ని విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, అల్లూరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఆడారి ఆనంద్‌కుమార్ గురువారం సాయంత్రం ప్రారంబించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీరు ముందుగా దివంగత నేత ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహదానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడమే మన ముందున్న లక్ష్యం అని అభిప్రాయపడ్డారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అమలపరుస్తున్నారని అన్నారు. ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా కుటుంబ సభ్యులతో ఉండాలని లక్ష్యంతో ఇప్పుడు మరల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డికి పశ్చిమంలో ఆనంద్‌కుమార్ కి సాటి ఎవరూ లేరని వై.వి.సుబ్బారెడ్డి కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడూ కలవాలనుకుంటే అప్పుడు నేరుగా వెళ్లి కలిసి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడే నాయకుడు మీకు దొరకడం గొప్ప అదృష్టమని సుబ్బారెడ్డి అన్నారు. ఆడారి ఆనంద్‌కుమార్ గెలిపిస్తే నియోజకవర్గం లో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తారని ఆయన హమీ ఇచ్చారు. ఏ పదవి లేకుండా తన సొంత నిధులు వెచ్చించి మరి పేదల కష్టాలు తీర్చేటువంటి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యే అయితే ఇంకెంత చేస్తారో అనేది మీ ఊహకే వదిలేస్తున్నానని అన్నారు. వాలంటీర్లు సచివాలయ వ్యవస్థను పెట్టి అవినీతికి తావు లేకుండా చూడటం ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆడారి ఆనందకుమార్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టడానికి న్నికల ముందు టీడీపీ నాయకులు వస్తారని ఆయన ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కష్టం అంటే పలికే వ్యక్తి అని వైవి సుబ్బారెడ్డి అన్నారు. ఇప్పటికే రూ. 45కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముఖం చాటేసే నాయకుల్ని మరలా గెలిపిస్తారో ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకులను గెలిపిస్తారో మీరు ఆలోచించకోవాలని ఆయన ప్రజల్ని కోరారు. ఈసందర్భంగా ఆర్పీలకు సంబంధించి జీతాలు యూనిఫామ్ వ్యక్తి గత భీమా కల్పించాలని కోరుతూ ఆర్పీలు తరపున అదేవిధంగా కొండవాలు ప్రాంతాల్లో సుమారు రెండు కోట్లు అభివృద్ధి పనునలు త్వరితగతిన జరిగే విధంగా చర్యలు తీసికోవాలని వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ నియోజకవర్గంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు, క్లస్టర్ మండల అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు కన్వీనర్లు, వాలంటీర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## గృహ సారథులే పార్టీకి వెన్నెముక

విశాఖపట్నం అక్టోబర్ 5, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు గృహ సారధులే కీలకమని ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన సీఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ గృహసారదులు పాత్రపై తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంపీ ఎంవివి సత్యనారాయణ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి , జిల్లా ప్రెసిడెంట్ కోలా గురువులు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, పార్టీ నాయకులు జి వెంకటేశ్వరరావు, 10నుంచి 13వరకు వార్డు కార్పొరేటర్లు డైరెక్టర్లు, సీనియర్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ బలోపేతం చేసేందుకు గృహసారధులే కీలకమని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలు ఇంటింటికి తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకొని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు అందరూ సమిష్టిగా కృషి చేస్తే విజయం మనదేనని తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ తూర్పునియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అందరూ సాయిశక్తులుగా కృషి చేయాలని ప్రభుత్వం పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ప్రతి కొన్ని కుటుంబాలకు గృహసారదులను నియమించి వారి ద్వారా సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని తెలిపారు.

## మహిళల అభివృద్ధికి పెద్దపీట

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి

ఈ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్ అన్నారు. గురువారం స్థానిక హోటల్‌లో మహిళా పారిశ్రామిక వేత్తల వర్క్‌షాపు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ముఖ్యంగా మహిళా పారిశ్రామిక వేత్తలకు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందించనున్నదన్నారు.మహిళలు వివిధ వ్యాపార రంగాలలో విభిన్న ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.రాష్ట్రంలో 36 ఇన్క్యుబేషన్ సెంటర్లు ఉన్నాయని, ఎంటర్‌ప్రీనూ ్యర్స్ అభివృద్ధికి విజయవంతం కావడానికి, మెంటారింగ్ , నెట్ వర్కింగ్ అంశాలను వివరించారు. మహిళలకు వ్యాపార రంగానికి చెందని నాలెడ్జ్, మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ అవసరమన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత_లగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. పరిశ్రమల స్థాపన, అభివృద్ధి ఎంతగానో జరుగుతుందన్నారు. పెట్టుబడులు, సాంకేతికత, శిక్షణ తదితర అంశాలలో సమస్యలను అధిగమించాల్సి ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యాపారంలో అభివృద్ధి సాధించవచ్చున్నారు. ఏపీ ఇన్నోవేటివ్ సొసైటీ కింద ఎన్నో ప్రణాళికలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపనకు 65వేల చదరపు అడుగుల స్థలం అందుబాటులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారు్లు, మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి అమర్‌నాధ్ సమక్షంలో ,పరిశ్రమల కార్యదర్శి కోనశశిధర్ సమక్షంలో పలువురు పారిశ్రామిక వేత్తలు ఎంఒయులు కుదుర్చుకున్నారు. ఎడ్వంచర్ స్కూల్ ప్రవేటు లిమిటెడ్, ఎనైనీ వెంచర్స్ ప్రవేట్ లిమిటెడ్, హెడ్ స్టార్ట్ నెట్ వర్కు ఫౌండేషన్ , ఉయ్ ఫౌండర్ సర్కిల్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలు ప్రభుత్వంతో ఎంఒయులు చేసుకున్నాయి.

## ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదం

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వార్డులలో రూరల్‌లలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా చేయి పట్టుకొని నడిపించి జనం ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం తోపాటు వాటిని పరిష్కరించే బహుత్తమైన జగనన్న సురక్ష కారయక్రమంకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం విదితమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ని శనివారం నుంచి నిర్వహించడానికి భీమిలి నియోజకవర్గం లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిరంతర పర్యవేక్షణఅనే దశల్లో నిర్వహించడం జరుగుతుందని అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనా ఆలోచనా విధానం లో వైద్య విధానంలో దేశంలోనే మిగతా ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహాలో ప్రజలు ఆరోగ్యంపై ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలతో కూడిన వైద్య కార్యక్రమం చేసే సాహసం ధైర్యం చేయలేదని ఇలా చేయడం ఒక్క జగనన్న ఆలోచనకే సాధ్యం అయిందని పేద మధ్యతరగతి బుడుగు బలహీన వర్గాల ప్రజలకి మంచి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఇప్పటికే రాష్ట్రంలో పల్లె పట్టణాలు లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టి నైపుణ్యం కలిగిన వైద్యులును ఏర్పాటు చేసామని దీని వలన ఖరీదైన వైద్యం అందక మరణాలు పాలు అయ్యే ప్రతీ పేదవారికి వైద్యం అందించామని ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ద్వారా ప్రతీ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేసి వైద్యం చికిత్స తో పాటు ఉచితంగా మందులు అందివ్వడం జరిగిందని వైద్యం విషయంలో తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న రెండు అడుగులు వేసి సుభిక్షమైన పాలన అందిస్తున్నారని అన్నారు. అన్ని చోట్ల లలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్ లను సందర్శించడం జరిగింది. నియోజకవర్గం మొత్తం మీద ఈ దినం వందల సంఖ్యలో ప్రజలు ఆరోగ్య సురక్ష కార్యక్రమం కి హాజరై పలు రకాలైన వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. వైద్య పరీక్షలు అనంతరం ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలుకు అవసరం ఉందని వైద్యులు ధృవీకరించారు. ఈకార్యక్రమంలో వైద్యులు వైద్య బృందం వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జిలు ప్రెసిడెంట్ లు మండలం యంపిపి ,జెడ్పిటీసీ లు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలనేది బిజెపి విధానం

జగదాంబ, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి సర్కారుపై సిపిఎం పొలిట అఖిల భారత ప్రధానకర్యదర్శి సీతాఆం ఏచూరి విమర్శలు గుప్పించారు. వైజాగ్‌స్టల్‌ప్లాంట్‌ను అమ్మాలనే బిజెపి విధానం. అమ్మడాన్నిఉపసంహారించే వరకుమేము పోరాడుతాం.గంగవరం పోర్టును ప్రైవేటీరణ చేసారు. మోదీసర్కారు వచ్చినప్పటి నుంచి ప్రైవేటీరణలను చేస్తుంది. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలోఎపికి ప్రత్యేక హోదా.ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని మేము కోరాం. మాప్రభుత్వం వస్తే... ఐదేళ్లుకాదు, 10ఏళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని నాడు వెంకయ్య నాయుడు అన్నారని వివరించారు.ఏమైందో అందరికి తెల్సు నన్నారు. ప్రైవేట్‌వ్యక్తులకు రునాలుమాఫీ చేసారు. స్టీల్‌ప్లాంట్‌కి ఎందుకు అలా రుణాలను మాఫీ చేయలేదని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ లాభాల బాట పట్టించవచ్చు..కనీ బిజెపి అలా చేయడం లేదు. విశాఖ స్టీల్‌పాలంట్ ఉద్యమానికిమేము సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలకు యజమానులు ప్రలు..పాలకులు, ఉద్యోగస్తులు, యజమానులు ఇబ్బందులుకల్గితే.. ఉద్యోగాలు పోతాయని నేటి పాలకులు గుర్తు పెట్టుకోవాలన్నారు. మన దేశాన్ని మోదీ తాకట్టుపెడుతున్నారు. దేశంలో ధరలు, నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతున్నాయి.ప్రస్తుతం చెడ్డవారి చేతుల్లో అమృతం ఉంది. దానిని మంచివారు తీసుకోవాలి.చెడ్డ వారిని గద్దెదించి దేశాన్ని కాపాడుకోవాలి స్టీల్‌ప్లాంట్ అమర వీరులకు జోహార్లు అర్పిస్తునా న్నమన్నారు. ఇండియాకూటమి...28 పార్టీల తరుపునుంచి స్టీల్‌పాంట్‌ను కాపాడుతామని హామీ ఇస్తున్నామన్నారు. విశాఖ ఉక్కు...ఆంధ్రుల హక్కు ..దేశంహక్కు... ఇదిదేశ సంపద...అందరూ కాపాడాలి. రైతుచట్టాలను ఉపసంహారించినట్లే... స్టీల్‌పా ంట్ ప్రైవేటీకరణను ఉపసంహారించుకోవాలి అని సీతారాం ఏచూరి అన్నారు.

## ప్రస్తుత పరిశ్రమతో పాటు చాంబర్ గత భవిష్యత్తు కార్యకలాపాల సమీక్ష

విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

వైజగపటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ విజయనగరం, యూత్ వింగ అండ్ ఉమెన్స్ వింగ్ చాంబర్ ఆప్ కామర్స్ గురువారం నగరంలోని ప్రముఖ హోటల్ నందు ప్రస్తుత పరిశ్రమతో పాటు చాంబర్ యొక్క గత భవిష్యత్తు కార్యకలాపాలను నిర్వహించారు. నేడు వ్యాపార సంఘం ఎదుర్కొంటున్న దృష్టాంతం , సమస్యలు సవాళ్లు ఈసమావేశానికి సంయుక్తంగా సుదర్శన్ స్వామి మంగళగిరి, అధ్యక్షుడు విసిసిఐ, ప్రకాష్ అధ్యక్షుడు విజయనగరం ఛాంబర్ అధ్యక్షత వహించారు. ఇంటరాక్టివ్ ఫోరంలో85మంది కి పైగా సభ్యులు పాల్గొన్నారు. కార్యదర్శి విసి సిఐ ఎం డి రియాజ్ ఖాన్ హానరరీ సెక్రటరీ విసిసిఐజీజా వల్సరాజ్ మహిళల వింగ్ విసిసిఐ ప్రెసిడెంట్ సంధ్య గోడే మహిళల వింగ్ విసిసిఐ వైస్ ప్రెసిడెంట్ రోహిత్ కంచర్లా యూత్ వింగ విసిసి ఐ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ కాపుగంటి విజయనగరం ఛాంబర్ అధ్యక్షుడు రవ్వా శ్రీనివాస్ విజయనగరం ఛాంబర్ కార్యదర్శి కార్తీక్ గుడిసా యూత్ వింగ్ విజయనగరం ఛాంబర్ అధ్యక్షుడు వెంకన్న బాబు కేదగార్సెటీ యూత్ వింగ్ కార్యదర్శి విజయనగరం ఛాంబర్ జ్యోతి గుడిసా మహిళల వింగ్ ఇన్‌చార్జి హాజరయ్యారు. వి సి సి ఐ సభ్యుల కంపెనీ ప్రతినిధి విన్సన్ ఎస్ కే ఆడమ్స్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లూయెంట్ గ్రిడ పరిమితం చేయబడింది. అన్ని పరిశ్రమ కమిటీ విభాగాలు విజయనగరం వద్ద చాలా చురుకుగా నిమగ్నమైనప్పుడు ఐటీ ఉప కమిటీ అయితే విజయనగరం ఛాంబర్ కామర్స్ లో స్థాపించబడింది. విజయనగరం ఐటీ హబ గా స్థాపించే ప్రణాళిక గొప్పది ఇది పలాసా నుంచి విజయనగరం జిల్లాల వరకు భారీ సంఖ్యలో విద్యావంతులైన యువత ఇది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఒక వరం వలె పనిచేయడమే కాక ప్రాంతం ఆర్థిక వృద్ధికి కూడా దారితీస్తుంది మొత్తం వికేంద్రీకృత ఐటీ క్లస్టర స్థాపించవచ్చు. ఏపీ జిడిపికి దోహదం చేస్తుంది సంబంధిత వాటాదారులతో ఈ జిల్లాల సర్వే చేసిన తరువాత ఒకవివరణాత్మక ప్రణాళికను రూపొందించవచ్చు, ఐటీ మంత్రికి , తరువాత వారి పరిశీలన కోసం మా ముఖ్యమంత్రికి సమర్పించవచ్చు 1931లో స్థాపించడడిన విసిసిఐ , ఉమెన్స్ వింగ్ రెండూ వ్యక్తిగత వ్యాపార కార్యకలాపాలు ఛాంబర్ కార్యకలాపాలపై సమూహ చర్చలు జరుపుతాయి యూత్ వింగ్ గ్రూప్ నేతృత్వంలో రోమిత్ నేతృత్వంలో ఉన్నారు. కంచర్లా విసిసిఐ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ భవిష్యత్తు సంఘటనల కోసం ఆహ్వానాలను విస్తరించడంపై చర్చలు జరిపారు. సంయుక్త సారాంశం సమావేశంతో సుదర్శన్‌స్వామి మంగళగిరి అధ్యక్షుడు విసిసిఐ , ప్రకాష్ విజయనగరం ఛాంబర్ ఈ పరస్పర్ చర్యను ముగించారు విసిసిఐ ప్రెసిడెంట్ అతని బృందం విసిసిఐ తరపున విజయనగరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసర్ బేరర్‌కు వారి ప్రశంసల మెమెంటోలను అప్పగించారు ఈ సందర్భంగా రియాజ్ ఖాన్ కోశాధికారి విసిసిఐ కృతజ్ఞతలు తెలిపారు.

## సూరంపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

రాజవొమ్మంగి, అక్టోబరు 5, ప్రభాతవార్త :



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పంచాయతీ సూరంపాలెం గ్రామంలో గురువారం జగపన్న ఆరోగ్య సురక్ష సర్వేని వైద్యసిబ్బంది చేసారు. 174 మందికి బిపి, సుగర్, హెచ్‌బి వైద్యపరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌వి లోసుల లక్ష్మమ్మ, యం. యల్.హెచ్.పి రామారావు, ఎఎన్ఎమ్ భవాని, మహేశ్వరి. హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, ఆశ చెల్లయ్యమ్మలు విధులను నిర్వహించారు.

## బర్త్ వెయింటింగ్ హాల్స్‌ను వినియోగించుకోండి




### పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపు

పాడేరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

జుప్రభుత్వం ప్రతీ గ్రామనికి రహదారి సదుపాయం కల్పించేందుకు ప్రయత్నిస్తుందని అయితే అన్ని గ్రామాలకు ఒకేసారి రహదారులు నిర్మించడం సాధ్యం కాని పని అని క్రమేనా దశలవారీగా జరుగుతూ ఉంటుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు.పాడేరు మండలం లగశపల్లి గ్రామంలో బర్త్‌వెయిటింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతానికి రహదారి లేని గ్రామస్తులు గర్భిణీలు ఎనిమిదో నెల వచ్చే సరికి బర్త్ వెయిటింగ్ హాల్స్‌కు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు దగ్గరికి వచ్చి అక్కడ ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలని డెలివరీ అనంతరం గ్రామాలకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.రహదారి లేని గ్రామస్తుల కు బర్త్ వెయిటింగ్ హాల్స్‌పై అవగాహన తీసుకురావాలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది,వాలంటీర్లపై ఉందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు. పాడేరు ఎంపిడిఒసాయి నవీన్,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఎంపిటిసి చల్లా చిట్టెమ్మ,మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ తమర్భ వెంకటేశ్వర్లు,డిఎసి మినుముల సరస్వతి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు బసవన్నదొర,గబ్బాడ రాజా రావు,జిల్లా కార్యదర్శి పసుపుల సత్యనారాయణ,జిల్లా నిర్వాహక కార్యదర్శి శిరగం దశమూర్తి,ఎంపిపి సొనారి రత్నకుమారి,వైస్ ఎంపిపి కుంతూరు కనకా లమ్మ, ఎంపిటిసిలు లకే రామకృష్ణ పాత్రుడు,గిడ్డి విజయలక్ష్మి,ముదిలి సత్యనారాయణ,సర్పంచులు సోమెలి లక్ష్మణరావు,వంతాల రాంబాబు, ముచ్చలమీనా, లకే పార్వతమ్మ, మడ్నాయిని రాజారావు,కుర్రమోయిన సన్నిబాబు, కిల్లుకృష్ణ,వంతాల సీతమ్మ,గల్లేలి లింగమూర్తి,సచివాలయ కన్వీనర్లు వేముల గోపి,లకేసత్యవతి,పలాసి రామారావు, వంతాల నరేష్,తమర్భబాబుల్ నాయుడు,సీనియర్ నాయకులు ఆనంద్,స్వామి, బోడరాజు,కొత్తూరు బొంజుబాబు,కొటారి ఈశ్వరరావు,రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బాబుతో నేను కరపత్రాలు అందజేత

### పర్యాటకులకు పంపిణీ చేసిన దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా

పాడేరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో ప్రజలకు, అలాగే పాడేరు వస్తున్న ప్రయాణికులకు, పర్యాటకులకు కరపత్రాలను పాడేరు మండలం వంతాడపల్లి చెక్‌పోస్టు వద్ద దేశం పార్టీ నాయకులు అందజేస్తూ టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వివరిస్తూ కరపత్రాలను అందజేసారు.ఈ కార క్రమంలో మాజీ సర్పంచ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాకూరు బాలరాజు,దేశం పార్టీ నాయకులు మఉడవ వెంకటేశ్వర్లు,బాకూరు రమాదేవి,వార్డు మెంబర్ గెమ్మెలి మాలన్న పాల్గొన్నారు.



## మాడుగుల సొసైటీ ద్వారా 12 లక్షల వడ్డీ రాయితీ పంపిణీ



మాడుగుల, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల సహకార సంఘం ద్వారా అందిస్తున్న సేవలను రైతులు, పురప్రజలు సద్వినియోగించుకోవాలని ఎంపీపీ వి. రామధర్మజ విజ్ఞప్తి చేశారు. గురువారం మాడుగుల సహకార సంఘంలో సభ్యులు మూడు శాతం వడ్డీ రాయితీని పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వడ్డీ రాయితీతో పాటు కొత్తగా పౌర సేవలు కూడా ప్రారంభమయ్యాయని వాటిని కూడా సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘ అధ్యక్షుడు పెరుమాళ్ళ వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు తదితరులు కూడా పాల్గొన్నారు. సంఘ అధ్యక్షుడు సంఘ కార్యకలాపాలు వివరిస్తూ సంఘంలో గల 482 మంది సభ్యులు మూడు శాతం వడ్డీ రాయితీ కింద రూ.12లక్షల మంజూరు అయ్యాయని వాటిని నగదు రూపంలో అందిస్తున్నట్టు చెప్పారు. సంఘ సభ్యులు పూర్వ ప్రజల సౌకర్యార్థం సంఘానికి సి ఎస్ సి కేంద్రం మంజూరు అయిందని దీని ద్వారా రైతులతో పాటు పుర ప్రజలు అందరూ వివిధ రకాల పౌర సేవలు పొంద వచ్చున్నారు. కరెంట్ బిల్లుతో పాటు అన్ని రకాల సేవలు పొందవచ్చని గృహోపకరణాలు ఈ కేంద్రం ద్వారా కొనుగోలు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే వ్యవసాయాన్ని సంబంధించి 60 పైసలు వడ్డీపై ఎకరాకి రూ.66వేలు అందించడం జరుగుతుందని ఎస్టీ ఇతర రుణాలు కింద రూపాయి అయిదు పైసలు వడ్డీపై ఎకరాకు ఐదు లక్షల రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పిస్తున్నట్టు ఆయన చెప్పారు. బంగారంపై తులానికి రూ.42 వేలు చొప్పున 78 పైసల వడ్డీపై రుణ సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు కాబట్టి ఈ అవకాశాన్ని సభ్యులందరూ సద్వినియోగపరుచుకొని సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించా లని విజ్ఞప్తి చేశారు. సంఘ సీఈవో బి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఆర్బికే చైర్మన్ కే.శ్రీధర్, వైసిపి నాయకుడు బి.శ్రీనివాసరావు సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వైసిపి సర్పంచులు వినతి పత్రాలు ఇవ్వడం ఏంటి



మాడుగుల, అక్టోబర్ 5, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మాడుగుల మండలంలో గల వైసిపికి చెందిన గ్రామ పంచాయితీ సర్పంచులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాలు ఇవ్వడం ఎంటి చాలా హాస్యాస్పదం ఉందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీనాయకులు పైలా ప్రసాదరావు వ్యాఖ్యానించారు. అధికార వైకాపా పార్టీ సర్పంచులే దిక్కులేని పరిస్థితుల్లో ఇలా వినతులు చేసుకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశించారు. పంచాయితీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, నిధులను పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వ తీరుపై ఆ పార్టీ సర్పంచ్‌ల్లోనే తీవ్ర అసంతృప్తి నెలకొందని, అన్ని రంగాల్లో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. సామాన్య ప్రజలు సైతం తమ సమస్యలు విన్నవించుకునేందుకు వందల సంఖ్యలో బార్లు తీరారని అన్నారు. ఒక్క మాడుగులలోనే వందల సంఖ్యలో అర్జీలు వస్తుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని లక్షలు అర్జీలు వస్తాయో ఊహకే అంత చిక్కడం లేదని అన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటతో సమయం అయిపోయిందని చెప్పడంతో చాలామంది ప్రజలు వెనుతిరిగిన పరిస్థితి విచారకరమని పైలా అన్నారు.

## ప్రజల ఆరోగ్యంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు



మాడుగుల, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యంపై, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చీడికాడ మండల అధ్యక్షులు కురచ జయమ్మ అన్నారు. మండలంలోని జైతవరం గ్రామంలో గురువారం ఆమె జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కొరకు వర్షాకాల సమయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించి సీఎం జగన్మోహన్ రెడ్డి మంచి కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు, ఉప సర్పంచ్ చిడికాడ మండల సచివాలయం కన్వీనర్, ఈర్లీచైతన్య, ఎంపిడిఓ, జయప్రకాశ్ రావ్, మండల విస్తరణ అధికారి, కామేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి పంచాయతీ కార్యదర్శిపి గోపి అన్ని స్టాల్స్ ను సందర్శించారు. సుమారుగా 300 మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ వైద్య సేవలు పొందారు. ప్రత్యేక వైద్య బృందం, వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటీర్లు రెండు గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా చూడాలన్నదే సీఎం ఆశయం : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రాష్ట్ర ప్రజలకు ఒక వరం లాంటిదని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రతి ఇంటిని ఆరోగ్య కుటుంబంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆశయమన్నారు. గురువారం చోడవరం మండలం నరసయ్యపేట, బుచ్చియ్యపేట మండలం దిబ్బిడీ, రావికమతం మండలం పి.పొన్నవోలు గ్రామాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని శిబిరాలను పరిశీలించి సమావేశంలో వివిధ గ్రామాల ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పథకాలు ప్రజలకు అందించిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రోజు రాష్ట్ర ప్రజా ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని అని కరణం ధర్మశ్రీ తెలిపారు. ఆరోగ్యశ్రీ మహాభాగ్యం అనే ఆరోగ్యశ్రీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎన్నో నిధులను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రజలకు నేరుగా ఆరోగ్య అవసరాలు తీర్చే ప్రయత్నం ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రజల ప్రాణాలు కోల్పోయిన విషయం విధితమే. అయినా ఆ సమయంలో మన రాష్ట్రంలో వైద్యం సకాలంలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్న మన జగనన్నకు మనం ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం మరింత ముందుకు వచ్చి ప్రతీ ఇంటిలో ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 7 ఆరోగ్య సేవలను మన ఇంటి దగ్గరే అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అందరూ ప్రత్యేకముగా మన చోడవరం నియోజక వర్గం ప్రజలు ఉపయోగించుకుని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు. సూపర్ స్పెషలిస్ట్ డా.నర్సులు, ఆశా వర్కర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ముఖ్య నాయకులు, గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో నారా లోకేష్‌ని కలిసిన టిడిపి నేత పైలా



మాడుగుల, అక్టోబర్ 5, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని మాడుగుల నియోజకవర్గం టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బండారు అప్పలనాయుడు, కోట్ని బాలాజీ గురువారం ఢిల్లీలో కలిసి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం మోపిన అక్రమ కేసుల నుంచి త్వరలోనే నారా చంద్రబాబు నాయుడు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బండారు సత్యనారాయణ మూర్తి అరెస్టు సందర్భంగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులను, పోలీసులు వ్యవహరించిన తీరు వంటి విషయాలను వివరించారు. అలాగే చంద్రబాబును కక్షపూరితంగా కేసులు పెట్టి వేధిస్తున్న తీరు పట్ల వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న పరిస్థితులు, చంద్రబాబుకి మద్దతుగా సాగుతున్న నిరాహార దీక్షలు, ఉద్యమాల గురించి చర్చించారు.

## డి.సురవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



మాడుగుల, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం పంచాయతీ డి.సురవరం గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డా.లీల ప్రసాద్, డా.ప్రసాద్ పాత్రుడు వారి సిబ్బంది 369 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాలాడరెడ్డి వెంకట రాజారావు, సర్పంచ్ కొల్లి జయమ్మ, ఎంపీటీసీ శ్రీనాథ్ శ్రీకాంత్ వైఎస్ఆర్సిపి నాయకులు పాము వెంకటరావు, శ్రీనివాస్, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో పరిశీలించారు. అలాగే అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పోషకాహార కిట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ కుటుంబం వద్దకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని పరీక్షలు చేసి వారికి మెడికల్ క్యాంపు ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అత్యవసరం అయిన వారికి విశాఖ పట్నం పంపించి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో జయరాం, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, ఏరియా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి, తహశీల్దార్ అన్నాజీరావు, వైసిపి నాయకులు, కౌన్సిలర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయంభు హుండీ ఆదాయం రూ.లక్ష 30 వేలు



చోడవరం అక్టోబర్ 5, ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసి యున్న శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. మొత్తం మూడు హుండీలను లెక్కించగా గత నెల 15 నుంచి ఈనెల 5వ తేదీ వరకు 20 రోజులకు గాను లక్ష 30 వేల 605 రూపాయలు ఆదాయం వచ్చినట్టు గుర్తించారు. అనకాపల్లి సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కీర్తి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపు కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి, వడ్డాది నరసింహమూర్తి పంతులు, శ్రీహరి సేవకులు పాల్గొన్నట్టు ఈవో ఎస్‌వివి సత్యనారాయణమూర్తి పత్రికా ప్రకటన తెలిపారు.

## పది విద్యార్థులకు నేడు రాత పరీక్ష : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్



పాడేరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 6వ తేదీ రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ గురువారం తెలియజేసారు. రాత పరీక్ష స్థానిక లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలురు పాఠశాల–1లో 180 మంది బాలురకు, శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో 140 మంది బాలికలకు రాత పరీక్ష నిర్వహిస్తామన్నారు. రాత పరీక్ష మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందన్నారు. రాత పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తామని పీఓ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఓ అభిషేక్ కోరారు.

## అట్రాసిటీ కేసులు సత్వర పరిష్కారానికి చర్యలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,అక్టోబర్5,ప్రభాతవార్త

అట్రాసిటీ కేసులు సత్వర పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. చింతపల్లి,రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ బాధితులకు పరిహారం చెల్లించారా లేదా పరిశీలించి చెల్లించకపోతే చెల్లించడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని అయన అన్నారు. జిల్లాలో 134 కేసులు ఉన్నాయని పూర్తి స్థాయిలో విచారణ జరిపి చార్జిషీట్ వేయాలన్నారు. పాఠశాలలు, గ్రామ పంచాయితీలలో సివిల్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సివిల్స్‌డేపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కేసుల పరిష్కారానికి కులధృవీకరణ పత్రాలు లేక పోవడం వలన ఇబ్బందులున్నాయని పోలీస్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడంతో సానుకూలంగా స్పందించారు. ఐటిడిఏ పిఓ లకు రాసి కులధృవీకరణ పత్రాలు పొందాలని అయన సూచించారు. భూ సమస్యలు, వివాహ సమస్యలుంటే కమిటీ దృష్టికి తీసుకుని రావాలని కమిటీ సభ్యులకు సూచించారు. బాధితులకు పింఛన్లు మంజూరు చేయవలసి ఉంటే మండల కమిటీలు ప్రతిపాదనలు పంపిస్తే ప్రభుత్వానికి పంపించి మంజూరు చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో పాడేరు ఎఎస్పి కె.ధీరజ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాల కులు జి.జనార్ధనరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ టి.సుజాత, రంపచోడవం ఎటిడబ్ల్యూఓ రామ తులసి, ఎస్‌డబ్ల్యూఓ డి.ఎల్.ఆనందరావు, కమిటీ సభ్యులు చెండా లోహితాస్, పలాసి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుకుంపేటలో స్పందన.. పాడేరు స్పందన రద్దు

పాడేరు అక్టోబర్5,ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీ శుక్రవారం హుకుంపేటలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. హుకుంపేట ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమం ఉదయం 10గం.కు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. స్పందన అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. హుకుంపేటలో స్పందన ఉన్నందున పాడేరులో స్పందన రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించి పాడేరులో స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## డి.గొందూరులో బోర్ నిర్మాణ పనులు ప్రారంభం



పాడేరు,అక్టోబర్5,ప్రభాతవార్త

పాడేరు మండలం డి.గొందూరు గ్రామంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి నిధులతో బోర్ నిర్మాణ పనులు ప్రారంభించినట్టు డి.గొందురు సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.గొందూరు సర్పంచ్ రాంబాబు, సర్పంచులు వంతల రాంబాబు, సోమెలి లక్ష్మణరావు, వార్డు సభ్యులు డిప్పల రాజేంద్రప్రసాద్, పెద్దలు డి.నారాయణ, శివబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగనన్నకు చెబుదాం



హుకుంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో నేడు జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరావు, తహశీల్దార్ రాజలక్ష్మి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈకార్య క్రమానికి మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు హాజరై జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని సద్వినియో గపరచుకోవాలని వారు కోరరు. ఈ కార్యక్రమాన్ని నిర్వహణ ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంట వరకు జరుగుతుందని ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించాలని వారు తెలిపారు.

## వైఎస్సార్సీపిలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు సమక్షంలో పలువురు చేరిక



యలమంచిలి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర పార్టీల నాయకులను ప్రభావితం చేస్తుందని యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. గురువారం కృష్ణాపురం గ్రామంలో రుక్మిపురం తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి లాలం లోవరాజుతో పాటు పలువురు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు మేలు జరిగిందన్నారు. ఎన్నికల 99శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి కావడంతో ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని. గ్రామంలో పూర్తిస్థాయిలో పథకాల అందడంతో ప్రజల్లో నాయకుల్లో పార్టీపై నమ్మకం కలవడంతో పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా లాలం లావరాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేశాను. వైఎస్సార్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరగడంతో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు దొడ్డి సన్యాసిరావు. గుదే రాజారావు. కోడిబోయిన సంజీవి లాలం కోటేశ్వరరావు, అల్లాడి అప్పారావు, కరణం నాయుడు బావతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ యువి సుకుమార్ వర్మ. ఎంపీపీ గోవిందు, యలమంచిలి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షులు కే.త్రినాథ్, సర్పంచులు వర్రే నూకినాయుడు, కరణం సత్తిబాబు, వైసీపీ నాయకులు మర్రి రాజబాబు, రఘు, జంపాన అచ్యుతరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీలో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



నర్సీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ జోగునాధుని పాలెం జర్నలిస్ట్ కాలనీ వద్ద గురువారం సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ జర్నలిస్టులకు స్థలాలు కేటాయించినప్పటికీ రోడ్డు సౌకర్యం లేదన్నారు. దీంతో అనకాపల్లి ఎంపి డాక్టర్ భీశెట్టి వెంకటసత్యవతితో మాట్లాడి రూ.10లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. దీంతో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను జర్నలిస్టులు కూడా తమ బాధ్యతగా ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలో ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పని చేస్తూ ఇప్పటికీ ఇంటి స్థలాలు పొందలేని విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏపియుడబ్ల్యూజె ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టులకు ఆర్డీవోతో మాట్లాడి ఇళ్ల స్థలాలు వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు ఏపియుడబ్ల్యూజె ప్రతినిధులు జ్ఞాపికను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనుతో పాటు ఏపిఇఎంజెఎ రాష్ట్ర కార్యదర్శి కిశోర్ చింతల, ఏపియుడబ్ల్యూజె నర్సీపట్నం ప్రెస్ క్లబ్ కార్యదర్శి బేరా బాబి, ఉపాధ్యక్షులు పసుపులేటి ప్రభాకర్, ఏపిఇఎంజెఎ నర్సీపట్నం ఏరియా అధ్యక్షులు ఎస్.విజయ్, కార్యదర్శి శ్రీనివాస్వర్మ, కోశాధికారి ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇ.అప్పారావు, వి.రామగణేశ్వరరావు, ఏపియుడబ్ల్యూజెకు చెందిన పలువురు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని అధోగతి పాలు చేసిన ఎమ్మెల్యే

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే గణేష్ అథోగతి పాలు చేశారని జనసేన పార్టీ నర్సీపట్నం నియో జకవర్గం ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. గురువారం నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని సందర్శిం చారు. అనంతరం ప్రతీ వార్డుకు వెళ్లి రోగులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గత నాలుగేళ్ల కాలంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. గతంలో ఏరియా ఆసుపత్రికి రాష్ట్రంలోనే మంచి పేరు ఉండేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత దిగజారి పోయిందని ఆరోపించారు. ఏజెన్సీ మండలాలతో పాటు మైదాన ప్రాంతాల ప్రజలకు పెద్ద దిక్కుగా ఉన్న ఆసుపత్రి నిర్వహణ పరిస్థితి దిగజారిపోయిందని విమర్శించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే కనీసం ఆసుపత్రిని కనీసం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. వైద్యులు కొరత తీవ్రంగా ఉందన్నారు. చిన్న పిల్లల ఐసియు వార్డుల్లో కిట్లు కూడా లేవన్నారు. దీంతో బయట ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందన్నారు. డెలివరీ రూమ్ ల్లో కరెంట్ కోతలు ఉన్నాయని, టార్చ్ లైట్ల వెలుగులో డెలివరీలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆసుపత్రిలో లిఫ్ట్ మరమ్మత్తులకు గురై నాలుగేళ్లు కావస్తున్నా కనీసం మరమ్మత్తులు చేయలేని స్థితిలో ఎమ్మెల్యే అన్నారని విమర్శించారు. ఆసుపత్రి పెట్టే భోజన నాణ్యతగా లేకపోవడంతో బయట నుంచి భోజనాన్ని తెచ్చుకుంటున్నారన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఆసుపత్రిలో వైద్యులు బయట ప్రైవేటు ప్రాక్టీస్ చేయడం వల్ల రోగులను తమ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారన్నారు. డెంగ్యూ నిర్ధారణ కేంద్రం లేక ప్రైవేటు ల్యాబ్లకు వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రి వ్యర్థాలను ఇక్కడే పడేయడం వల్ల దుర్వాసనతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఏరియా ఆసుపత్రిలో అదనపు డాక్టర్లను నియమించాలన్నారు. ప్రభుత్వ డాక్టర్లు చట్టరీత్యా ప్రైవేటు ప్రాక్టీస్ ఆపేయాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆసుపత్రి లిఫ్ట్ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ నీలవేణితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్, ఠాగూర్, నర్సీపట్నం టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, నాతవరం యూత్ అధ్యక్షులు బైన మురళీ, మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్, నమ్మి కొండలరావు, నమ్మి మంగరాజు, దుర్గాప్రసాద్, వాసం సంతోష్, నాయుడు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ



నర్సీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఈ నెల 5వ తేదీ నుంచి కోర్టులో దాఖలు చేసే పిటిషన్లపై న్యాయవాదులు రూ.20 స్టాంప్ అతికించడాన్ని నిరశిస్తూ నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావాడ సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధానం ఆంధ్రరాష్ట్రంలో అమలు చేయడం సరికాదన్నారు. ఈ విధానం కక్షిదారులకు ఆర్థిక భారంగా మారుతుందన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా రవిబాబు బాధ్యతలు



నర్సీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా వూడి రవిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ప్రస్తుత కమిషనర్ కనకారావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రత్యేక దృష్టిసారించి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, అందరి సహకారంతో మున్సిపాలిటీకి మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. కాగా నూతన కమిషనర్‌కు కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## రేపు వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ అందుబాటులో ఉండదు

### నర్సీపట్నం ఏపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) రామకృష్ణారావు



నర్సీపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఈ నెల 6వ తేదీన 132 కెవి పరవాడ కొరుప్రోలు లైన్‌లో మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని నర్సీపట్నం ఏపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) విడివి.రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ అందుబాటులో ఉండదన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటల లోపు, మధ్యాహ్నం 2 గంటల తర్వాత వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ అందించడం జరుగుతుందని, కావున వినియోగదారులు ఈ విషయాన్ని గ్రహించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## దహన సంస్కారానికి ఆర్థిక సహాయం



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండలం వేంపాడు గ్రామానికి చెందిన దేనుంకొండ రామ సీత సహజం మరణం పొందడంతో కుటుంబ సభ్యులు సమాచారాన్ని గ్రామ సచివాలయానికి తెలియజేశారు. స్పందించిన సచివాలయ సిబ్బంది వైఎస్సార్ బీమాకి దరఖాస్తు చేయగా అంత్యక్రియలకు పదివేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ ఏడిద నూకరత్నం, వార్డ్ మెంబర్ అయినంపూడి సురేష్ కుమార్‌రాజు, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జి.శివబాబు కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ప్రజా వైద్యుడు బంగారయ్య



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని కేజీహెచ్ విశ్రాంతి ఆర్ఎంఓ బంగారయ్య గురువారం ఢిల్లీ పర్యటన భాగంగా అక్కడ కలిశారు. ముఖ్యమంత్రిని కలసిన సందర్భంలో గత 10సం.గా పాయకరావుపేట నియోజవర్గానికి తను అందిస్తున్న వైద్య సేవలు ఆయనకు వివరించారు. పాయకరావుపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉద్యోగం విడిచి రాజకీయాల్లోకి వచ్చానని ఆయనకు తెలియజేశారు. తన సేవల్ని సీఎంకు తెలియజేస్తున్న సందర్భంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఇప్పిస్తారని కోరారు. ఈ సందర్భంగా డా.బంగారయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలవడం ఆ సమయంలో అన్ని విషయాలు ఆయన వినటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇటువంటి దూరదృష్టితో ఆలోచన చేసే ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదని అది జగనన్నకే చెల్లిందని అన్నారు.

## డిఎల్ పురంలో బాబుతో నేను...



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురంలో బాబుతో నేను కార్యక్రమాన్ని మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరితమైన నిర్ణయాలను వివరిస్తూ బాబుతో మనందరం అని చెబుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కాసులు మాట్లాడుతూ ఏ రోజుకైనా న్యాయం గెలుస్తుందని నిర్దోషిగా చంద్రబాబు బయటికి వస్తారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని దానికి నిదర్శనం ప్రపంచవ్యాప్తంగా తన అరెస్టును మేధావులం దరూ ఖండిస్తున్నారని అన్నారు. అటువంటి నాయకుడి పైన కక్షపూరితముగా వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గింజల శ్రీనివాసరావు, వి.సూర్య నారాయణ రాజు, సింహాద్రి, కొండ్ర తాసుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించుకుని భవిష్యత్తు తరానికి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని అందుకోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీ గుమ్మం వద్దకే వైద్యులు పంపిస్తున్నారని పాయకరావు పేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు సూచించారు. మండలంలోని రేబాక సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం ఎండిఓ శ్రీనివాసరావు మండల పరిషత్ ఏవో దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్‌ల ఆధ్వర్యంలో సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, కార్యదర్శి కిరణ్, గుడిచర్ల వైద్యాధికారి మురళీకృష్ణ రెడ్డిల పరివేక్షణ లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ మేరకు వైద్య శిబిరానికి హాజరైన పలువురికి పలు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, గొర్ల బాబురావు, సూరకాసుల గోవిందుతోపాటు పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

## ఎంత సమయమైనా ప్రతి ఒక్కరికీ తనిఖీలు తప్పనిసరి



భోగాపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లకు వచ్చిన ప్రజలందరికీ ఎంత సమయమైనా తప్పకుండా తనిఖీలు చేసి పంపాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గురువారం కలెక్టర్ పూసపాటిరేగ మండలం గుంపాంలో, డెంకాడ మండలం బొడ్డవలస గ్రామాల్లో ఏర్పాటు చేసిన సురక్ష శిబిరాలను తనిఖీ చేశారు. పూసపాటిరేగ గుంపాంలో 364 మంది నమోదు చేసుకున్నారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, బిపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐబి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. రోగులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కళ్లద్దాలను పంపిణీ చేశారు. వైద్యులతో మాట్లాడుతూ ఏడు రకాల పరీక్షలను నిర్వహించి హెల్త్ ప్రొఫైల్‌లో వారి వివరాలను నమోదు చేయాలని, అవసరమైన వారికి కేసీట్లను అందించాలని తెలిపారు. శిబిరాల్లో ఈసీజీతో పాటు మొత్తం 14 రకాల పరీక్షలను నిర్వహించి 105 రకాల మందులను ఉచితంగా ఇవ్వాలని తెలిపారు. కంటి పరీక్షలను కూడా నిర్వహించి, అవసరమైనవారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా అందజేశారు. బొడ్డవలస శిబిరంలో 300 మంది వారి పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డా. డాక్టర్ భాస్కరరావు, ఐసిడిఎస్ పి.డి శాంతికుమారి, పూసపాటిరేగ ఎంపిడిఓ రాధిక, తహశీల్దార్ భాస్కరరావు, ఎంపిపి కళ్యాణి, వైద్యులు స్పెషలిస్టు వైద్యులు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. డెంకాడ మండల తహశీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ స్వరూపరాణి, ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : గొంపకృష్ణ

శృంగవరపుకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద గొంపకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన రిలే నిరాహారదీక్షల కార్యక్రమం గురువారంతో 23 రోజులకు చేరుకుంది. అయితే ఈ రిలే నిరాహారదీక్షల కార్యక్రమంలో ఇద్దరు టీడీపీ సీనియర్ కార్యకర్తలు అరగుండుతో వినూత్నమైన రీతిలో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొంపకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు ఎంతో ముందు చూపుతో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. అదే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో అవినీతి అరాచకాలే తప్పా రాష్ట్రాభివృద్ధి శూన్యమని సంక్షేమ పథకాల పేరిట ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు తన రాజకీయ జీవితమంతా ప్రజలకే అంకితం చేశారని అలాంటి మహోన్నతమైన వ్యక్తికి అక్రమ ఆరోపణలు ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా ఆయనను అక్రమంగా అరెస్టు చేయడం సైకో సీఎం జగన్‌కే సిగ్గు చేటని ఆయన తెలిపారు. చంద్రబాబు జైల్ నుంచి నిజాయితీగా బయటకు వస్తారని అంతవరకూ మా నిరసనలు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగు యువత, తెలుగు రైతు తెలుగు మహిళలు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష

రామభద్రపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండలంలో దుప్పలపూడి గ్రామంలో జరుగుతున్నటువంటి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శిబిరంలో పాల్గొన్న ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, ఎంపిడిఓ రమణి, అనంతరం ఆయన చేతుల మీదుగా జగనన్న ఉచిత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలం, ఎంపిడిఓ, సర్పంచ్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంతకన్న గొప్ప ప్రభుత్వం ఉంటుందా!

### రాష్ట్రానికి జగన్ నాయకత్వం అవసరం

విజయనగరం అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త



సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్నట్లు ఏపీ శాసనసభ ఉప సభాపతి, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మరోసారి తమకు అవకాశమిస్తే ప్రజలు ఆదుకునేందుకు, తాము చేయడానికి పనులేవీ పెండింగ్ లేని పరిస్థితి తెస్తామని చెప్పారు. గురువారం స్థానిక సుజాత కన్వెన్షన్ సెంటర్లో వైఎస్సార్ సిపి క్లస్టర్ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. ఎందుకు ఆంధ్రకి జగనే కావాలి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళుతున్న సందర్భంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని కూడా పూర్తి చేశామన్నారు. జరుగుతున్న అభివృద్ధిని అందరూ చూస్తున్నారన్నారు. ఇచ్చిన హామీల్లో ఎక్కడైనా పనులు పూర్తి కాకపోతే చెప్పాలని, వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రజల్లో గౌరవం పెంచేలా మన పాలన ఉందన్నారు. నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండేదని, ఈ నాలుగేళ్లలో నీటి ఎద్దడి అనేది లేకుండా చేశామన్నారు. ముందుస్తుగా తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యల వల్లే వేసవిలో సైతం ఎక్కడా ఇబ్బంది రాలేదన్నారు. గతంలో టీడీపీ పాలనను ప్రస్తుత జగన్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ బేరీజు వేసుకోవాలన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు మహిళలను వంచించారని మహాలక్ష్మి పథకమని చెప్పి ఎవరికీ లబ్ధి కలిగించలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏ పనికైనా లంచమే వసూలు చేసిందన్నారు. జన్మభూమి కమిటీలు ప్రజలను దోచుకుతిన్నాయని విమర్శించారు. అందుకే 2019 ఎన్నికల్లో ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఉపేక్షించబోనని హెచ్చరించారు. క్లస్టర్ అధ్యక్షుడు జోనల్ ఇన్‌ఛార్జిలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షుడు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## వేడుకగా జాషువా జయంతి వారోత్సవాలు

సాలూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త



సాలూరు పట్టణ పెద్దవీధిలో ఉన్న అంబేద్కర్ భవనంలో 128వ జాషువా జయంతి వారోత్సవాలు భాగంగా అంబేద్కర్ సాహిత్య పీఠం అధ్యక్షుడు సోరు సాంబయ్య, రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన ఆర్థిక సమనత్వం, మూఢనమ్మకాలు తొలగించడం కోసమే మహాకవి జాషువా లక్ష్యమని కొనియాడారు. అంతేకాకుండా దళితులు మహిళలు కర్షకుల జీవితాలను అబివర్ణించినట్లు ఎవరు వర్ణించలేదని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొద్దాన అప్పారావు, న్యాయవాది గొడ్డు జయరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యలు తెలుసుకునేందుకు గడపగడప కార్యక్రమం

దత్తిరాజేరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త



గ్రామాల్లో ఉన్న ప్రజలు సమస్యలు తెలుసుకునేందుకు గడపగడప కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించిందని ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఇంగిలాపల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే బొత్స ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్ళి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఏ సంక్షేమం ద్వారా ఎంత లబ్ధి పొందారని ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఉన్న సమస్యలు ప్రజలు ఎమ్మెల్యే ఎంపి దృష్టికి తీసకెళ్ళగా అధికారులతో మాట్లాడి వారి సమస్యలను రెండు మూడు రోజుల్లో పరిష్కారం చేసి విధంగా అధికారులకు తెలియజేశారు. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ నిర్మించి వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికి అందించారు. ఇటువంటి పరిపాలన గత ప్రభుత్వంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంఆ జగన్మోహన్‌రెడ్డి చేసి చూపించారని ప్రజలకు తెలిపారు. అభివృద్ధి సంక్షేమం సమాన ప్రాధాన్యత నిచ్చి ముందుకు తీసుకెళ్ళిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు. దళారి వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత మా ప్రభుత్వం అని తెలిపారు. మళ్ళీ ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి సీఎం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ విజయలక్ష్మి, కన్వీనర్ శ్రీనివాసరావు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ తగిన మూల్యం చెల్లించుకుంటారు



### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబరు 5 ప్రభాతవార్త

చంద్రబాబును మానసికంగా హింసిస్తున్న సిఎం జగన్‌మోహనరెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా నెల్లిమర్లలో పపార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం గురువారం నాటికి 23వ రోజుకు చేరింది. ఈ శిబిరాన్ని గురువారం బంగా ర్రాజు కార్యకర్తల మెడల్లో పూలదండలు వేసి దీక్ష వహింపజేశారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి బంగార్రాజు మాట్లాడుతూ జగన పాలనా తీరును రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, నిరంకుశ పాలన, అణచివేత పాలనను ప్రజలు ఖచ్చితంగా తిప్పికొడతారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెపే ్పందుకు ప్రజలు సన్నద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబు త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదరి ్శ లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, జిల్లా తూర్పుకాపు సాధికార కమిటి కన్వీనర్ చింతపల్లి వెంకటరమణ, పద్మశాలి సాధికార కమిటి కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు, నగరపంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, భోగాపురం మండల నాయకులు కర్రోతు రాజు, పిడుగు తోటరావు, కోల రామసూరి తదితరులు పాల్గొన్నారు.

## సంతోష్‌నాయుడుకు కంప్యూటర్ సైన్స్‌లో పిహెచ్‌డి పట్టా

నెల్లిమర్ల, అక్టోబరు 5 ప్రభాతవార



మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు మనుమడు, పతివాడ తమ్మినాయుడు కుమారుడు పతివాడ ఆర్.సంతోష్‌నాయుడు కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి (డాక్టరేట్) పట్టా సాధించారు. 'సెల్ఫ్ ఎడాప్టింగ్ డీప్ లెర్నింగ్ అప్రోచ్ పర్ కార్డియాక్ ఎన్‌హిత్మియా ఇసిజి సిగ్నల్స్ క్లాసిఫికేషన్' అనే అంశంపై సంతోష్‌నాయుడు సమర్పించిన పరిశోధన వ్యాసానికి ఈ డాక్టరేట్ లభించింది. ఈ డాక్టరేట్ పట్టాను సంతోష్‌నాయుడు ఆంధ్ర యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టరేట్ సాధించిన సంతోష్‌నాయుడును మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడుతో పాటు పలువురు నాయకులు, కుటుంబీకులు, స్నేహితులు అభినందించారు.

## అక్రమ అరెస్ట్‌ను ఖండిద్దాం..

సీతంపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త



తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిద్దామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రం సీతంపేటలో తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆదేశాల మేరకు 27వ రోజు కొనసాగుతున్న బాబుతో నేను రిలే నిరాహారదీక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబునాయుడు రాజకీయ చరిత్రలో అవినీతి అనే మాట ఏరోజు వినపడలేదన్నారు. నిరాధారమైన ఆరోపణలతో వైకాపా ప్రభుత్వం చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్ విధించిందన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైకాపాకు డిపాజిట్లు కూడ వచ్చే అవకాశం లేదన్నారు. ప్రజల్లో మార్పు మొదలైందన్నారు. అనంతరం పాలకొండ-హడ్డుబంగి రహదారిపై చంద్రబాబును విడుదల చేయాలని కోరుతు మోకాళ్ల పై నిలబడి నిరసన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం, రాష్ట్ర ఎస్టీసెల్ చందర్రావు, సర్పంచ్ నీలయ్య, ఎస్సీ సెల్ సభ్యులు సుధ, మోహనరావు, రమేష్, నీలమణి, రంగనాధం, శ్రీనునాయుడు, క్రిష్ణ, చినబగ్గ, మర్రిపాడు, కీసరజోడు, పూతికవలస పంచాయతీలకు చెందిన తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి : ఎస్సై లావణ్య

సీతంపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త



మహిళలకు రక్షణగా నిలిచే పోక్సో, దిశ చట్టం పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని దిశ సెల్ మహిళా ఎస్సై లావణ్య సూచించారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం ఏరియా ఆసుపత్రి, కేజీబివి పాఠశాలను సందర్శించి అక్కడ మహిళా ఉద్యోగులు, విద్యార్థినిలకు పోక్సో, దిశ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై లావణ్య మాట్లాడుతు మహిళల కోసం రూపొందించిన చట్టాలను అవసరం మేరకు వినియోగించుకోవాలన్నారు. ఈ చట్టాల పై పూరి ్తగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎస్సై నీలకంఠరావు, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగరం టీడీపీలో మనస్పర్థలకు స్వస్తి

### మీసాల గీతతో ఐవిపి, మురళీమోహన్ భేటీ?

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త

విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో గత కొంతకాలంగా ఎడమొహం, పెడమొహంగా ఉన్న టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, మాజీ ఎమ్మెల్యే మీసాల గీత పరస్పరం మనస్పర్థలకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు తెలిసింది. రానున్న ఎన్నికల్లో సమిష్టిగా పని చేయడానికి అంగీకారం కుదిరినట్లు తెలిసింది. ఈ మేరకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్ గురువారం మీసాల గీత స్వగృహానికి వెళ్ళి సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. రానున్న ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోను అధికారంలోకి రావాలని టీడీపీ రాష్ట్ర నాయకత్వం కృతనిశ్చయంతో ఉన్న నేపథ్యంలో నియోజకవర్గాల్లో నాయకుల మధ్య ఉన్న విబేధాలు, మనస్పర్థలను పరిష్కరించే దిశగా పావులు కదుపుతోంది. దీనిలో భాగంగా అశోక్‌గజపతిరాజు, గీత మధ్య ఉన్న సయోధ్య కుదిర్చేందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వం రంగంలోకి దిగింది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మీసాల గీత తో సంప్రదింపులు జరిపే బాధ్యతను ఐవిపి రాజు, మురళీమోహన్‌కు అశోక్‌గజపతిరాజు అప్పంచినట్లు తెలిసింది. ఈ మేరకు మీసాల గీత స్వగృహానికి వెళ్లిన ఐవిపి రాజు, మురళీమోహన్ చాలాసేపు మాట్లాడినట్లు తెలిసింది. సమిష్టిగా పని చేయడానికి పరస్పరం అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది. మీసాల గీత, అశోక్‌గజపతిరాజు సమిష్టిగా పని చేసినట్లయితే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ జెండాను ఎగుర వేయవచ్చనని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న విజయనగరం నియోజకవర్గంలో నాయకుల మధ్య విబేధాలు నెలకొనడటంతో ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు డోలాయమానంలో పడ్డారు. ఈ కారణంగానే గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇద్దరు కీలక నాయకులు సమిష్టిగా పని చేస్తే రానున్న ఎన్నికల్లో విజయం తథ్యమని ఆనందంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## టిట్కో లబ్ధిదారులకు వేగంగా బ్యాంకు రుణాలు : కమీషనర్ శ్రీరాములు నాయుడు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త

టిట్కో గృహలబ్ధిదారులకు రుణాల మంజూరును వేగవంతం చేయాలని బ్యాంకు అధికారులను నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు కోరారు. ఈ మేరకు సారిపల్లిలోని టిట్కో గృహ సముదాయాన్ని వివిధశాఖాధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. అక్కడ నెలకొన్న సమస్య లపై లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసకెళ్ళారు. సాధ్యమైనంత త్వరలో సౌకర్యాలను మెరుగుపరు స్తామని అధికారులు హామీ ఇచ్చారు. కమీషనర్ శ్రీరాములునాయుడు మాట్లాడుతూ గృహ లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు అయినట్లయితే మరింత మంది లబ్ధిదారులు గృహాలను వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మెప్మా పి.డి సుధాకరరావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, టిట్కో ఈఈ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు లేని నగరంగా అభివృద్ధికి కృషి

### నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త



సమస్యలు లేని నగరంగా విజయనగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించనున్న రామనాయుడు రోడ్డు పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేకంగా దృష్టి సారించారని తెలిపారు. నగరంలో అత్యంత వ్యాపార కూడలిగా పేరొందిన రామానాయుడు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం వల్ల వ్యాపారులకు ఎంతో ఉపకరిస్తుందని, ఇప్పటికే నగరంలో ప్రధాన రహదారులన్నీ కొత్త రూపులు సంతరించుకుంటున్నాయని చెప్పారు. ఈ కార ్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చులయ, కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ చప్ప మధుసూధనరావు, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

## గెలుపునకు సమిష్టి కృషి చేయాలి : డిప్యూటీ సీఎం

మక్కువ, అక్టోబర్ 5 ప్రభాతవార్త



మండలంలో గురువారం జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఆంధ్రకు జగనన్నే కావాలి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ తెలియజేసే బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. ప్రజలకు చేరవేసి బాధ్యత గృహ సారథులు కన్వీనర్లు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలన్నీ కొనసాగాలంటే మళ్ళీ జగన్ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఎ.వెంకంపేట పరిధిలోని ఆరోగ్య సురక్ష క్యాక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి సంబందిత వ్యాధికి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం చేస్తుందన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వైద్య సిబ్బంది పనితీరును అడిడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, ఎంపిపి మర్లి పారమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు సర్పంచ్‌లు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిత్తన్నపేట గ్రామంలో ఎన్‌పిఎం షాప్ ద్వారా కషాయాలు పంపిణీ



లక్కవరపుకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని కిత్తన్నపేట గ్రామంలో ఎన్‌పిఎం షాప్ ద్వారా కషాయాలు సబల సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ ద్వారా ప్రకృతి వ్యవసయంలో భాగంగా కషాయాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోటాషియం లోపానికి జిల్లేడు ద్రావణం నుంచి దోమ నివారణకు తూటికాడ కషాయం అదేవిధంగా తెగుళ్ళు, పురుగు నివారణ, పంట పోషకాల అభివృద్ధికి పల పత్ర కషాయాలు తయారు చేసి పంపిణీ చేయడం జరిగిందని సభల సంస్థ కో ఆర్డినేటర్ ఈశ్వరరావు తెలిపారు. తయారు చేసి పంపిణీ చేయడం జరిగిందని సభల సంస్థ కోఆర్డినేటర్ ఈశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని ద్రవజీవనామృతంతో మంచి ఫలితాలు ఇవ్వడంతో పాటు పంట ఎదుగుదలకు పోషకాలు సందించడంలో చాలా ఉపయోగపడుతుందని అదేవిధంగా రైతులు తెగుళ్ళు పురుగులు సోకినట్లయితే రసాయనక ఎరువులు పిచికారి చేయకున్నా ప్రకృతి ద్వారా లభ్యమయ్యే ఆకులతో ద్రావణాలతోనూ కషాయాలు తయారు చేసకుని పిచికారి చేసినట్లయితే నాణ్యమైన పంట రైతుకు రావడంతో పాటు రైతుకు ఖర్చు అయ్యే పెట్టుబడిని తగ్గించడానికి భూమిని పరిరక్షించడానికి భూముల పోషకాలు అభివృదిధ చేయడానికి ఈ కషాయాలు ద్రావణాలు ఉపయోగడతాయని తెలియజేశారు. ప్రతీ రైతు కూడా సొంతంగా కషాయం తయారు చేసుకోవచ ్చని లేనట్లయితే గ్రామాల్లో ఎన్.పిఎం షాపుల ద్వారా కషాయాలను పొందవచ్చనని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి మల్లేష్ నాయుడు, ఐసిఆర్‌పిలు రమణమ్మ, జి.భవాని పి.వో లీడర్లు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## చెత్త బుట్టలు పంపిణీ

దత్తిరాజేరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలలోని 35 గ్రామ పంచాయతీలకు 21,500 చెత్త బట్టలు వచ్చాయని ఈవోపిఆర్‌డి వాణిశ్రీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చేతుల మీదుగా చెత్తబుట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచేందుకు ఇంటింటికి చెత్త బుట్టలను అందించడం జరిగిందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను నేరుగా వేసి గ్రీన్ అంబాసిడర్లు చెత్త సంపద కేంద్రానికి తీసుకెళ్ళి కుండీలు పోసి, అది గెత్తంలాగ తయారవుతుందని దానిని భూమి మీదకి ఉపయోగిస్తే ఎరువులు ఖర్చు తగ్గి భూమి సారవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శివాజీ, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, సన్యాసిరావు, శంకరరావు, పంచాయతీ కార్యదర్శి తదతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలో కొత్త అధ్యాయనం ప్రారంభం

గరుగుబిల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య సేవలో కొత్త అద్యాయనం ప్రారంభమైందని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి అన్నారు. మండల పరిధిలో గొట్టివలస గ్రామంలో మంగళవారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సందర్శించారు. వైద్య శిబిరాలను పరిశీలించి వైద్య సమయం నిమిత్తం వచ్చే పలువురికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ వైద్య విబిరంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణితోపాటు, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్‌రాజు, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జనగన్న ప్రభుత్వం చేపట్టే బృహత్తర క్యాక్రమంపై అవగాహన కల్పించారు. శత్రుచర్ల పరీక్షత్ రాజు, వైద్యాధికారులు డాక్టర్ కె.సాగర్, జిల్లా వద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగన్నాథరావు, మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు, ఎంపిడిఒ జి.పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై కేసులతో బయటపడిన జగన్ నైజం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ

గజపతినగరం, అక్టోబరు 3 ప్రభాతవార్త

చంద్రబాబుపై అక్రమ కేసులు, అరెస్టులతో సిఎం జగన్ నైజం బయటపడిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా గజపతినగరంలో కొనసాగుతున్న రిలేనిరాహార దీక్ష శిబిరం 21వ రోజుకు చేరింది. మంగళవారం ఈ శిబిరాన్ని శివరామకృష్ణ లాంఛనంగా ప్రారంబించారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్ నిరంకుశ పాలనను రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. జగన్ మోహనరెడ్డి పాలనకు చరమ గీతం పాడే సమయం ఆసన్నమయిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ రాజకీయ పతనం ఆరంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్నంనాయుడు, లెంక సత్యనారాయణ, సూర్యనారాయణ, కర్రి సత్యనారాయణ, శంకరరావు, గౌరినాయుడు, మోహన్ సతీష్, తదితరులు పాల్గొన్నారు

## వైకాపా పటిష్టమే ధ్యేయంగా పని చేయాలి



గరివిడి, అక్టోబర్ 5 ప్రభాతవార్త

రాబోయే ఆరు నెలలు ఎన్నికలే ధ్యాసగా వైకాపా పటిటిష్టమే ధ్యేయంగా కార్యకర్తలు పని చేయాలని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గరివిడి క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం పేరిటి నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ రహితంగా సేవలు అందించే దిశగా పురోగమించాలని కోరారు. పార్టీలో అందరిని సమైఖ్యతతో పార్టీని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన, ప్రభుత్వంలో చేపట్టిన పథకాలపై ప్రసంగించారు. జగన్మోహనరెడ్డి సర్కార్‌కు సంక్షేమ పథకాలు అండగా నిలుస్తాయన్నారు. నియోజకవర్గ స్థాయిలో జెడ్పీటిసిలు, ఎంపిపిలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమన్వయంతో జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం

గుర్ల, అక్టోబర్ 5 ప్రభాతవార్త



ఆరోగ్య సిబ్బంది ప్రజాప్రతినిధులు సమన్వయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను పేర్కొన్నారు. గురువారం కోటగండ్రుడు గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అక్కడ జరుగుతున్న వైద్య పరీక్షలు పర్యవేక్షించారు. గ్రామ సర్పంచ్ ముద్దాడ శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిన్న శ్రీను మాట్లాడుతూ పేదవారికి ఉన్నతమైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశ్యమన్నారు. దీనిలో భాగంగా ఈ రోజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మన ముందుకు తీసుకొచ్చారని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పేదవారికి కూడా ఉచిత వైద్యం అందించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందన ఆనరు. ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిదులు స్థానిక వైద్య సిబ్బంది వాలంటీర్లు సమన్వయంతో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, వైస్ ఎంపిపి ప్రతినిధి డివిల్ డి.ఎ చైర్మన్ బెల్లాన బంఆరునాయుడు, గ్రామ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

# '800' కోసం మధుర్ మిట్టల్ నుంచి ముత్తయ్య మురళీధరన్‌గా..




లెజండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా రూపొందిన బయోపిక్ '800'.. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. శ్రీదేవిమూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సమ ర్పణలో అక్టోబర్ 6న థియేటర్లలో విడుదల కానుం ది.. ముత్తయ్య మురళీధరన్ పాత్రలో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' ఫేమ్ మధుర్ మిట్టల్ నటించారు. మురళీధరన్ భార్య మధుమలర్ పాత్రలోమహిమా నంబియార్ నటించారు.. ఈ చిత్రం కోసం ముత్తయ్య మురళీ ధరన్ పాత్ర కోసం మధుర్ మిట్టల్ ఏ విధంగా రెడీ అయి నది మేకింగ్ వీడియో విడుదల చేశారు.. ముత్తయ్యగా మారటం కోసం తాను ఏం చేసినదీ మధుర్ మిట్టల్ వివరించారు.. మేకప్ కోసమే ప్రతిరోజు రెండు, మూడు గంటలు పట్టే దని, మధుర్ మిట్టల్ తెలిపారు. హెయిర్ స్టైల్ నుంచి స్కిన్ టోన్ వరకు ప్రతివిషయంలో ఎంఎస్ శ్రీపతిసార్ చాలా కేర్ తీసుకున్నారని, మా మేకప్ బృందానికి కూడ నేను థాంక్స్ చెప్పాలన్నారు. చాలా ఓపిగ్గా రెండు,మూడు గంటలు మేకప్ చేశారని అన్నారు.. ముత్తయ్య మురళీధరన్ బాడీ లాంగ్వేజ్, ఆయన బౌలింగ్ స్టైల్ పట్టు కోవటం కోసం ఇంటర్‌నెట్‌లో అందుబాటులో ఉన్న వీడియోలు చూసినట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో మురళీధరన్ గారి వీడియోలు ఎన్ని అయితే ఉన్నాయో అన్నీచూశానన్నారు. ఒక బౌలింగ్ కోచ్ ఉన్నారని, ఆయన దగ్గర కొన్ని రోజుల శిక్షణ తీసుకున్నానని తెలిపారు. 800 స్టార్ట్ చేయటానికి ముందు నేను వేరే సినిమా చేస్తున్నానని, ఆ షూటింగ్‌అయ్యాక ప్రతిరోజూ రెండు మూడు గంటలు బౌలింగ్ ప్రాక్టీస్ చేశాన న్నారు.. కొన్నాళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ కావటంతో నా ఎల్బోకూడ కొంచెం ఆయనలా ఉంటుందని అని మిట్టల్ వివరించారు.

**కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా నటించిన మచ్ అవైటెడ్ మూవీ రూల్స్‌రంజన్.. సుప్రసిద్ధ నిర్మాత ఏఎం రత్నం తనయుడు రత్నం కృష్ణ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మురళీకృష్ణవేమూరి, దివ్యాంగ్ లావానియా నిర్మించారు. పూర్తి వినోదాత్మకంగా రూపొందిన ఈసినిమా అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో గురువారం దర్శకుడు రత్నం కృష్ణ మీడియాతో మాట్లాడారు.**

## ఆద్యంతం వినోదాత్మకం



**దర్శకుడిగా మీరు ఇంతింత గ్యాప్‌తో తక్కువ సినిమాలు చేయటానికి కారణం?**
నేను తీసిన సినిమాలకు దర్శకుడిగా మంచిపేరే వచ్చింది.. కానీ వాళ్ల నాన్నకే సొంతంగా పెద్ద ప్రొడక్షన్స్ హౌస్ ఉంది.. ఇతను బయట వాళ్లకి సినిమాలుచేస్తాడా? అని మిగతావాళ్లు అనుకోవటం వల్ల నాకు పెద్దగా అవకాశాలు రాలేదు.. కొందరు హీరోలకు కథలు విన్పించినా కూడ మీ ఓన్ ప్రొడక్షన్ హౌస్‌లో అయితే చేద్దాం అనేవాళ్లు... అలాగే మధ్య లో నాన్నగారు నిర్మించిన పలుసినిమాల ప్రొడక్షన్ బాధ్య తలు చూసుకున్నాను.. ఇలా పలు కారణాల వల్ల దర్శకుడిగా ఎక్కువ సినిమాలు చేయలేకపోయాను.

**ఆక్సిజన్ సినిమా మిస్ ఫైర్ అవటానికి కారణం?**
ఆక్సిజన్ మంచి సినిమా..ఆలస్యంగా అప్పటికపుడు విడుదల చేయటం వల్ల తెలుగు ప్రేక్షకులకు కావాల్సినంత చేరువకాలేదు.. అయితే తెలుగు సినిమా అయినప్పటికీ విడుదల రోజు చెన్నై నుంచి దాదాపు 50 ఫోన్లు వచ్చాయి.. సినిమా బాగుందని ఆ తర్వాత తమిళ్‌లో డబ్‌చేసి విడుదల చేస్తే మంచి స్పందన వచ్చింది.. వాళ్లకి గోపీచంద్ గురించి, ఆయన ఇమేజ్ గురించి తెలీదు.. కథని కథలాగా చూశారు.. వాళ్లకి నచ్చింది.. తెలుగులోకూడ తర్వాత టివీలోల చూసి ఆక్సిజన్ సినిమా బాగుంది అంటూ ఎందరోఫోన్లు చేసి చెప్పారు.

**రూల్స్‌రంజన్‌కి కామెడీ జానర్‌ను ఎంచుకోవటాఇకి కారణం?**
ఆక్సిజనన సినిమానే కారణం... ఆసినిమాప్రివ్యూ వేసినపుడు మీడియా పర్సన్స్ అందులోఉన్న కామెడీ సన్నివేశాలకు నవ్వుకున్నారు. .కానీ సీరియస్ సన్నివేశాలను పట్టించుకోవటం లేదు.. ఎంటర్‌టైన్‌మెంట్ సెల్లింగ్ పాయింట్ అని అపుడే అర్థమైంది.. ప్రేక్షకులు కూడ వినోదమే కోరుకుంటున్నారు.. అందుకే ఇపుడు రూల్స్ రంజన్‌తోఅవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చేశాను.. సినిమా ఆద్యంతం వినోదభరితంగా హాయిగా నవ్వుకునేలా ఉంటుంది.

**మీ నాన్నగారు సినిమా చూశారా?**
రఫ్ కట్ చూశారు.. అంతకంటే ముందే కిరణ్ ఫ్రెండ్స్, నా ఫ్రెండ్స్ అందరం కలిసి రష్ వెర్షన్ చూశాం.. రష్ వెర్షన్ అయినప్పటికీ ఫ్రెండ్స్ అంతా సినిమాచూస్తూ నవ్వుతూనే ఉన్నారు. అందరికీ సినిమా నచ్చింది..



# 'భగవంత్ కేసరి' ట్రైలర్ విశేషాలు

రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి మేకర్స్ ప్రమోషన్స్‌తో జోరు పెంచారు. టీజర్ నుంచి పాటల వరకు సినిమా ప్రమోషన్ ఎలిమెంట్స్ మ్యాసివ్ బజ్ సృష్టించచాయి.. ఇపుడు సినిమా ట్రైలర్‌కు సమయం ఆసన్నమైంది.. అక్టోబర్ 8న ఈచిత్రం ట్రైలర్ విడుదల కానుంది.. ఈమేరకు పోస్టర్ ద్వారా మేకర్స్ తెలిపారు.. పోస్టర్‌లో బాలకృష్ణ చేతిలో కర్రతో కూర్చున్న విజువల్ కన్పించింది.. ఆయన ఇంటెన్స్‌లుక్‌గా చూస్తుండగా, ఆయన వెనుక పోలీసు అధికారులునిలబడి ఉన్నారు. మాస్, యాక్షన్ అంశాలతో పాటు, సినిమాలోహృదయానికి హత్తుకునే భావోద్వేగాలు కూడ ఉంటాయి. షైన్ స్క్రీన్స్ పతాకంపై ప్రతిష్టాత్మకంగా రూపొందుతునన ఈచిత్రంలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని అవతార్‌లో చూపించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. సాహుగారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. కాజల్‌అగర్వాల్ హీరోయిన్‌గా, శ్రీలీల కీలకపాత్రలో కన్పించనున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.దసరాకానుకగా అక్టోబర్ 19న ఈచిత్రం విడుదల కానుంది.

# సంక్రాంతికి 'సైంధవ్' రిలీజ్



విక్టరీ వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శక త్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఈచిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందకు రాబో తోంది.. యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను విడుదల చేయటానికి పండుగ సీజన్ బెస్ట్‌చాయిస్ అయింది.. వచ్చే ఏడా ది జనవరి 13న పండుగకు ఒక రోజు ముందు సైంధవ్ రాబో తోంది.. ఈమేరకు తాజాగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులోవెంకటేష్ బేబీ సారాతో కన్పించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో నవా జుదీన్ సిద్ధిక్, ఆర్య, శ్రద్ధా శ్రీనాద్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమి యా, సారా, జయప్రకాష్‌రెడ్డి డిఫరెంట్ పోస్టర్లతోపరిచయం అయ్యారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ

మేన్ ఆఫ్ మాసెస్ఎన్టీఆర్, ప్రపంచ వ్యాప్తంగా తిరుగులేని అభిమానాన్ని క్రేజ్‌ను సంపాదించుకున్న హీరోన.. ఆయన హీరోగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో సినిమాచేయబోతున్నారు..



ఈమూవీకి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదలైంది.. ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర మూవీ షూటింగ్ పనిలో బిజీగా ఉన్నారు.. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కబోతున్న భారీ బడ్జెట్‌మూవీ ఇది.. ఏప్రిల్ 2024 నుంచి ప్రారంభం కానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిం చనున్నాయి.

# 'మ్యాడ్' చిత్రం మ్యాడ్ బ్లాక్‌బస్టర్ అవుతుంది: దుల్కర్ సల్మాన్

ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుమార్తె హారిక సూర్యదేవర నిర్మాతగా పరిచయం అవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్.. సూర్యదేవర నాగవంశీ సమర్పిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య నిర్మాతగా వ్యవహరి స్తున్నారు.. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ వినోదాత్మ చిత్రంలో సంగీత్ శోభన్, నార్నే నితిన్, శ్రీగౌరీ ప్రియారెడ్డి అవంతిక సనీల్‌కుమార్ , గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషించారు.. ఈ సినిమా అక్టోబర్6న థియేటర్లలోవిడుదల కానుంది. .ఈనేపథ్యంలో




ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. దుల్కర్ సల్మాన్, సిద్ధు జొన్నగలడ్డ, శ్రీలీల, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ నిజంగానే మ్యాడ్‌గా, చాలా ఫన్నీగా ఉందన్నారు. నటీనటులు ఎవర కొత్తవాళ్లలాగా లేరన్నారు. చాలా బాగా చేశారన్నారు. బీమ్స్ సంగీతం బాగుందన్నారు.. ఈసినిమా మ్యాడ్ బ్లాక్ బస్టర్ అవుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, సితార సినిమా అంటే నా సినిమా లాంటిదన్నారు.. కళ్యాణ్‌నుచూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.. నితిన్ రామ, సంగీత్, గౌరీ ,అవంతిక గోషిక, అందరూ సితార బ్యానర్‌నిర్మించిన సినిమాలో భాగం కావటం లక్కీ అన్నారు. శ్రీలీల మాట్లాడుతూ, ఈ వెంట్‌కు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. చిత్ర దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ,ముందుగా చినబాబుగారికి థాంక్స్ అన్నారు. ఒక చిన్న సినిమా ఐడియా చెబుదామా వద్దా అనే డౌట్‌తో మీ దగ్గరకు వచ్చానని, కానీ కథ వినగానే మీరు సినిమా చేయటానికి అంగీకరించినందుకు థాంక్స్ అన్నారు. వంశీ అన్న ఎపుడూ వెనకఉండి ప్రోత్సహిస్తూ ఉంటారన్నారు. మాతోపాటే హారికగారు నిర్మాతగా పరిచయం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు అనుదీప్, వెంకీ అట్లూరి,సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ తదితరులు మాట్లాడారు.









## మున్సిపల్ సురక్ష శిబిరంలో 620 మందికి పరీక్షలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో 5 నుంచి 15 వార్డుల ప్రజలకు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 620 మందికి పరీక్షలు నిర్వహించారు. 530 మంది రోగులకు చికిత్స అందించారు. వీరిలో 25 మంది గర్భిణీలు, 46 మంది విద్యార్థులు కూడా ఉండడం విశేషం. పంజావీధి మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, వైస్‌చైర్‌పర్సన్‌లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ న్యాయవాదుల విధులు బహిష్కరణ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు రెండు రోజుల పాటు విధులను బహిష్కరించారు. పిటిషన్లపై 20 రూపాయల వెల్ఫేర్ స్టాంప్ అతికించాలన్న నిర్ణయంపై నిరసనగా విధులను బహిష్కరించారు. న్యాయవాదులెవరూ స్టాంప్‌ను అతికించవద్దని డిమాండ్ చేస్తూ కోర్టు ఎదుట నిరసన తెలియజేశారు.

## మండపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మండపల్లి సర్పంచ్ పిట్ట శశిరేఖ ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్లు నర్తు తేజయ్య, ఆశి పేరయ్యరెడ్డి, తుంభా బెహరా, పాతిర్ల జగన్, పాతిర్ల వెంకటేష్, బర్రి బాబయ్యరెడ్డి, పిట్ట మామయ్యరెడ్డి, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మరోసారి జగనే సీఎం కావాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ కోరారు. స్థానిక ఆర్.కె. కళ్యాణ మండపంలో ఈ నెల 11 నుంచి నిర్వహించనున్న వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌కు సిఎం జగనే ఎందుకు కావాలని అనే అంశంపై చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాలుగున్నరేళ్ల సంక్షేమం, అభివృద్ధి వివరించాలని చంద్రబాబు అన్యాయాలు, అవినీతిని వివరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాలా(లల్లూ), రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నర్తు నరేంద్రయాదవ్, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి దువ్వ వివేకానందరెడ్డి, వైస్‌చైర్మన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి చెప్పారు. 55 శాతం పైబడి పోస్టు గ్రాడ్యుయేట్ ఇంగ్లీష్‌లో పూర్తి చేసిన వారు నెట్ సెట్ లేదా పిహెచ్‌డి ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ నెల 10లోపు ధరఖాస్తు చేసుకుని 11న ఒరిజినల్ ధృవపత్రాలతో డెమో తరగతులకు హాజరైతే ఎంపిక కమిటీ ద్వారా ప్రక్రియ ఉంటుందని చెప్పారు.



## వివాహిత అనుమానాస్పద మృతి

### భర్త, అత్తయ్య చంపేశారంటున్న మృతురాలి తండ్రి

నరసన్నపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నరసన్నపేట పట్టణంలో వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. నరసన్నపేటలోని శ్రీరామ్‌నగర్ 1వ వీధిలో నివాసముంటున్న పొడుగు సంతోష్ తన భార్య నవ్యను పెళ్లయిన రోజు నుంచి మానసికంగా వేధిస్తున్నాడని మృతురాలి తల్లిదండ్రులు నారాయణశెట్టి గోవిందరావు, లక్ష్మిలు తెలిపారు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో సంతోష్ స్వగృహంలో భార్య నవ్య బాత్రూంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించారు. మహిళలపై విపరీతంగా అకృత్యాలు జరుగుతున్నప్పటికీ వాటికి సరైన చట్టాలు ఉన్నప్పటికీ తన బిడ్డకు జరిగిన అన్యాయానికి న్యాయం జరగడానికి ప్రజలు, పోలీసులు సహకరించాలని మృతురాలు నవ్య కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## కొత్తపల్లిలో చురుకుగా పారిశుద్ధ్యం పనులు

మందస, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మందస మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం పనులు స్థానిక సర్పంచ్ సేనాపతి దివ్యామురళి ఆధ్వర్యంలో చురుకుగా కొనసాగుతున్నాయి. గురువారం గ్రామంలో ప్రధాన రహదారికి ఇరు వైపులా గ్రామంలో గల పువీధుల్లో ఉన్న పిచ్చి మొక్కలను, ఇతర చెత్తను తొలగించడం ప్రారంభించారు. దసరా పండగ దగ్గర పడుతున్న సందర్భంలో గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్ది, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు గాను ఈ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఇటువంటి అనేక కార్యక్రమాలు చేపడుతూ పంచాయతీని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుపోతున్న సర్పంచ్‌ను గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. సర్పంచ్ ప్రతినిధి సేనాపతి మురళి, పెద్దలు సేనాపతి ప్రకాశరావు, మామిడి కృష్ణారావు, ఎఎన్ఎం లీలారాణి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, యువ నాయకులు ఎస్.ఈశ్వరరావు, టి.గోపీ, ఇతర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యం



ఆముదాలవలస, అక్టోబర్ 5, ప్రభాతవార్త

గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందుతుందని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు అన్నారు. మండలంలో దిబ్బవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండాలని భావనతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించడంతో పాటు ఈసీజీ సేవలను ఉచితంగా అందజేస్తున్నారని అన్నారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరాల నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైలాడ దానునాయుడు, పార్టీ నాయకులు, బమ్మిడి అమ్మతరావు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బ్యాంకు సేవలపై అవగాహన : డిసిసిబి మేనేజర్ సంధ్యారాణి

ఆముదాలవలస, అక్టోబర్ 5, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా రైతులకు, మహిళలకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆముదాలవలస డిసిసిబి మేనేజర్ సంధ్యారాణి తెలిపారు. డిపాజిట్లపై మిగతా బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ రేటు చెల్లిస్తున్నట్లు వడ్డీ రేట్లను వివరించారు. బంగారు ఆభరణాలపై అతి తక్కువ వడ్డీకే సకాలంలో రుణాలను మంజూరు చేస్తున్నట్లు మరియు ముఖ్యంగా మహిళా స్వయంశక్తి సంఘాలకు తమ పొదుపుకు సభ్యుల ఆమోదం మేరకు ఇంటర్నల్ లెండింగ్ చేసుకోవాలని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గురువారం మహిళా రైతు సంఘాలతో తోటాడ, అక్కివరం పంచాయతీలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణనాయుడు, అసిస్టెంట్ మేనేజర్ లావణ్య, బ్యాంకు సిబ్బంది శైలజ, లలితలతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, రామప్పడు, వివోఎలు స్వప్న, రాజేశ్వరి, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగు మీడియం ఐస్కూల్ 8న ప్రారంభం

అరసవిల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు తెలుగు మీడియం ఐస్కూల్ అనే విభిన్నమైన నాన్ ఫిక్షన్ షో జీతెలుగులో రాబోతుంది. అంతే కాదు, పుట్టుకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లి కోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్‌ను కూడా అందిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. బాలీవుడ్ నటి సన్నీలియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐస్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, అదే విధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లె అక్టోబర్ 9 సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు జీ తెలుగులో ప్రారంభం కానున్నదని అన్నారు.

## గ్రామ సభల ద్వారా పనులు గుర్తింపు



ఆముదాలవలస, అక్టోబర్ 5, ప్రభాతవార్త

పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల్లో గ్రామ సభల ద్వారా ఉపాధి పనులు గుర్తించడం వల్ల గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని కట్యాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. గురువారం సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల్లో 2024-25 సంవత్సరంకు గాను పనులు గుర్తించడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న చెరువులు, మదుములు, చెక్‌డ్యాంలు గుర్తించి వాటి అభివృద్ధికి ఉపాధిహామీ సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ వార్డు సభ్యులు, ఉపాధి వేతనదారులు తదితరులు పాల్గొన్నారు.

## భావనపాడులో ఆయిల్ సబ్సిడీ కార్డులు పంపిణీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామంలో సముద్రంలో వేట సాగించే మత్స్యకారులకు ప్రభుత్వం ఆయిల్ సబ్సిడీ కార్డులను గురువారం లబ్ధిదారులకు అందించారు. భావనపాడు సర్పంచ్ బుద్దా మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద వైఎస్సార్ మత్స్యకార భరోసాలో భాగంగా మత్స్యకారులకు ఆయిల్ సిబ్సిడీ కార్డులు ఇవ్వడం జరిగింది. ఎఫ్‌డిఓ ధర్మరాజ్‌పాత్రో, సొసైటీ అధ్యక్షుడు ఆదినారాయణ, వైస్ ప్రెసిడెంట్, గొరకల దుర్గారావు, ఫిషరీస్ అసిస్టెంట్ సాగరమిత్ర, సచివాలయం సిబ్బంది,పాల్గొన్నారు.

## గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెసిలెన్స్‌పై ద్వైవార్షిక నివేదిక విడుదల

సరుబుజ్జిలి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

కోయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సీడీఆర్ఐ) తమ ప్రతిష్టాత్మక కార్యక్రమం గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెసిలెన్స్‌పై ద్వైవార్షిక నివేదిక క్యాప్చరింగ్ ది రెసిలెన్స్ డెవిడెంట్‌ను విడుదల చేసింది. కేంద్రమంత్రి, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్ కిరణ్ రిజిజు ఒక ఉన్నతస్థాయి కార్యక్రమంలో ఈ నివేదికను యొక్క ప్రాముఖ్యత గురించి సీడీఆర్ఐ డైరెక్టర్ జనరల్ అమిత్ ప్రోతి వెల్లడించగా, కోచైర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు కమల్ కిషోర్ మాట్లాడుతూ దేశాలు తమ నిర్ణయాలను తెలియజేయడానికి, వారి మౌళిక సదుపాయాల పెట్టుబడి నిర్ణయాలను తెలియజేయడానికి మరియు స్థిరమైన పెట్టుబడి పెట్టడానికి లోతైన విశ్లేషణ చేయడానికి ఉపయోగించే ఒక సాధనంతో పాటు నివేదికను అందించారన్నారు.

## సామూహిక జిల్లేడు ద్రావణం తయారీ విధానంపై అవగాహన

కొత్తూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మాకవరం గ్రామంలో సర్పంచ్ గార భాస్కరరావు ఆధ్వర్యంలో ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది సహకారంతో సామూహిక జిల్లేడు ద్రావణం విధానంపై గురువారం పలువురు రైతులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 200 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేసినట్లు ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ప్రస్తుతం వరి పంటలో పోషక లోపాలు, పొటాష్ లోపం మరియు రసం పీల్చే పురుగులు, రైతులు పంటల్లో గుర్తించడం జరిగిందని వాటి నివారణకు జిల్లేదు ద్రావణంతో సాధ్యమవుతుందని స్థానిక ఐసిఆర్‌పి ఆర్.ధనలక్ష్మి, ఎస్.వెంకటరావులు సంయుక్తంగా రైతులకు అవగాహన కల్పించడమైనది. ప్రతి రైతుకు కూడా ఈ జిల్లేడు ద్రావణం అందుబాటులో ఉంటూ ప్రతి ఆర్‌బికెల వద్ద మరియు ఎన్‌పిఎం షాపు వద్ద నిల్వ ఉంచుతామని రైతులందరూ ఖర్చు లేకుండా ఈ ద్రావణం పంట పొలాల్లో పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.భాస్కరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆర్.ధనలక్ష్మి, ఎస్.వెంకటరావు పూనంలతో సహ రైతులు పాల్గొన్నారు.

## వలస పాలకులు వద్దే వద్దు...

### వారసత్వ నాయకులు అసలే వద్దు... సంకల్ప యాత్రలో సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

సిరిపురం తేజేశ్వరరావు చేపడుతున్న వలస, వారసత్వ పాలకుల విముక్తి - పాతపట్నం సమగ్రాభివృద్ధి, సంకల్పయాత్ర 16వ రోజు పాతపట్నం మండలం సీది, తీమర, తామర, గంగుపేట తదితర గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యమొచ్చి 76 ఏళ్లవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో చిట్ట చివరన ఉన్న పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి లోనూ అట్టడుగునే మగ్గిపోతుంది. అపారమైన సహజ వనరులు, అంతకు మించిన మానవ వనరులు మన ప్రాంతం సొంతం. అద్భుతమైన తెలివితేటలు, కష్టపడే తత్వం కలిగిన ప్రజలు మన ప్రాంతానికి ప్రత్యేకం. అయినా సరే పాతపట్నం ఇప్పటికీ పాత పట్టణంగానే మిగిలిపోయింది. ఉపాధి దొరకదు. పొట్ట చేత పట్టుకుని వేల మైళ్ల దూరంలో వలస కూలీలుగా బతుకీడ్చాల్సిన దుస్థితి. ఉన్నత, వృత్తి విద్యలు అభ్యసించేందుకు అవసరమైన సంస్థలే లేవు. వ్యవసాయంపై ఆధారపడే రైతన్నలకు సాగునీటి సదుపాయం లేదు. చెంతనే నదులున్నా రక్షిత తాగునీటికి అల్లాడే గ్రామాలెన్నెన్నో. ఇప్పటికీ కనీస వైద్య సౌకర్యాలకు నోచుకోని దయనీయ స్థితి మనది. అత్యధిక జనాభా కలిగిన మన పాతపట్నం ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం లేదు. ఇలా ఒకటేమిటి అన్ని రంగాల్లోనూ మనది అత్యంత వెనుకబాటే అని ఆయన అన్నారు. ఈ దుస్థితికి కారకులు ఈ వెనుకబాటు తననానికి బాధ్యులు ఇన్నాళ్లు పాటు మన నియోజకవర్గాన్ని ఏలిన వలస, వారసత్వ పాలకులేనని అన్నారు. నియోజకవర్గాన్ని అట్టడుగున ఉంచేసి అభివృద్ధికి నోచుకోకుండా చేసిన నేరం వలస, వారసత్వ పాలకులదే అని అన్నారు. పాతపట్నం ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడడం, నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నిలపడమే తన జెండా అజెండా అని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిరిపురం తేజేశ్వరరావు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



పాతపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ జిల్లా కిర్లంపూడి గ్రామానికి చెందిన యనమల కామరాజు (36) సుమారు 20 రోజుల నుంచి మండలం సింగుపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం పనులకు తోటి గ్రామస్తులతో వచ్చి సింగుపురం గ్రామంలోనే ఉంటూ నిర్మాణ పనులు చేస్తున్నాడు. అతను కొంత కాలంగా ఫిట్స్ వ్యాధితో బాధ పడుతున్నాడు. బుధవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి చెరువులో కడుక్కోవడానికి వెళ్లగా ఫిట్స్ వచ్చి నీటిలో పడిపోయాడు. సకాలంలో ఎవరూ లేనందున నీటిలో మునిగి ఊపిరి ఆడక అతను చనిపోయినట్లు 9 గంటల సమయంలో అటుగా వెళ్తున్న గ్రామస్తులు గుర్తించి తోటి పని వారికి తెలియజేసి మృతదేహాన్ని పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాకినాడలో ఉన్న కుటుంబ సభ్యులు రాత్రి 11.30 గంటలకు పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి చేరి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ఎం.డి.యాసిన్ కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య దేవి, ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. గురువారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచాయితీ స్థాయి ఇంటర్ ఫేస్ సమావేశం



కొత్తూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన అల్తి పంచాయతీలో స్థానిక వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పంచాయతీస్థాయి ఇంటర్ ఫేస్ సమావేశం జరిగింది. గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలోని పలువురు గ్రామస్తులు హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైనప్పటికి ఇంత వరకు పథకాలు అందలేదని సచివాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే గ్రామస్థాయిలో భూసమస్యలు,రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, అమ్మఒడి తదితర సమస్యలు ఉన్నట్లు తెలిపారు. గ్రామస్తుల నుంచి వచ్చిన సమస్యలను పరిశీలించి సత్వర చర్యలు చేపడతామని సచివాలయ సిబ్బంది చెప్పారని వెలుగు అసోసియేషన్ సిబ్బంది స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి సంతోష్, విఆర్వో శరత్, సిహెచ్.ప్రశాంతి, ఎ.ఎన్ఎం వెటర్నరీ అసిస్టెంట్ గ్రామ సర్వేయర్, డిజిటల్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమా ఎపిపిఐ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వై.హరీష, కోఆర్డినేటర్లు ఆపీశురావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సిఐ ఉపేంద్రరావుకు చీపురుపల్లి బదిలి



రాజాం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాజాం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న హనుమంత ఉపేంద్రరావుకు చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్లనున్నారు. ఈయన సుమారుగా 8 నెలలు సిఐగా సేవలందించారు. విఆర్‌లో ఉన్న ఎస్.శ్రీనివాసరావు రాజాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చినట్లు విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కని బోధన చేయాలి



కంచిలి అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కనైన బోధన చేస్తే వారు చదువుల్లో బాగా రాణిస్తారని కంచిలి ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్ అన్నారు. గురువారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నువాగడ పంచాయతీ నువాగడలో ఆశ్రమపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ పాడికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని బోధన అందించాలని వారిని ఉన్నత స్థితికి రావాలంటే ఉపాధ్యాయులే ముఖ్య కారకులని అన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25

## ప్రభుత్వ విప్‌గా ఎమ్మెల్సీ విక్రాంత్... ఆనందోత్సవంలో వైకాపా క్యాడర్

వీరఘట్టం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ శాసన మండలి విప్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ను ప్రభుత్వ విప్‌గా ప్రకటించారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ శాసనమండలి విప్‌గా నియమించడంతో పాలకొండ, రాజాం, పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. ఆయనకు శుభాకాంక్షలతో ముంచెత్తుతున్నారు. పార్టీ విధేయులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడూ ప్రాధాన్యత కల్పిస్తారనడానికి ఇదే నిలువెత్తు నిదర్శనం. 2012లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తూ పార్టీ బలోపేతానికి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గెలుపుకు విక్రాంత్ చేసిన కృషి అమోఘమే మరి. 2014-2019లో పాలకొండ, రాజాం అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను బలోపేతం చేస్తూ ఎమ్మెల్యేలు గెలిపించే ప్రయత్నంలో రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు విక్రాంత్ ఎంతో కృషి చేశారని కార్యకర్తలు గుర్తు చేసుకుంటున్నారు. పాలవలస విక్రాంత్ పార్టీకి చేసిన సేవను గుర్తించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ప్రకటించి గెలిపించారని, ఇప్పుడు ఆయన్ను మరో మెట్టు ఎక్కించి మరింత బాధ్యతలను ఆయనపై ఉంచినట్లయ్యింది. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ శాసన మండలి విప్‌గా ప్రకటించడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తాను ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు. శాసన మండలి విప్‌గా తన వంతు బాధ్యతను నెరవేరుస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, తాను అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఆయన అన్నారు.

## రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు



రాజాం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాజాం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన హనుమంతు ఉపేంద్రరావు చీపురుపల్లి సిఐగా బదిలీ అవడంతో ఆయన స్థానంలో శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శ్రీపోలిపల్లి పైడితల్లి అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకున్నారు.

## వీరఘట్టం డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి

### జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి : ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర డిమాండ్

వీరఘట్టం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండలంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో వందల మంది విద్యార్థులు చదువుతున్నప్పటికి వీరఘట్టం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం రాష్ట్ర ప్రభుత్వం నిర్మింరకపోవడం చాలా దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా సైకిల్‌యాత్ర కమిటీ డిమాండ్ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ చేపడుతున్న విద్యార్థి సంగ్రామ సైకిల్‌యాత్ర 4వ రోజుకు వీరఘట్టం మండలానికి చేరుకుంది. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ మరియు విద్యార్థినిల పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు డి.పండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా తమ విధానాలను అనుసరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేసే విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న జగనన్న ప్రభుత్వం మెరుగైన విద్యను అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని వాపోయారు. మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లి చదవలేక చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మెరుగైన విద్యాభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో వీరఘట్టం మండల కేంద్రంలో పోస్టుమెట్రిక్ హాస్టల్ మరియు జూనియర్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటుకు, డిగ్రీ కళాశాల సొంత భవనం నిర్మాణంకై ఎస్ఎఫ్ఐ చేపడుతున్న పోరాట కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మరియు సంక్షేమ హాస్టల్‌కు బకాయిలుగా నిలిచిన మెస్ (డైట్) బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ బిల్లులు పెంచాలని, ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తొలగించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, డిగ్రీలో తీసుకు వచ్చిన హానర్స్-మైనర్ సబ్జెక్టు విధానాన్ని రద్దు చేయాలని డిగ్రీ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఎన్ఇపి రద్దు చేయాలని, 117 జీఓ రద్దు చేయాలని, పాఠశాలల విలీనం ఆపాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, హాస్టల్‌లో పర్మినెంట్ వర్కర్లను, వార్డెన్లను నియమించాలని, పోస్టుమెట్రిక్ హాస్టల్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, హాస్టల్‌లో ఎఎన్ఎంలను నియమించాలని డిమాండ్ చేశారు. లేని యెడల యాత్ర అనంతరం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాజు, హెచ్.సింహాచలం, బి.గంగారావు, కె.భాస్కరరావు, మండల కార్యదర్శి ప్రసాద్, యాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, ఉమాశంకర్, సిసింద్రీ, అన్నాజీ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## కొరసవాడలో జగనన్న ఆరోగ్య సురక్ష



పాతపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండలం కొరసవాడ గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐటిడిఎ పిఓ కల్పనాకుమారి పాల్గొని వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని, అదే విధంగా ఆరోగ్య కార్డుపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా ప్రైవేటు ఆసుపత్రిలో కూడా విలువైన ఉచిత వైద్యం పొందవచ్చని ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ప్రజలకు ఆమె వివరించారు. గ్రామ సర్పంచ్ జక్కర ఉమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, జెఎస్‌సి కన్వీనర్లు ఏనుగుతల సూర్యం, వైద్యులు డాక్టర్ సదాశివ, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం, ఎఎంసి వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, నీలమణి దుర్గా ఆలయ కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సర్పంచ్‌లు పణుకు మోహనరావు, శిష్ట తులసి నాయుడులతో పాటు వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

కంచిలి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందినట్లు కంచిలి ఎస్సై బాలరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కంచిలి గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కరని శ్రీరామ్మూర్తి (48) బుధవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో టిఫిన్ కోసం జాతీయ రహదారి సర్వీసురోడ్డులో సోంపేట తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పబ్జీ డాబా హోటల్ వద్ద అదుపు తప్పి పడిపోయాడు. దీంతో అతనికి తలపై బలమైన గాయాలయ్యాయి. వెంటనే సోంపేట సిహెచ్‌సికి తరలించి చికిత్సలు అందజేసినప్పటికి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. శ్రీరామ్మూర్తి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రజలే గుర్తిస్తారు

కోటబొమ్మాళి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ప్రజలే గుర్తిస్తారని సీనియర్ టీడీపీ నాయకులు, సభాధ్యక్షులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణలు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ భవన్ స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు రిలేనిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. ఆ శిబిరం నుంచి వారు మాట్లాడుతూ దేశంలోనే పేరుప్రఖ్యాతలు గాంచిన చంద్రబాబునాయుడుకు అక్రమ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అన్నారు. గత కొన్ని రోజులుగా దేశ విదేశాల్లోని తెలుగు వారంతా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ శాంతియుత నిరాహారదీక్షలు చేపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయని, అతి త్వరలోనే వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎందరినో టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అక్రమ అరెస్ట్‌లు చేసి వైసీపీ పైశాచిక ఆనందం పొందుతుందన్నారు. ఈ శిబిరంలో సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, గుండ లక్ష్మణరావు, మామిడి రాము, సిమ్మ సింహాచలం, చల్ల సింహాచలం, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, దుబ్బ బాబూరావు, నాగభూషణరావు, రామప్పడు, లొట్టి రాహుల్, తంగుడు సునీల్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అజహారుద్దీన్‌పై అనర్హత వేటు

### హెచ్‌సిఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా కమిటీ నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబరు 5,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో పోటీ చేయకుండా మహ్మద్ అజరుద్దీన్‌పై అనర్హత వేటుపడింది. జస్టిస్ లావు నాగేశ్వర్ రావు కమిటీ ఈనిర్ణయం తీసుకుంది.. గతంలో ఏకకాలంలో హెచ్‌సిఏ, డెక్కన్ బ్లూస్ కస్లబ్ అధ్యక్షుడిగా అజహారుద్దీన్ వ్యవరహించారు. హెచ్‌సిఏ అధ్యక్షుడిగా ఉండి నిబంధనలు ఉల్లంఘించినందుకు కమిటీ ఈఅనర్హత వేటు వేసింది. ఈమేరకు హెచ్‌సిఏ ఓటరు జాబితా నుంచి అజహారుద్దీన్ పేరును తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగాఅజహారుద్దీన్ ,ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాల నేపథ్యంలో హెచ్‌సిఏకు సంబంధించి పలు కేసులు కోర్టుల్లో ఉన్న విషయం తెలిసిందే. దీనిపై పలుమార్లు



విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు .ఈగందరగోళాన్ని తొలగించేందుకు ఎన్నికలు నిర్వహించడమే సరైన మార్గమని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈనేపథ్యంలోనే నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం. గతేడాది ఆగస్టు 22న హెచ్‌సిఏ పర్యవేక్షణ కోసం జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేయగా ..ఆకమిటీ సభ్యుల్లోనూ విభేదాలు తలెత్తాయి. దీంతో ఆకమిటీని రద్దు చేసిన సుప్రీంకోర్టు ..హెచ్‌సిఏ రోజువారీ కార్యకలాపాల నిర్వాహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను ..మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వర్‌రావుకు అప్పగించింది.

**అక్టోబర్ 20న ఎన్నికలు ..**

కాగా హెచ్‌సిఏ ఎన్నికలకు గత నెల 30న నోటిఫికేషన్ విడుదదలైంది. హెచ్‌సిఏ ఎన్నికల అధికారి విఎస్ సంపత్ నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్ సిఏ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి,సహాయ కార్యదర్శి,కోశాధికారి,ఈసీ పోస్టులకు అక్టోబర్ 11 నుంచి 13వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 14న నామినేషన్లను పరిశీలన, 16వ తేదీలోపు నామినేషన్ల ఉపసంహారణకు అవకాశం కల్పించారు. 20న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించనున్నారు.



# వరల్డ్‌కప్‌లో బోణీ కొట్టిన న్యూజిలాండ్

### డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ

### 9 వికెట్ల తేడాతో ఘనవిజయం..

### సెంచరీలతో అదరగొట్టిన డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర

**అహ్మదాబాద్:** వన్డేప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దుమ్మురేపింది. ఢిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 283 పరుగుల లక్ష్యాన్ని కేవలం ఒక్కవికెట్ మాత్రమే కోల్పోయి 36.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్ డెవాన్ కాన్వే భారీ సెంచరీ చేశాడు. 121 బాల్స్‌లో 19ఫోర్లు 3సిక్సర్లతో 152 పరుగులు సాదించాడు. మరో ఓపెనర్ విల్ యంగ్ డకౌన్ అయినా ..రచిన్ రవీంద్ర కూడా సెంచరీతో తనసత్తా చాటడంతో న్యూజిలాండ్ స్కోర్ వేగంగా పరుగుల తీసింది. రచిన్ రవీంద్ర 96బాల్స్‌లో 11ఫోర్లు ,5సిక్సర్లతో 123 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. శామ్ కరణ్ ఒక్కడే వికెట్ సాధించాడు. క్రిస్ వోక్స్, మార్క్‌వుడ్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అంతకుముందు టాస్‌గెలిచిన న్యూజిలాండ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. జో రూట్ పరిణితి చెందిన ఇన్నింగ్స్ ఆడాడు. 86 బాల్స్‌లో 4ఫోర్లు, ఒక సిక్సర్‌తో 77 పరుగులు చేశాడు. అయితే మిగతావాళ్లంతా నిలకడగా ఆడలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లు సమిష్టిగా రాణించారు. మ్యాట్ హెన్రీ 3వికెట్లు, మిచెల్ శాంట్నర్ 2వికెట్లతో ఇంగ్లండ్ పరుగులు ప్రవాహాన్ని అడ్డుకున్నాడు.

# ఆసియా క్రీడల్లో అదరగొట్టిన భారత్ ఆర్చర్లు

### స్వర్ణ పతకం సాధించిన మహిళలు, పురుషుల జట్లు

### స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్‌లో దీపిక పల్లికల్ జంటకు పసిడి

### పురుషుల సింగిల్స్‌లో సౌరభ్ ఘోషల్‌కు రజతం

**హాంగ్‌జౌ:** ఆసియా క్రీడలోన్ల భారత అర్చర్లు అదరగొడుతున్నారు. గురువారం ఉదయం జరిగిన మహిళల కాంపౌండ్ అర్చరీ టీం విభాగంలో భారత అర్చర్లు జ్యోతి వెన్నం, అదితి స్వామి, పర్నీత్ కౌర్ బృందం స్వర్ణ పతకం గెలుచుకోగా.. ఇదే విభాగానికి చెందిన పురుషుల టీమ్ కూడా పసిడి పతకం సాధించింది. ప్రవీణ్ బజాస్ ,అభిషేక్ వర్మ ప్రథమేస్ సమాధాన్, జావ్‌కర్ బృందం దక్షిణ కొరియా జట్టుని 235-230 తేడాతో ఓడించడంతో భారత్ ఖాతాలో 21స్వర్ణ పతకం చేరింది. అంతకుముందు జరిగిన సెమీస్‌లో భారత బృందం చైనీస్ తైపీ జట్టుపై 234-224 తేడాతో గెలుపొంది ఫైనల్‌కు చేరింది. సీనియర్ స్క్వాస్ ప్లేయర్ సైరబ్ ఘోషల్ పురుషుల సింగిల్స్‌లో రజత పతకం సాధించాడు. 37ఏళ్ల సౌరబ్ ,తర్వాత పట్టుతప్పి వరుసగా మూడు గేముల్లో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకున్నాడు. స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో హారిందర్‌పాల్,దీపిక పల్లికల్ జంట మలేషియాపై 11-10, 11-10, తేడాతో గెలిచి పసిడి పతకాన్ని అందుకుంది.

**రెజ్లింగ్‌లో వరో కాంస్యం..**

రెజ్లింగ్‌లో భారత్ మరోకాంస్య పతకం చేరింది. మహిళల 53కిలోల విభాగంలో 19 ఏళ్ల అంతిమ్ పాంగల్



సంచలన విజయం సాధించింది. ఒలింపిక్ మెడలిస్ట్ అయిన బ్యాట్ -ఓచిర్ బోలోర్టుయా (మంగోలియా )ను 3-1 తేడాతో ఉడిచింది. ఈ ఆసియా క్రీడలోన్ల మహిళల రెజ్లింగ్‌లో భారత్‌కి ఇదే తొలిపతకం కావడం విశేషం. మరో కాంస్య పతక పోరులో భారత్‌కు నిరాశే ఎదురైంది. మహిళల 50కేజీల విభాగంలో పుజా గెహ్లాట్ 2-9 తేడాతో అక్టెంగే కెయునిమ్జేవా (ఉబ్జెకిస్తాన్ )చేతిలో ఓటమిపాలైంది. పురుషుల రెజ్లింగ్ కాంస్య పతక పోరులో నవీన్ కూడా పరాజయం పాలయ్యాడు. గ్రీకో రోమన్ (జీఆర్ 130 కేజీలు) విభాగంలో కిమ్ మిన్‌సోక్ (దక్షిణకొరియా )చేతిలో 1-5 తేడాతో ఓటమి చవిచూశాడు.

**సెమీస్‌లో భారత్,పాక్**

భారత మహిళల హాకీ జట్టు సెమీస్‌లో చైనా చేతిలో ఓటమి పాలైంది. భారత్ 0-4 తేడాతో ఘోర పరాజం చవిచూసింది. ఇక మనజట్టు అక్టోబర్ 7న జరిగే కాంస్య పతక పోరులో జపాన్ లేదా దక్షిణ కొరియాతో తలపడనుంది. మరోవైపు పురుషుల కబడ్డీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతుంది. గ్రూప్‌దశలోని నాలుగు మ్యాచ్‌లలో విజయం సాధించి సెమీస్‌కు దూసుకెళ్ళింది. జపాన్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్ 56-30 తేడాతో విజయం సాధించింది. శుక్రవారం సెమీఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.



ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపి డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు

# ప్రపంచకప్ వన్డే మ్యాచ్‌లకు పటిష్ట భద్రత : సిపి డిఎస్ చౌహాన్

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 5 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐసిసి ప్రపంచకప్ -2023 క్రికెట్ మ్యాచ్‌లకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి చౌహాన్ మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో ఈనెల6వ తేది నుంచి పదో తేది వరకు క్రికెట్ క్రీడలు జరుగుతున్నాయని, స్టేడియంలో సుమారు 39వేల కెపాసిటి ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా 1200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచ్‌లు సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రేక్షకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్థానిక పోలీసులతోపాటు, ట్రాఫిక్, టిఎస్ఎస్‌పి, ఎఆర్ పోర్స్, ఎస్‌ఓటి, సిసిఎస్, షీటీమ్, మౌంటెండ్ పోలీసులు బందోబస్తులో ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఫైర్‌సేఫ్టీ, ఇతర అధికారులు కూడా ఉంటారని తెలిపారు. స్టేడియం చుట్టూ ప్రక్కల వాహన తనిఖీ కేంద్రాలు ఉంటాయని, పార్కింగ్ స్థలాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ నుంచి నిఘా ఉంటుందని, స్టేడియంలో ప్రతి ఒక్కరిని గమనిస్తామని తెలిపారు.బిడి టీమ్‌ల సహాయంతో గస్తీ ఉంటుందని, తణక్షమే స్పందించేందుకు కమ్యూనికేషన్ సదుపాయం ఉందన్నారు. స్టేడియం ఎంట్రీ పాయింట్‌ల వద్ద ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని, అసాంఘిక శక్తుల కదలికలు గమనిస్తామని తెలిపారు.ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా ఉంచుతామని, మధ్యాహ్నాం 12 గంటల నుంచే ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు. క్రికెట్ స్టేడియంలోకి ల్యాప్‌టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరేట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు,అగ్గిపెట్టెలు, లైటర్లు, పదునైన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, నాణేలు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు పరిమళ ద్రవ్యాలు, తినుబండరాలు అనుమతి లేదని తెలిపారు. సెల్‌ఫోన్‌లు మాత్రమే అనుమతి ఇస్తామని, ప్రేక్షకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. స్టేడియంలో ఉచితంగా మంచినీరు అందిస్తారని, తినుబండరాలు అధిక రేట్లకు విక్రయించకుండా నిఘా పెట్టినట్లు తెలిపారు. విక్రయదారులు కూడా ఎక్కడపడితే అక్కడ తిరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరిగే రోజుల్లో భారీ వాహనాలను దారి వాహనాలను దారి మళ్లిస్తామని సిపి చౌహాన్ తెలిపారు. మ్యాచ్ జరిగే రోజుల్లో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి వరకు భారీ వాహనాలను దారి మళ్లిస్తామని తెలిపారు. ఉప్పల్‌కు వచ్చే అన్ని రహదారుల ప్రయాణికులు ఈనెల 6 నుంచి పదో తేది వరకు పోలీసులు సూచనలు పాటించాలని కోరారు.

# న్యూజైసా టెక్నాలజీస్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, అక్టోబరు 5:** న్యూజైసా టెక్నాలజీస్ ఐపిఒ గురువారం మార్కెట్లో అడుగు పెట్టింది. ఇష్యూ ధర కంటే 51శాతం అధిక ప్రీమియం రేటు రూ.71 వద్ద లిస్టింగ్ జరిగింది. కంపెనీ ఐపిఒ కోసం షేర్ ప్రైస్ బ్యాండ్ రూ.44-47గా నిర్ణయించిన సంగతి విదితమే. కంపెనీ ఐపిఒ కోసం లాట్ పరిమాణం 3వేలు ఈక్విటీ షేర్లను విక్రయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒను సెప్టెంబరు 25 నుంచి సెప్టెంబరు 27 వరకు గతంలో తెరచి ఉంచింది. విశేష్ హండా, ముకుంద్ రాఘవేంద్ర కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. సెప్టెంబరు 16, 2023 నాటికి ప్రమోటర్లు సమిష్టిగా 1,78,56,000 ఈక్విటీ షేర్లను కలిగి ఉన్నారు. ఇది కంపెనీ పోస్ట్-ఇష్యూ సబ్‌స్క్రైబ్డ్, బ్రాండింగ్ వంటి వ్యాపార అవసరాలతో పాటు కార్పొరేట్ ఖర్చులు, వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం



వినియోగించాలని నిర్ణయించింది. 2020లో ప్రారంభించబడిన కంపెనీ రిఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ పరికరాల విక్రయ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, పెరిఫెరల్స్ వంటి ఉపయోగించిన గాడ్జెట్‌లను సేకరించి, వాటిని పునరుద్ధరించి, తుది వినియోగ కస్టమర్ల వ్యాపారాలు లేదా రిటైల్‌కు నేరుగా విక్రయిస్తుంది. ఐటి ఉత్పత్తుల ప్రత్యక్ష విక్రయాలలో నిమగ్నమై ఉంది. న్యూజైసా టెక్నాలజీస్ ఇ-కామర్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విద్యార్థులు, గృహ వినియోగదారులు, ఎస్ఎంఇలు, పని చేసే నిపుణులతో కూడిన పాన్ ఇండియా కస్టమర్ బేస్‌ను కలిగి ఉంది.

# తొమ్మిదేళ్ల గరిష్టానికి సేవల రంగం వృద్ధి





**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఈ యేడాది సెప్టెంబర్‌లో భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. కొత్త వ్యాపారంలో సానుకూల డిమాండ్, ఉత్పత్తి కారణంగా సేవల రంగ వృద్ధి గత నెలలో 61 పాయింట్లతో తొమ్మిదేళ్ల గరిష్టానికి చేరాయి. గురువారం విడుదలైన గణాంకాల ప్రకారం, అంతకుముందు ఆగస్టులో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి 60.1 పాయింట్లుగా ఉన్న విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో సేవల పిఎంఐ 56.7 పాయింట్లు నమోదైంది. ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగినప్పటికీ, సేవల రంగంలో కార్యకలాపాలు మెరుగ్గా కొనసాగుతున్నాయి. డిమాండ్ బలంగా కొనసాగడం, కొత్త వ్యాపారం 13 యేళ్లలోనే అత్యంత మెరుగ్గా ఉండడంతో భారత సేవా రంగం పెరిగింది. దేశీయంగానే కాకుండా విదేశీ డిమాండ్ సానుకూలంగా ఉందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. రానున్న సంవత్సరాల్లో సేవా రంగ వ్యాపారం ఆశాజనకంగా ఉంది. వ్యాపారం మెరుగుపడడం ద్వారా ఉద్యోగాల కల్పన నిలకడగా ఉంటుందని డి లిమా పేర్కొన్నారు.

# ఏఐ ఎతిహాడ్ పేమెంట్స్‌తో ఎన్‌పిసిఐ డీల్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) అనుబంధ సంస్థ అయిన ఎన్‌పిసిఐఇంటర్నేషనల్ పేమెంట్స్, ఏఐఎతిహాడ్ పేమెంట్స్ తో ఒప్పందం చేసుకోనుంది. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆధ్వర్యంలోని బృందం ఈ నెల 5,6 తేదీల్లో అబుదాబిలో పర్యటించనుంది. ఈ సందర్భంగా ఈ ఒప్పందంపై ఇరువైపులా సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందంతో సీమాంతర చెల్లింపులకు వీలు కలుగనుంది. పెట్టుబడులకు సంబంధించిన భారత్- యుఎఇ 11వ అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశానికి మంత్రి పీయూష్ గోయల్ సహాధ్యక్షత వహించనున్నారు. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఎండి షేక్ హామీద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కూడా సహాధ్యక్షత వహిస్తారు. ముబ దాలా ఎండి, సిఇఒ ఖల్దూన్ అల్ ముబారక్‌తో మంత్రి గోయల్ ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. యుఎఇ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇరు దేశాలకు చెందిన వ్యాపార వేత్తల తోనూ సమావేశం కానున్నారు. ఇరు దేశాల్లో మరో దేశం పెట్టుబడులకు సంబంధించి ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై రెండు దేశాలు చర్చించనున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు జాయింట్ టాస్క్‌ఫోర్స్ రూపంలో సాధించిన మంత్రి పీయూష్ గోయల్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యం ప్రోత్సాహానికి వీలుగా రెండు దేశాల మధ్య 2013లో జాయింట్ టార్క్‌ఫోర్స్ ఏర్పాటు కావడం విశేషం.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలకు బ్రేక్ పడింది. గురువారం లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ చివరికి 406 పాయింట్లు పుంజుకొని 65,632 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 108 పాయింట్లు పెరిగి 19,544 పాయింట్ల వద్ద నిలిచింది. రెండు రోజుల నష్టాల పరంపరను అధిగమించిన నిఫ్టీ 19,550పైన స్థిరపడింది. ఆటో, బ్యాంకు, ఐటి కేపిటల్ గూడ్స్ లాభపడగా, ఫార్మా, పవర్, పిఎస్‌యు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు కనిపించాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, లార్సెన్ అండ్ టూబ్రో, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాప్ గెయినర్స్‌గా నిలిచాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హిండాల్కో, సిప్లా,



ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియడంతో, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6శాతం పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.25 వద్ద నిలిచింది.

# ఎల్ఐసికి రూ.84 కోట్ల పెనాల్టీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా ద్వారా కోట్లాది మంది బీమా పాలసీలను పొందుతుంటారు. ప్రజల కోసం ఈ ఎల్ఐసి కంపెనీ రకరకాల పాలసీలను రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి)కి షాకిచ్చింది. పన్నుకు సంబంధించిన నోటీసులు జారీచేసింది. ఇది మూడు అసెస్మెంట్ సంవత్సరాలలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చెల్లించని పన్ను మొత్తం గత వారం ఐటి నోటీసు అమల్లోకి వచ్చింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎల్ఐసి కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఎల్ఐసి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. 2012-13, 2018-19, అలాగే 2019-20 అసెస్మెంట్ సంవత్సరాలలో పన్ను చెల్లించనందుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా (ఎల్ఐసి)కి జరిమానా విధించబడింది. 2012-13 అసెస్మెంట్ సంవత్సరానికి, అంటే 2011-12 ఆర్థిక సంవత్సరంలో రూ.12.61 కోట్ల జరిమానా విధించారు.



2018-19 అసెస్మెంట్ సంవత్సరానికి రూ.3382 కోట్లు, 2019-20 ఆర్థిక సంవత్సరానికి రూ.37.58 కోట్ల జరిమానా విధించబడింది. ఐటి చట్టం 1961లోని సెక్షన్ 271(1)(సి), 270 ఏ నిబంధనలను ఎల్ఐసి ఉల్లంఘించిందని, జరిమానా విధించినట్లు సెప్టెంబరు 29న దాఖలు చేసిన నోటీసులో ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది.

# లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో రిలయన్స్ జత

**ముంబై, అక్టోబరు 5:** దేశంలో ఈస్తటిక్ కేఫ్‌లు, స్వదేశీ కాఫీ చెయిన్‌లకు డిమాండ్ పెరుగుతున్న వేళ, రిలయన్స్ (బ్రాండ్స్) ఇప్పుడు భారతదేశానికి లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో జతకట్టింది. 'మోస్ట్ ఇన్స్టాగ్రామబుల్ కేఫ్స్' తీసుకొచ్చేందుకు భారీ కసరత్తును మొదలు పెట్టింది. రిలయన్స్ బ్రాండ్ లండన్‌కు చెందిన ఇఎల్అండ్ఎన్ కేఫ్ చైన్‌ను ఇండియాలో ప్రారంభించాలని నిర్ణయించినట్లు ఈ యేడాది జరిగిన త్రైమాసిక సమావేశంలో వెల్లడించింది. ఇఎల్అండ్ఎన్ కేఫ్స్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న ప్రత్యేకమైన ఆహార పానీయాల రిటైల్ బ్రాండ్ ఇప్పటికే ఇది ప్రపంచవ్యాప్తంగా ఫ్రాన్స్, ఇటలీ, లండన్, సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల్లో తన మార్కెట్‌ను విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా 27కిపైగా సంస్థలను కలిగి ఉంది. ఇఎల్అండ్ఎన్ ఫ్రెంచ్, అరేబియన్-నేపథ్య ఇంటీరియర్స్, యూత్-సెంట్రిక్ వాతావరణంతో అత్యంత సుందరమైన, సౌందర్య కేఫ్‌లను కలిగి ఉన్న బ్రాండ్‌గా గుర్తింపును కలిగి ఉంది. దీనికి ముందు రిలయన్స్ రిటైల్ ప్రముఖ యుకే శాండ్‌విచ్‌అండ్ కాఫీ చైన్ ప్రెట్ ఎ మాంగర్‌తో జతకట్టింది. దేశంలో తొలి అవుట్‌లెట్‌ను ముంబైలో ప్రారంభించింది. అంబానీల కొత్త కాఫీ చెయిన్ టాటా గ్రూప్‌కు చెందిన స్టార్‌బక్స్‌కు గట్టి పోటీనిస్తుంది. 2024 తొలి నెలల్లో ముఖేష్ అంబానీ దేశంలో మొదటి ఇఎల్అండ్ఎన్ కేఫ్ ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది.



# వాణిజ్యం

## జిందాల్ చేతికి ఎంజి మోటార్స్

**ముంబై, అక్టోబరు 5:** దేశీయ కంపెనీలు ప్రస్తుతం ఆటో రంగంలో సంచలనాలకు తెరతీస్తున్నాయి. ప్రపంచ స్థాయి కంపెనీలను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. తాజాగా జెఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, షాంఘైకి చెందిన సేక్ మోటార్ కార్ప్ మధ్య నెలల తరబడి చర్చలు ముగిశాయి. ఈ క్రమంలో ఎండి మోటార్ ఇండియాను నడిపేందుకు ఒక మహా కూటమి కోసం నిబంధనలను ఖరారు చేసుకున్నాయి. దీపావళి నాటికి దీనిపై అధికారికంగా కంపెనీ వర్గాలు ప్రకటన చేసే అవకాశం ఉంది. కాగా ఈ డీల్ కారణంగా ఎంజి మోటార్ ఇండియా విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని తెలుస్తోంది. కొత్తగా ఏర్పడిన కూటమి జనవరి 2024 నాటికి ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేస్తుంది. ఈ ఒప్పందం అనేక దశల్లో అమలు చేయబడుతుందని, దీని ముగింపులో ఎంజి మోటార్ చైనా కంపెనీగా నిలిచిపోతుందని పేర్కొంది. మొదటిదశలో జిందాల్ కంపెనీ 32-35శాతం వాటాలను కలిగి ఉండనుంది. అలాగే మెజారిటీ 51 శాతం వాటాలను సేక్ హోల్డ్ చేస్తుంది. మిగిలిన వాటాలను భారతీయ ఆర్థిక సంస్థ కలిగి ఉండనుందని తెలిసింది. ఇదే క్రమంలో ఎంజి భారతీయ డీలర్లు, స్థానిక ఉద్యోగులు 6-7శాతం కలిగి ఉండనున్నారు. దీనికి అనుగుణంగా ఎంజి మోటార్ ఇండియా తన ఐపిఒను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రారంభించనుంది. దీనిలో సేక్ తన స్టాక్‌ను విక్రయించి చైనా యాజమాన్యాన్ని 38-40శాతానికి తగ్గించింది.

## డీజిల్‌పై రూ.20 పెంచిన షెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** షెల్ ఇండియా డీజిల్ ధరలను కేవలం వారు వ్యవధిలో లీటరుకు రూ.20 పెంచింది. అయితే ఆధిపత్య ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లు వరుసగా 18వ నెలలో రేట్లను ఫ్రీజ్ చేశారు. అంతర్జాతీయ చమురు ధరలు బ్యారెల్‌కు యుఎస్‌డి 90కి చేరుకోవడంతో, ప్రపంచంలో రెండో అతిపెద్ద చమురు, గ్యాస్‌కంపెనీ యొక్క భారతదేశ యూనిట్ గత వారం ఇంధన ధరలను లీటరుకు రూ.4 చొప్పున ప్రతిరోజూ పెంచడం ప్రారంభించిందని కంపెనీ డీలర్లు, పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఫలితంగా షెల్ ఇండియా, దీని 346 పెట్రోల్ పంపులు ఎక్కువగా దక్షిణ మరియు పశ్చిమ రాష్ట్రాల్లో మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ముంబైలో లీటరు డీజిల్‌ను రూ.130, చెన్నైలో రూ.129గా విక్రయిస్తోంది. షెల్ బంకుల్లో పెట్రోల్ లీటరు రూ.117-118గా ఉంది. అదేవిధంగా ముంబైలోని ప్రభుత్వ రంగ కంపెనీ పెట్రోల్ పంపులలో లీటరు పెట్రోల్ ధర రూ.106.31, చెన్నైలో రూ.102.63లుగా ఉంది. పిఎస్‌యూ పంపుల్లో డీజిల్ ధర ముంబైలో రూ.94.27గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.